epaper.vaartha.com
WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం  fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
8-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 8, పేజీలు : 10+4 వెల : 6.50

గడపగడపకూ వెళ్లండి: ఎంపీలకు ప్రధాని సలహా
అదానీ కోసం రూల్స్ మార్చేశారు: రాహుల్
5లో


చావులోనూ వీడని బంధం

# గూడు చెదిరె..
# గుండెలు పగిలె!

## టర్కీలో 4 వేలు, సిరియాలో రెండువేలు దాటిన మృతులు

### ఆస్పత్రుల్లో విలవిల్లాడుతున్న వేలాదిమంది

### బాధితులకు అండగా భారత్ నుంచి సహాయక బృందాలు

### మృతుల సంఖ్య 20 వేలు దాటవచ్చని డబ్ల్యుహెచ్ఒ అంచనా

**అంకారా, ఫిబ్రవరి 7:** టర్కీ, సిరియాదేశాల్లో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య మంగళవారానికి భారీగా పెరిగింది. సోమవారం తెల్లవారుజామున మొదటి ప్రకంపనలు రాగా, ఆ తర్వాత 200కుపైగా సార్లు వరుస ప్రకంపనలు సంభవించడంతో ఆ రెండు దేశాల ప్రజలు ఊపిరి బిగపట్టుకొని జీవిస్తున్నారు. మంగళవారం రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 5 వేలకుపైగా నమోదైంది. గాయపడినవారి సంఖ్య వేలల్లో ఉంది. శిథిలాలను తొలగించేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఒ) పేర్కొంది. 20 వేలమందికిపైగా మరణించి ఉంటారని అంచనా వేసింది. ఒక్క టర్కీలోనే ఇప్పటివరకు 4 వేలకుపైగా మరణించారని ఓ సహాయక సంస్థ తెలిపింది. సిరియాలో మరణాలసంఖ్య 1600 దాటిందని తెలిపింది. టర్కీలో 20వేల మంది, సిరియాలో 2వేలమంది గాయపడ్డారని పేర్కొంది. వరుస ప్రకంపనాలతో ఇరుదేశాల్లోనూ వేలాదిభవంతులు నేలమట్టమయ్యాయి. ≫2

## రాష్ట్రం తాజా అప్పు రూ.4,42,442 కోట్లు

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ అంచనాలను అనుసరించి రూ.4,42,442 కోట్లు అప్పు కలిగి ఉంది.తాజాగా 2023 బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రకారం ఈ లెక్కలను చెబుతున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరి రాజ్యసభలో వెల్లడించారు.రాష్ట్రం అప్పుల గురించి తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాచారం అందించారు.2019లో రాష్ట్ర అప్పులు రూ.2,64,451 కోట్లు ఉంది. 2020లో రూ.3,07,671కోట్లు .2021లో రూ.3,53,021 కోట్లు,2022 సవరించిన అంచనాల తరువాత రూ.3.83,718 కోట్లు ఉంది.2019 తరువాత పోల్చితే ఏపీ అప్పులు గణనీయం పెరిగాయని పార్లమెంటు వెలుపల మీడియాతో ఎంపీ కనకమేడల వ్యాఖ్యానించారు. 2019తో పోల్చితే ప్రస్తుతం ఏపీ అప్పు దాదాపుగా రెండింతలు పెరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.ఏపీ ≫2

# 'అప్పురత్న'ఉండగా అభివృద్ధి శూన్యం: పవన్



**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** అప్పులతో ఆంధ్రప్రదేశ్ పేరును మారుమోగిస్తున్న ముఖ్యమంత్రికి నా ప్రత్యేక శుభాకాంక్షలు అంటూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. వ్యక్తిగత ఆస్తుల పెంపుదలను పెంచుకునే ప్రయత్నం చేస్తూనే ఉండాలని, రాష్ట్ర ప్రగతి, ఆర్థిక వ్యవస్థ ఏమైనా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ మరో ప్రకటన చేస్తూ రోజుకు 205.75 కోట్ల అప్పులు తీసుకుని వస్తున్నారని, దీనిపై రోజుకు 65 కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నారని వివరించారు. ఉద్యోగులకు జీతాలు. పెన్షనర్లకు పింఛన్లు కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రపాలన సాగుతోందని ఆయన అన్నారు. దీనిపై కాగ్ పూర్తి స్థాయి సమాచారాన్ని వెల్లడించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వెల్లడి చేయాలని ఆయన కోరారు. కార్పొరేషన్ల ద్వారా తీసుకువస్తున్న అప్పులు, ప్రభుత్వ గ్యారెంటీతో వచ్చే అప్పులు కూడా కలిపి లెక్కవేస్తే ఆ మొత్తం 5 వందల కోట్ల రూపాయలు దాటినా ఆశ్చర్యపోనవసరంలేదని ఆయన అన్నారు. ప్రతిరోజూ వందల కోట్ల రూపాయలు అప్పులు చేస్తు ≫2

# 'బాలాజీ రిజర్వాయర్' ఎండమావేనా?



### యేడాదిగా ఎక్కడి పనులు అక్కడే

### టిటిడి నుంచి ఊసేలేని నిధులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలక్షేత్రానికి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు తయారుచేసి పనులు మొదలుపెట్టినా మళ్లీ ఆగిపో వడంతో "బాలాజీ రిజర్వాయర్"కు నీరుచేరేదెప్పటికో?! వినియోగంలోకి ఎప్పుడు వస్తుందనేది ఇప్పుడు తిరుపతి వాసుల్లో చర్చనీయాంశంగా మారింది. గత తెలుగుదేశం ప్రభుత్వం నుంచి బాలాజీ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు మొదలుపెట్టారు. 2018నాటికి ఈ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అటు ప్రభుత్వం ఇటు టిటిడి యాజమాన్యం భావించినా ఇప్పటికీ పనులు సాగి ఆగిపోయాయి. ఈ పనులు ఏ కారణంతో ఆగాయనేది అధికారవర్గాలు సమాచారం ఇవ్వలేకపోతున్నా రిజర్వాయర్‌కు అడుగడుగునా అడ్డంకులు తగిలి ఎండమావిగానే మిగిలిపోయే పరిస్థితి లేకపోలేదనేది జనంలో చర్చ. ప్రసిద్ధ ప్రపంచ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు దేశవిదేశాల నుంచి లక్షమందివరకు భక్తులు రోజువారీగా వస్తుంటారు. పెద్దసంఖ్యలో భక్తుల అవసరాలకు నీటిసరఫరా జరగాలి. వర్షాభావ పరిస్థితుల్లో కొండపై జలాశయాల్లో సరిపడే నీరులేకపోతోంది. దీంతో ఇదే నీటిఎద్దడి 2015లోనూ తిరుమలలో ఎదుర్కొన్నారు. అలాగే నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీరిజర్వాయర్ నిర్మాణంపై టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. 2019లోనే బాలాజీ రిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీటిపారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అందుకు తగ్గట్లు సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఈ పనులు 2018లోనే మొదలయ్యాయి. మళ్ళీ ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయాయి. 2019వ సంవత్సరం తరువాత వరుసగా ప్రతి ఏడాది వరదలు, బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భం డ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధారతీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రధాన రిజర్వాయర్లలోని నీరు ఏడాది వరకు సరిపోతుంది. దేవుని ఆశీస్సులతో మళ్ళీ ఈ ఏడాది వర్షాలుకురిస్తే జలాశయాలకు పూర్తిస్థాయిలో నీరుచేరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బాలాజీరిజర్వాయర్ గురించి పక్కనపెట్టేశారు. ప్రస్తుతం తిరుమలకు ఐదు ప్రధాన జలాశయాల నీటిని అవసరాలకు ≫2

# పెట్టుబడుల వరద

## రూ.1.60లక్షల కోట్లతో 9 పరిశ్రమలు

### కృష్ణాజిల్లా మల్లవోలులో ఇథనాల్ తయారీ

### పూడికమడకలో కొత్త ఎనర్జీ పార్కు: సీఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి7 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీగా పెట్టుబడులకు ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆసక్తి చూపుతున్నాయనిసంస్థల నిర్మాణం చేపట్టనున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.పరిశ్రమలు పెట్టేవారికి మౌలిక సదుపాయాల కల్పనతో సహా ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు..సీఎం జగన్ అధ్యక్షతన సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఆయన పలుఅంశాలపై స్పష్టతను ఇచ్చారు. పలు భారీ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలను ఆమోదించారు. అనుకున్న సమయంలో ప్రతిపాదిత పరిశ్రమలు పూర్తి చేసిన వారికి సహకారం ఇవ్వాలన్నారు. కృష్ణాజిల్లా మల్లవల్లిలో 3300 మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తూ కృష్ణా జిల్లా మల్లవోలులో ఇథనాల ఇంధనం తయారీ ముందుకు వచ్చిన విశాఖ అవిశా ఫుడ్స్, ఫ్యూయల్స్‌కు సమావేశం ఆమోదం తెలిపింది.ఈ పరిశ్రమపెట్టుబడికి రూ.498.84కోట్లు అవుతుంది. కడియం వద్ద రూ.3400కోట్లు పెట్టుబడితో ఆంధ్ర పెపర్స్ మిల్లు ప్రతిపాదనకు సమావేశంలో ఆమోదం తెలిపారు.ఈ పరిశ్రమ ద్వారా 2100మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.అనకాపల్లి జిల్లా పూడికమడకలో న్యూ ఎనర్జీ పార్కును రెండు విడతల్లో రూ.1,10,000 కోట్లు పెట్టుబడితో నిర్మించడానికి అనుమతినిచ్చారు.ఇందువలన మొత్తం రెండు విడతల్లో 61000 మందికి ఉపాధి లభిస్తుంది.వీటి వలనకలిగే ప్రయోజనం ప్రజలకు తెలియాలన్నారు.సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి, పుంగనూరుల్లో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్‌లు పైపులు,ఫర్రో అల్లాయిస్ తయారీ పరిశ్రమలు పెట్టాడానికి అనుమతినిచ్చారు. శ్రీకాళహస్తిలో రూ.915,43 కోట్లు,పుంగనూరులో 171.96 కోట్లు పెట్టుబడుల వస్తున్నాయి.మొత్తంగా ఇక్కడ 1087 కోట్ల పెట్టుబడి వస్తోంది.ఉక్కు, ఇంధన రంగం,ఎలక్ట్రానిక్,మారెట్కింగ్ డిమాండ్‌కు అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో రాబోతున్నాయన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులును పెంచుకునే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో తాజాగా సుమారు రూ.1.60లక్షల కోట్లతో 9 పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.గతంలో అనుమతించిన కడపలో రూ. 29,985 కోట్లు స్టీల్ నిర్మాణంతో రాయలసీమ ముఖచిత్రం మారుతుందన్నారు.స్టీల్‌ప్లాంట్ ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయన్నారు.తద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రూ.8,800 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ చేసిన ప్రతిపాదనకు,అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్డ్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.ఈ సమావేశంలో తొలుత సీఎం జగన్ మాట్లాడుతూ ఇప్పటికే అనుమతించిన ప్రతిపాదనలను అనుసరించి రాష్ట్రం పారిశ్రామికరణ దిశలో ముందడుగులు వేస్తోంది. రాష్ట్రాన్ని పారిశ్రామిక దిశలో ముందుకు నడిపించేందుకు అత్యంత ఆసక్తిని పలు రాష్ట్రాలకు చెందిన సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు.సమావేశంలో కడప జిల్లా సున్నపురాళ్ళపల్లెలో జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది.రెండు విడతల్లో ≫2

# 'అప్పర్ భద్ర'తో ముప్పు!


అప్పర్‌భద్ర లిఫ్ట్ వద్ద సొరంగం నిర్మిస్తున్న దృశ్యం

### ఎడారిగా మారనున్న రాయలసీమ

### హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టుకు దెబ్బ

### సీమకు తూట్లు పొడిచిన బిజెపి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో :** కర్ణాటకలో తుంగభద్ర జలాశయంకు ఎగువ భాగంలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300కోట్లు కేటాయించడంతో రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం కనిపిస్తోంది. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం , కడప జిల్లాల నీటి వనరులకు సమస్యగా మారనుంది. ఒక్క అనంతపురం జిల్లాలోని హెచ్ఎల్‌సి ఆయకట్టు, కర్నూలు జిల్లాలోని ఎల్ఎల్‌సి ఆయకట్టు దశాబ్దాల కాలం నుంచి సమస్యలో ఇరుక్కుపోయింది. తుంగభద్ర జలాశయం నుంచి నిర్ణయించిన కోటా నీరే రాక హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాల్లో హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులతోపాటు మిగతా రైతుల్లో కూడా ఆశలు చిగురిస్తున్నాయి. శ్రీశైలం జలాశయం, లోతట్టు ప్రాంతం నుంచి ఎత్తి పోతల పథకం ద్వారా హంద్రీనీవాసుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఓ మోస్తారు నీరు అందిస్తోంది. సాగు నీటితోపాటు తాగునీటి అవసరాలు కూడా హంద్రీనీవా జలాశయం కొండంత అండగాఉంది. ఒకవైపు హెచ్ఎల్‌సి, మరోవైపు హంద్రీనీవా పథకం వల్ల అనంతపురం జిల్లాలో సాగునీటి వనరులు మెరుగవుతున్నాయి. రెండు మూడేళ్లుగా నిధుల లేమితో హంద్రీనీవా ముందుకు అడుగులు పడటం లేదు. హెచ్ఎల్‌సి ఆధునీకరణ కావడం లేదు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే గోరు చుట్టుపై గొడ్డలి వేటన్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300 కోట్లుకేటాయించడంతో రాయలసీమ రైతుల్లో భయానక వాతావరణం నెలకొంది. అప్పర్‌భద్ర ప్రాజెక్టు పూర్తిస్థాయిలో విజయవంతం అయితే తుంగభద్ర జలాశయానికి నీరు తగ్గుతుంది. ఆ ప్రభావం రాయలసీమతోపాటు ఆంధ్ర, తెలంగాణపై కూడా పడే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయానికి నీరు తగ్గే అవకాశం ఉంది. అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం కొన్నేళ్లుగా నిర్మాణం సాగుతోంది. ఇప్పుడు కొత్తగా భద్ర నదిపై అప్పర్‌భద్ర ప్రాజెక్టును కర్ణాటక కట్టలేదు. కొన్నేళ్లుగా నిబంధనలను ఉల్లంగిస్తూ ఆంధ్ర, కర్ణాటక విజ్ఞప్తులను పెడ చెవిన పెడుతూ అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి సొరంగాలను కూడా పూర్తి చేస్తోంది. అప్పర్‌భద్ర ప్రాజెక్టును మరింత విస్తరించి నాలుగు జిల్లాల్లో నీటి వనరులను పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్రం 5,300 కోట్లు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఎన్నికలు ముంచుకొస్తున్నందున నాలుగురాష్ట్రాల్లో మెజార్టీ సీట్లు సాధించాలన్న లక్ష్యంతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి వంతపాడినట్లు కనిపిస్తోంది. కర్ణాటకలో అప్పర్ ≫2

# శ్రీశైలం భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజి

### రోజుకు 1075 దర్శన టిక్కెట్లు

### ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం

**సచివాలయం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** శ్రీశైలం వెళ్లేభక్తులు, యాత్రికులు, ప్రయాణికులకు ఎటువంటి అవాంతరం లేని దర్శనం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ (ఏపిఎస్ ఆర్టీసీ) ఆకర్షణీయమైన ప్రత్యేక ప్యాకేజీని ఫిబ్రవరి 9, 2023 నుండి అమలులోకి రానున్నదని ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. దేవాదాయశాఖ ద్వారా వచ్చే యాత్రికులు, భక్తులు, ప్రయాణికులకు స్పర్శ, శీఘ్ర, అతి శీఘ్రదర్శన సౌకర్యాలు కల్పిస్తారన్నారు. అయితే ఈ రోజు వరకూ కూడా ఇలా దేవాలయాలను సందర్శించే భక్తులు ఆలయ కౌంటర్‌లో లేదా దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా దర్శన టికెట్లను కొనుగోలు చేయవలసి ఉంటుంది. అయితే ఈనెల 9నుండి ఏపిఎస్ఆర్టీసీ బస్సుల్లో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు ప్రతి రోజు 1075దర్శన టిక్కెట్లు కేటాయించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఆమోదం తెలిపారన్నారు. దీని వలన ఏపిఎస్ఆర్టీసీ బస్సుల్లో శ్రీశైలం వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఏపిఎస్ఆర్టీసీ వెబ్‌సైట్ ద్వారా లేదా బస్సు లోపల ఈ దర్శన టిక్కెట్‌లను పొంది దర్శనానికి వెళ్ల వచ్చునన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలానికి ప్రతి రోజు 95 బస్సు సర్వీసులను ఏపిఎస్ఆర్టీసీ నడుపుతుందన్నారు. దర్శనానికి వెళ్లేభక్తులు 15 రోజులు ముందుగానే ఈ టిక్కెట్‌లను బుక్ చేసుకోవచ్చునన్నారు. కనిష్టంగా ఒక రోజు ముందు వరకూ ఈ అడ్వాన్స్ టిక్కెట్లు ఆర్టీసీ పోర్టల్ ద్వారా బుక్ చేసుకోనే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం ఒకముఖ్యమైన పుణ్యక్షేత్రం. శ్రీశైలంలో ఉన్న శ్రీ భ్రమరాంబమల్లికార్జున దేవాలయం శివుని పన్నెండు జ్యోతిర్లింగాలల్లో ఒకటి మరియుపద్దెనిమిది శక్తి పీఠాలలో ఒకటి అన్నారు. తిరుపతి వెళ్లే ≫2


ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం వద్ద జి-20 బృందం

# 'లేపాక్షి'ని సందర్శించిన జి-20 బృందం

### వేలాడే స్తంభాన్ని చూసి హర్షం

### ఆలయం అద్భుతమన్న ప్రతినిధులు

**లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీవీరభద్రస్వామి ఆలయాన్ని జి-20 విదేశీప్రతినిధులు సందర్శించారు. మంగళవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం పావగడ నుండి లేపాక్షి ఆలయ సందర్శనకు జి-20 విదేశీ ప్రతినిధులు విచ్చేశారు.ముందుగా లేపాక్షి ఆలయం వద్దకు చేరుకున్న 29 మంది జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పూలమాలలతో వారిని సత్కరించి పూర్ణకుంభంతో జి-20 విదేశీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ఆ తరువాత లేపాక్షి ఆల యంలోకి వెళ్లిన జి-20 విదేశీ ప్రతినిధులకు అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆర్కియాలజిస్టులు సూర్యప్రకాష్,కమలహాసన్ ≫2



మంగళవారం లేపాక్షి ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న జి-20బృందం

# 'లేపాక్షి'ని సందర్శించిన జి-20 బృందం

లు లేపాక్షి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, దేవాలయం నిర్మాణం, కట్టడాలు, సభామండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి వున్న ప్రాశస్త్యం, కవ్య వృద్ధితులు, శిల్పసంపద, వాస్తు నిర్మాణశైలి, వ్యాపార, వాణిజ్య, ఆధ్యాత్మిక కళలకు ఉన్న కీర్తి, ఏకశిలా గణేషుడు, నాగలింగ విశిష్టత, నాట్యమండపం, సీతమ్మపాదం, భోజనశాల, వేలాడే స్తంభం, 680 స్తంభాలు, తదితర వివరాలను జి-20 విదేశీ ప్రతినిధులకు తెలియచేశారు. ఈ సందర్భంగా లేపాక్షిఆలయాన్ని సందర్శించిన జి-20 విదేశీ ప్రతినిధులు ఆలయం అద్భుతమని పేర్కొన్నారు. ముఖ్యంగా వేలాడే స్తంభాన్ని చూసి వారు ఆశ్చర్యపోయారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, శిల్పకళా సంపద, చరిత్ర గురించి తెలుసుకుని ఆశ్చర్యచకితులయ్యారు. రాతిపైన చెక్కిన తెలుగు అక్షరాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. రామాయణం కాలం నాటి చరిత్ర తెలుసుకోగా జటాయువు పక్షి విగ్రహం చూసి పరవశులయ్యారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం, వేలాడే స్తంభం, తదితర స్థలాల్లో జి-20 విదేశీ ప్రతినిధులు సెల్ఫీలు దిగారు. లేపాక్షి ఆలయం సందర్శన సందర్భంగా తిలకించిన దృశ్యాలను వారి సెల్‌ఫోన్లలో బంధించారు. లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం పట్ల వారంతా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం లేపాక్షి ఆలయం నుండి బసవన్న వద్దకు వెళ్లి అతి పెద్ద ఏకశిలా నంది విగ్రహాన్ని జి-20 విదేశీ ప్రతినిధులు తిలకించారు. జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్, పెనుకొండ సబ్‌కలెక్టర్, అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు వీడ్కోలు పలికారు. జి-20 విదేశీ ప్రతినిధులు లేపాక్షి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ డాక్టర్ గోపినాథ్‌జన, డిప్యూటీఎస్‌ఇ కె.వీరాంజినేయులు, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అసిస్టెంట్ సూపరింటెండెంట్‌లు డివిబోయి, పి.శ్రీనివాసరావు, ఎ.భానుప్రకాష్ వర్మ, అనంతపురం సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ పి.బాలకృష్ణారెడ్డి,ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, డిఎస్‌పిలు భవ్య కిషోర్, టిడి. యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజి

భక్తులు, యాత్రికుల కోసం ముందస్తు రిజర్వేషన్ టిక్కెట్‌లతో పాటు 1000 శీఘ్ర దర్శన టిక్కెట్‌లను ఏపిఎస్‌ఆర్టీసీ ఇప్పటికే అందిస్తుందన్నారు. అదే విధంగా ప్రముఖ దేవాలయమైన శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం సరికొత్త ప్యాకేజీని ఏపిఎస్‌ఆర్టీసీ అందుబాటులోకి తీసుకు వస్తుందని ఏపిఎస్‌ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రం తాజా అప్పు రూ.4,42,442కోట్లు

ప్రభుత్వం చేస్తున్న అప్పులు మితిమీరి ఉంటున్నాయన్నారు.రుణం తెచ్చిన నిధుల వినియోగం కుడా సక్రమంగాలేదని ఆరోపించారు.రాష్ట్రాన్ని పూర్తిగా దివాళాతీయించే దిశలో సీఎం జగన్ ప్రభుత్వం ఉందన్నారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం అప్పుల చిట్టాను పార్లమెంటు సాక్షిగా విప్పి చెప్పిందన్నారు. ఈ పరిస్దితులకు ఏపీ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు.

# గూడు చెదిరె.. గుండెలు పగిలె!

శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. కొన్నిచోట్ల శిథిలాల అడుగు నుంచి బాధితులు ఆర్తనాదాలు చేస్తుండటంతో పరిస్థితి భయానకంగా మారింది. టర్కీలోని హతయ్ ప్రావిన్స్‌లో ఓచోట ఏడేళ్ల బాలికను శిథిలాల నుంచి రెస్క్యూ సిబ్బంది బయటకు తీయగా..ఆ బాలిక బయటకు రాగానే మా అమ్మ ఎక్కడ..? అని అడగటంతో రెస్క్యూ సిబ్బంది నివ్వెర పోయారు.

**తీవ్రంగా దెబ్బతిన్న లిమాక్ ఓడరేవు, గ్యాస్ పైపు లైన్లు:** మధ్యధరా సముద్రంలోని టర్కీ నగరం ఇసికందరన్‌లోని లిమాక్ ఓడరేవు భూకంపం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. అక్కడ కంటైనర్లను ఉంచిన ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. దాంతో, భారీగా అగ్ని కీలలు ఎగిసి పడుతున్నాయి. టర్కీలోని విద్యుత్ వ్యవస్థ, సహజవాయు పైపు లైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గాజాయాంటెప్, హాటే, కహ్రమన్మరాస్ ప్రావిన్సులకు పైపులైన్ ద్వారా జరిగే గ్యాస్ సరఫరాలను నిలిపివేసినట్లు టర్కీ ప్రభుత్వరంగ పైప్‌లైన్ ఆపరేటర్ బోటాస్ తెలిపింది. కహ్రమన్మరాస్‌లోని పైపులైన్ భూకంప కేంద్రానికి అత్యంత సమీపంలో ఉండటంతో తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపింది. దాంతో, ఆస్పత్రులు, ఆహారశాలలకు గ్యాస్ సరఫరా, విద్యుత్ పునరుద్ధరణకు అత్యవసర సేవల కింద చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు. తమ మొబైల్ విద్యుత్ ప్లాంట్లను ఆయా ప్రదేశాలకు పంపినట్లు టర్కీ విద్యుత్ కార్పొరేషన్ తెలిపింది.

**కూలిన జైలు భవనం, పారిపోయిన ఐఎస్ ఉగ్రవాదులు :** సిరియాలో భూకంపం ఓవైపు అక్కడి ప్రజల జీవితాల్లో విషాదం నింపగా.. మరోవైపు భూకంపానికి ఓ జైలు భవనం కూలిపోగా.. అదే అదనుగా భావించిన ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు జైలు అధికారులపై తిరగబడి పారిపోయారు. నైరుతి సిరియాలోని రాజో ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. అక్కడి జైలులో దాదాపు 2వేలమంది ఖైదీలున్నారు. వారిలో దాదాపు 1300మంది ఐఎస్ ఉగ్రవాదులే. భూకంపానికి జైలు భవనం కూలిపోవడంతో అందులోని ఖైదీలు కొందరు తిరగబడ్డారు. ఆ క్రమంలో 20మంది ఐఎస్ ఉగ్రవాదులు పారిపోయారని జైలు అధికారులు తెలిపారు. జిహాదీలను విడిపించడం కోసం కొన్ని వారాల క్రితం అక్కడి రాఖా జైలుపై దాడి జరిగింది. వారాల వ్యవధిలోనే భూకంపం రావడంతో తాజా ఘటన జరిగింది.

**టర్కీ, సిరియాలకు భారత సహాయక బృందాలు:** భారీ భూకంపంతో అల్లకల్లోలంగా మారిన టర్కీ, సిరియా దేశాల్లోని ప్రజల్ని కాపాడేందుకు భారత ప్రభుత్వం తనవంతు సాయాన్ని అందిస్తోంది. శిథిలాల్లో చిక్కుకున్న బాధితుల్ని వెలికి తీసేందుకు నిపుణులైన ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు, వారికి అవసరమైన పరికరాలు, బాధితులకు ఔషధాలు, ఇతర సామగ్రిని భారత ప్రభుత్వం పంపిస్తోంది. ఇప్పటికే కొన్ని బృందాలు టర్కీకి చేరుకున్నాయి. మంగళవారం ఉదయం వాయుసేనకు చెందిన సి17ఎఎఫ్ విమానంలో 50మంది సిబ్బంది ఔషధాలతో పాటు అవసరమైన సామగ్రిని పంపించారు. ఆ తర్వాత కాసేపటికే రెండో విమానం కూడా బయలు దేరింది. వైద్యులు, ఇతర సహాయక సిబ్బందితో మరో రెండు విమానాలను కూడా పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.టర్కీ,సిరియాల్లో సహాయక చర్యలను భారత విదేశాంగశాఖ పర్యవేక్షిస్తోంది. టర్కీ, సిరియాలకు సహాయక బృందాలను పంపిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) ఇప్పటికే ప్రకటించింది.

# 'అప్పర్ భద్ర'తో ముప్పు!

భద్ర, మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా తుంగ, భద్ర నదుల నుంచి నీటిని తోడి కర్నాటకలోని చిత్ర దుర్గ, తుముకూరు, దావణగెరె, చిక్కమంగళూరు జిల్లాలకు సాగు నీటిని అందించాలన్న లక్ష్యంగా ఉన్నారు. 2,25,515 హెక్టార్లకు సాగు నీరు అందించాలని పథకం రూపొందించారు. అందులో భాగంగా 367 చెరువులను కూడా నింపనున్నారు. భద్ర నదిపై కర్నాటక నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం పూర్తి అయితే హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలుబండ డైవర్షన్ స్కీం కింద ఉన్న ఆయకట్టు దెబ్బతింటుంది. ఈ విషయంలో ఆంధ్రతోపాటు తెలంగాణ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం విమర్శనాత్మకంగా మారింది. తుంగభద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు హెచ్‌ఎల్‌సి, కర్నూలు జిల్లాకు ఎల్‌ఎల్‌సి ఉంది. తుంగభద్ర జలాశయంకు రాబోయే రోజుల్లో నీటి గండం తప్పదని తెలుస్తోంది.. ఆ ప్రభావం హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సిపైనే పడనుంది. హంద్రీనీవాపై కూడా పడే అవకాశం ఉంది. అనంతపురం జిల్లాలోని 26,75,764 ఎకరాల సాగు భూమి ఉంది. ఇందులో 1,45,236 ఎకరాలకు సాగు నీరు అందుతోంది. హెచ్‌ఎల్‌సి ద్వారానే సాగు నీరు అందుతోంది. ఈ మధ్య కాలంలో హంద్రీనీవా వల్ల హెచ్‌ఎల్‌సి ఆయకట్టు పరిస్థితి, అనంత రైతుల పరిస్థితి మెరుగవుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు రాయలసీమ రైతులకు ఉపయోగపడే విధంగా తుంగభద్ర వరద కాలువ లాంటి పథకాన్ని ప్రవేశ పెట్టి అందుకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి ప్రత్యామ్నాయంగా కర్ణాటక రైతులకు ఉపయోగపడే విధంగా ఏమైనాచర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో రాయలసీమ బిజెపి నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారు. ఆ హామీలన్నీ ఏమయ్యాయని సీమ ప్రజానీకం నిలదీసే రోజులు దగ్గరున్నాయి. ఇదే సమయంలో ప్రస్తుత లోక్‌సభ సమావేశాలు జరుగుతున్నందున వైసీపీ, టీడీపీ లోక్‌సభ సభ్యులు ఇతరపార్టీల సభ్యులను కలుపుకుని ఈ సమస్యపై గట్టిగా నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రమాణ స్వీకారం చేస్తున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్కరాజు రామారావు

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా లక్కరాజు రామారావు ఎన్నికయ్యారు. మంగళవారం ఆంధ్ర రత్న భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు ఒకనాడు యువజన కాంగ్రెస్‌లో మరకుగా పాల్గొన్న కార్యకర్తలేనన్నారు. ఈ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రతి నాయకుడు కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలకు తూచా తప్పకుండా ఆచరిస్తూ, పార్టీ ఎదుగుదలకు, పార్టీ ఉన్నతి గతలకు మీరు ఉపయోగపడటమే పదవుల వెంట మీరు పరుగు తీయకుండా, పదవులే మీ వెంటకు వస్తాయన్నారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీకృష్ణ అల్లవారు, ఎపిసిసి కార్యదర్శులు మరియు ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు.

# 'బాలాజీ రిజర్వాయర్' ఎండమావేనా?

వినియోగిస్తున్నారు. ఇదేగాక కల్యాణిడ్యామ్ నుంచి కూడా నీటిని పంపింగ్ చేసుకుంటారు. అయితే ప్రస్తుతానికి అవసరం లేనందున తిరుమలలో తాగునీటి సమస్య లేదు.

**శాశ్వతనీటి సమస్యపరిష్కారానికే 'బాలాజీరిజర్వాయర్':** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తుల తాగునీటి అవసరాలకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటిసమస్య తలెత్తకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి అటు రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలశాఖ, ఇటు టిటిడి అధికారులు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తిరుపతికి సమీపంలోని రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం వద్ద బాలాజీరిజర్వాయర్‌ను చేపట్టాలని ప్రతిపాదనలు,ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు శేషాచలం అటవీప్రాంతంలో రిజర్వుఫారెస్టు అనుమతులు అవసరమయ్యాయి. ఈ అనుమతులకోసం చాలాకాలం కేంద్రప్రభుత్వం నుంచి వేచిచూడాల్సి వచ్చింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలోని పాలకమండలి బాలాజీరిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని చేపట్టింది. అయితే పూర్తిస్థాయిలో పనులు మొదలుకాలేదు. కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందని భావించారు. ఇదే ఆలోచనతో టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కూడా బాలాజీరిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో చేపట్టి పనులు పూర్తిచేసేందుకు సుముఖత చూపారు. ఈ విషయంగా మూడేళ్ళ క్రిందట నీటిపారుదలశాఖ ఇం జనీర్లు, టిటిడి ఇంజనీరింగ్ అధికారులతో కలసి రిజర్వాయర్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి కూడా ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చినా ఈ రిజర్వాయర్ నుంచి మల్లిమడుగు మీదుగా కల్యాణిడ్యామ్‌కు తరలించి 35కిలోమీటర్లు మేర క్యాచ్‌మెంట్ ఉంటుందని, తిరుమలకు లక్షమందికిపైగా భక్తులు చేరినా, 1టిఎంసి నీరు నిల్వఉంటుందని, అవసరమైన సమయంలో పంపింగ్ చేసుకునేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. టిటిడి బోర్డు ఈ రిజర్వాయర్‌కు నిధులు విడుదల చేసి ముందుచూపుతో వ్యవహారిస్తే తిరుమలకు రానున్న రోజుల్లో నీటిసమస్య ఎదురయ్యే పరిస్థితి ఉండదని ఇంజనీరింగ్ విభాగం నిపుణుల అభిప్రాయం. మరీ ఈ రిజర్వాయర్‌పై టిటిడి బోర్డు నిర్ణయం ఏమిటనేది చూడాల్సిందే.

# తెలంగాణలో తాజా కరోనా కేసులు-2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి7:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,532 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 3916 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,28,185మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,394 మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం ఆరుగురు కోలుకున్నారు.

# పెట్టుబడుల వరద

మొత్తంగా రూ.8.800కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. మొదటి విడుతలో రూ.3,300కోట్లు పెట్టుబడిని ఈ ప్లాంట్‌కు పెడతారు.మొదటి దశలో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు,రెండో విడుతలో ఏడాదికి రెండు మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు,మొత్తంగా ఏడాదికి మూడు మిలియన్ టన్నులు ఉత్పత్తులు జరుగుతాయి.ఈ ప్లాంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని సమావేశంలో సీఎం జగన్ తెలిపారు.ఈ పనులను ప్రారంభించి నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.వెనుకబడ్డ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చే ప్రక్రియలో ఇదొక గొప్ప ప్రయత్నం అన్నారు.ప్రత్యక్షంగా.పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు.జెఎస్ డబ్ల్యూ గ్రూప్ మొత్తంగా 22 బిలియన్ డాలర్ల కంపెనీ అన్నారు.స్టీల్,ఎనర్జీ తయారీ,సిమెంట్,పెయింటింగ్ రంగాల్లో గుర్తింపు ఉన్న కంపెనీ అన్నారు.ఈ కంపెనీ ఏడాది 27 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు సాధించే దిశలో స్టీల్ ప్లాంట్‌ల్లో పెట్టుబడులు పెడుతుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు,ఛత్తీస్‌గఢ్, ఒడిశాల్లో జెఎస్‌డబ్ల్యూకి కర్మాగారాలు ఉన్నాయన్నారు.160 మెగా వాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్ట్‌కు సమావేశం ఆమోదం తెలిపింది,ఈ ప్రాజెక్టుకు 6,300కోట్లు పెట్టుబడిని అదాని గ్రీన్ ఎనర్జీలిమిటెడ్ కంపెనీ పెడుతుంది.ఈ ప్రాజెక్ట్ ద్వారా 4వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోటలో వేయి మెగావాట్లు,అనకాపల్లి,విజయనగరం జిల్లాల పరిధిలో రైనాడ వద్ద 600 మెగావాట్ల ప్రాజెక్ట్ 2024లో ప్రారంభించి.నాలుగేళ్ళలో పూర్తి చేయాలన్న లక్ష్యం నిర్దేశించారు.దీని ద్వారా 4,196 మిలియన్ యూనిట్‌ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు.హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుకు రూ.8,855 కోట్ల పెట్టుబడికి సమావేశంలో ఆమోదం లభించింది. ఎర్రవరం, సోమశిల వద్ద రెండు ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. తద్వారా ఎర్రవం వద్ద 1200 మెగా వాట్ల ఉత్పత్తి,సోమశిల వద్ద 900 మెగావాట్ల ఉత్పతికి ప్రాజెక్ట్‌లను నిర్దేశించి నిర్మిస్తారు.2023 జూలైలో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మాణాన్ని ప్రారంభించి విడుతల వారిగా డిసెంబరు 2028 నాటికి పూర్తి చేస్తారు.రామాయపట్టణంలో రూ.10వేల కోట్ల పెట్టుబడితో అకార్డ్ గ్రూప్ కాఫర్ కాథోడ్.రాడ్, సల్ఫ్యూరిక్ యాసిడ్, సెలినియం ఖనిజాల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. అందుకు సమావేశం అనుమతి లభించింది.రూ.10వేల కోట్లు పెట్టుబడులతో కర్నూలు,నంద్యాల, అనంతపురం,సత్యసాయి జిల్లాల్లో గాలి,సూర్యరశ్మీ ద్వారా పవర్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తారు.విశాఖ పట్టణం కాపులప్పాడలో మరో 100 మెగా వాట్ల డేటా సెంటరు ఏర్పాటు చేస్తారు.ఇందుకు రూ.7,210కోట్లు పెట్టుబడి అవుతుంది.వింగ్‌టెక్ మొబైల్ కంపెనీ తిరుపతిలో 1489,223కోట్లు పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు.బోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటీ పార్కు ఏర్పాటు చేస్తారు.ఉప ముఖ్య మంత్రి బుడి ముత్యాలనాయుడు, ఆర్థిక,ప్రణాళికా శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,పరిశ్రమలు,మౌలిక సదుపాయాలు,పెట్టుబడులు,ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదరి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,అటవీ పర్యావరణ,సైన్స్ టెక్నాలాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్, పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవెన్, రెవెన్యూశాఖ ఎస్పీసీఎస్ రజత్ భార్గవ్, ఇంధనశాఖ ఎస్పీసీఎస్ విజయానంద్, జీఏడీ ఎస్పీసీఎస్ కె.ప్రవీణ్‌కుమార్, ఆర్థికశాఖ ఎస్పీసీఎస్ ఎస్ఎస్ రావత్, జలవనరుల శాఖ చీఫ్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ సృజన, ఏపీపీసీబీమెం మెంబరు సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, ఏపీ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ ఎండీ షన్మోహన్, ఎన్ఆర్‌డీఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు,.

## 'అప్పురత్న'ఉండగా అభివృద్ధి శూన్యం: పవన్

న్నా కనీసం జీతాలు, పింఛన్లు ఇవ్వలేని దుర్భర పాలన సాగుతోందని, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క నెల కూడా మొదటి తేదీన జీతాలను ఉద్యో గులు అందుకోలేక పోయారని ఆయన ఆరోపించారు. ఉద్యోగులు అందరూ మీకులాగ సంపన్నులు కాదని, వివిధ ఖాతాలు, కంపెనీలు తెరిచి వేల కోట్లు సంపాదించుకోలేదని ఆయన విమర్శించారు. నెల జీతంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఉద్యో గులు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వాకం వల్ల అప్పుల పాలు అవుతున్నారని, పింఛనర్లు అనారోగ్యానికి గురైనా వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. పోలీసులకు జీతాలే కాదు కనీసం టిఏలు, సరండర్ లీవులు కూడా మంజూరు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు భారీగా చేస్తున్న అప్పులు, రాబడులను ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో కూడా తెలియడం లేదని, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా లేకుండా నిధులు ఎటు మళ్లిస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రభుత్వ పని చేసినా బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు కనీసం టెండర్లు కూడా వేయడం లేదని ఆయన ఆరోపించారు. రోడ్లు వేయడం లేదని, ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల నిర్మాణం, మరమ్మత్తులు నిలిచిపోయాయని ఆయన వివరించారు. రైతలకు పెట్టుబడి రాయితీని ఇవ్వడంలేదని, విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ సక్రమంగా అమలుకావడం లేదని వివరించారు. ఇకనైనా పారదర్శకంగా ఆర్థిక పరిస్థితి, అప్పుల వివరాలు బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

**8-2-2023 బుధవారం**

**శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ**

తదియ, తె.04-23; పుబ్బ సా.06-49
వర్జ్యం రా.02-31 ల 04-13
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.వాహన ప్రాప్తి.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**సింహం:** ఆదాయానికి తగిన ఖర్చులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ యోగం.

**వృశ్చికం:** విలాసవంతమైన జీవితం పట్ల మక్కువ ఏర్పడుతుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

**మకరం:** చిరు వ్యాపారులకు సామాన్యం. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 459432
2nd Prize Rs.7000/- 63507
3rd Prize Rs.3500/-
01140 06530 16661 16985 23150
30219 32766 53492 70934 79306
4th Prize Rs.200/-
0375 0557 0567 2818 3122 4102 5854
6175 9239 9419
5th Prize Rs.100/-
1255 2579 3548 5271 5423 6202 6247
8428 8669 9970
6th Prize Rs.50/-
0120 1690 3303 4653 6214 7720 8988
0245 1731 3313 4835 6237 7776 9003
0309 1859 3318 4879 6607 7988 9058
0311 1905 3337 4971 6728 8109 9151
0329 1949 3367 5263 6819 8141 9154
0732 1969 3384 5294 6872 8200 9269
0752 2093 3385 5383 6934 8316 9364
0809 2291 3437 5533 7116 8404 9401
0835 2321 3529 5633 7177 8594 9424
0872 2436 3591 5636 7343 8686 9936
0881 2651 3704 5732 7479 8733
1277 2846 3942 5734 7509 8814
1343 2904 3964 5855 7523 8947
1357 2960 4010 5857 7655 8955
1457 3229 4086 5872 7676 8983

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 943851
2nd Prize Rs.7000/- 00924
3rd Prize Rs.3500/-
34482 63753 73013 73638 78362
83939 84752 87905 91940 96316
4th Prize Rs.200/-
0048 0127 0873 2277 4164 4389 5175
5215 5368 6163
5th Prize Rs.100/-
0072 0287 0349 0682 1525 2626 5270
5752 8200 9283
6th Prize Rs.50/-
0050 1511 2633 4511 6209 6912 8681
0305 1535 2686 4692 6213 7166 8824
0374 1558 2851 4813 6242 7252 8880
0383 1560 2921 5042 6298 7330 8897
0687 1691 3026 5527 6353 7484 9071
0693 1752 3069 5591 6390 7673 9121
0787 1786 3207 5672 6420 7674 9636
0819 1970 3268 5718 6467 7699 9759
1043 2238 3422 5732 6637 7917 9940
1118 2246 3861 5797 6668 7924 9969
1170 2288 3997 5939 6698 8016
1229 2447 4014 6096 6702 8233
1414 2458 4029 6137 6753 8279
1423 2547 4185 6166 6804 8380
1477 2556 4187 6167 6829 8511

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 682928
2nd Prize Rs.7000/- 26193
3rd Prize Rs.3500/-
11177 17366 31503 34352 48843
63158 63889 72914 74839 82670
4th Prize Rs.200/-
0266 0428 2284 3434 4183 4662 5076
6528 8171 8827
5th Prize Rs.100/-
0595 1665 1961 2137 2242 3802 4560
7103 7917 9931
6th Prize Rs.50/-
0037 1995 3271 4760 6228 7263 8933
0544 2089 3392 4769 6352 7274 9025
0569 2456 3454 4859 6388 7749 9100
0702 2502 3852 4905 6513 7827 9147
0834 2515 3995 4974 6535 7828 9185
1076 2604 4049 5089 6569 8157 9396
1194 2632 4088 5255 6804 8287 9565
1219 2803 4092 5321 6882 8393 9688
1347 2851 4266 5358 6951 8404 9714
1455 2990 4349 5490 6969 8544 9933
1464 2999 4350 5594 7038 8570
1599 3029 4512 5954 7087 8613
1699 3089 4522 5984 7097 8636
1711 3146 4633 6092 7162 8656
1723 3163 4718 6101 7230 8831

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 845965
2nd Prize Rs.7000/- 77758
3rd Prize Rs.3500/-
01021 06582 08977 20128 24313
29396 31687 59944 74198 74732
4th Prize Rs.200/-
0700 2707 4122 5510 6147 7530 8211
8746 8905 9053
5th Prize Rs.100/-
2245 2276 2866 3016 4449 4524 4774
5857 5917 7567
6th Prize Rs.50/-
0062 1501 2649 4136 6187 7881 9702
0098 1535 2777 4250 6448 8037 9739
0222 1625 3193 4779 6514 8087 9741
0244 1634 3242 4792 6684 8098 9761
0311 1668 3262 5093 6799 8157 9833
0583 1720 3294 5198 6834 8665 9883
0638 1737 3338 5281 6897 8702 9914
0832 1842 3367 5677 7085 8721 9920
0838 1845 3411 5698 7102 8931 9947
1244 1858 3412 5708 7204 9001 9970
1284 1999 3438 5785 7284 9112
1304 2005 3866 5895 7294 9178
1319 2060 3920 5950 7427 9183
1382 2333 3954 5954 7460 9414
1442 2403 4071 6023 7657 9434

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 374674
2nd Prize Rs.7000/- 26223
3rd Prize Rs.3500/-
31509 36771 42151 53069 58044
71419 85534 89490 92448 96545
4th Prize Rs.200/-
0536 0583 1950 2025 3947 4129 5575
6336 6386 6886
5th Prize Rs.100/-
2380 2630 4696 5070 5944 6303 6704
9674 9812 9993
6th Prize Rs.50/-
0023 1662 3124 4423 6120 7123 8874
0106 1759 3157 4570 6130 7144 8910
0308 1851 3231 4619 6151 7332 9065
0383 1865 3278 4728 6186 7621 9464
0435 1953 3391 4831 6248 7806 9484
0722 2000 3441 5114 6264 7843 9493
0767 2261 3465 5228 6274 7852 9509
0844 2361 3661 5371 6332 7930 9740
0874 2386 3696 5424 6524 8146 9826
0889 2535 3765 5457 6538 8199 9831
0957 2611 4066 5478 6583 8240
1137 2649 4092 5688 6707 8364
1241 2717 4168 5762 6714 8685
1354 2959 4327 5775 6984 8788
1575 2982 4382 6068 7022 8822

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 232687
2nd Prize Rs.7000/- 59746
3rd Prize Rs.3500/-
36404 53492 61519 74675 88845
88923 90696 91506 93939 97784
4th Prize Rs.200/-
0129 0754 3144 3534 3790 4671 6871
7091 7870 9966
5th Prize Rs.100/-
0832 4390 5087 6891 7023 7245 7467
8422 8649 9808
6th Prize Rs.50/-
0069 1634 3412 4402 5689 6722 8302
0125 1711 3544 4439 5723 6754 8365
0135 1809 3601 4440 5775 6926 8456
0321 1849 3614 4504 5853 6937 8711
0433 1889 3763 4554 5898 7402 9022
0746 1933 3800 4654 5899 7563 9111
0826 1945 3804 4723 5953 7613 9117
0899 2072 3893 4787 6068 7779 9305
0982 2141 3964 4821 6101 7910 9405
1050 2458 4055 4848 6225 8083 9792
1054 2558 4232 5144 6261 8112
1144 2632 4291 5240 6329 8138
1150 2955 4292 5254 6335 8172
1317 3054 4294 5280 6563 8216
1384 3383 4397 5505 6699 8228

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 477214
2nd Prize Rs.7000/- 61925
3rd Prize Rs.3500/-
12433 16305 17464 20728 27932
34007 57367 64713 83543 93715
4th Prize Rs.200/-
0918 2022 2029 2557 4291 4303 4426
5672 7190 8799
5th Prize Rs.100/-
0608 0818 1831 3276 4549 6045 6171
6368 7109 7378
6th Prize Rs.50/-
0060 1963 3498 4582 6279 7962 9244
0132 2235 3508 4662 6286 8014 9306
0228 2248 3618 4840 6336 8223 9333
0272 2346 3626 4855 6378 8345 9381
0285 2420 3735 4872 6420 8511 9436
0360 2666 3796 5105 6520 8543 9576
0463 2780 3813 5391 6545 8686 9655
0580 2900 3862 5434 6588 8688 9732
1058 2919 3966 5562 6647 8756 9778
1130 2977 4151 5710 6715 8920 9925
1241 2978 4330 5722 6865 9030
1280 3186 4393 5991 6959 9079
1328 3369 4411 6018 7039 9089
1353 3411 4419 6101 7335 9133
1741 3496 4566 6104 7629 9164

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 647509
2nd Prize Rs.7000/- 15782
3rd Prize Rs.3500/-
15455 15798 43432 46709 48317
50412 67249 71110 81611 91856
4th Prize Rs.200/-
1940 2217 5061 6728 6895 7000 7875
9189 9550 9924
5th Prize Rs.100/-
2433 2674 4025 5122 7956 8302 8734
8997 9164 9252
6th Prize Rs.50/-
0025 1085 2491 3860 5907 7280 8957
0049 1349 2531 3905 6044 7562 9028
0101 1355 2655 4015 6186 7772 9238
0104 1366 2759 4024 6223 7844 9390
0160 1448 2820 4100 6270 7898 9404
0173 1606 2822 4479 6372 7996 9542
0188 1770 2922 4665 6431 8014 9707
0226 1777 2978 4789 6450 8055 9816
0232 2008 3314 4816 6486 8185 9847
0593 2015 3360 4856 6555 8211 9919
0634 2091 3370 4941 6612 8213
0638 2298 3444 5012 6955 8219
0752 2355 3528 5287 7190 8545
0907 2441 3562 5742 7193 8560
0940 2472 3640 5836 7242 8869

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 928440
2nd Prize Rs.7000/- 42628
3rd Prize Rs.3500/-
02271 06626 11710 23300 43860
60255 68421 71975 93289 96746
4th Prize Rs.200/-
0073 0392 0570 0632 0901 2575 3763
5218 5835 7907
5th Prize Rs.100/-
0360 0376 0877 1659 5926 7167 8356
8375 8961 9420
6th Prize Rs.50/-
0007 1991 3223 4489 6214 8101 9369
0058 2029 3297 4493 6247 8259 9415
0142 2049 3344 4524 6457 8283 9426
0284 2066 3400 4731 6506 8319 9491
0319 2202 3472 4779 6581 8537 9510
0738 2394 3553 4875 6805 8644 9760
0984 2412 3682 4956 6936 8758 9792
1031 2425 3736 4994 6963 8801 9814
1210 2717 3784 5022 7023 8840 9845
1730 2782 3830 5240 7083 8945 9906
1770 2809 3935 5393 7315 9004
1840 2906 4097 5609 7369 9078
1875 3013 4184 5634 7880 9130
1978 3155 4243 5897 7902 9132
1985 3165 4249 6198 7921 9289

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 335200
2nd Prize Rs.7000/- 57758
3rd Prize Rs.3500/-
05416 23811 28245 32702 55566
61396 69684 70352 83848 90235
4th Prize Rs.200/-
1091 3757 4695 7145 7217 7881 8453
8588 9525 9892
5th Prize Rs.100/-
0845 2882 3445 3865 5201 6743 7016
7795 8332 8869
6th Prize Rs.50/-
0077 2353 4229 5745 7113 8438 9474
0169 2436 4313 6031 7125 8441 9539
0189 2458 4334 6105 7257 8508 9589
0597 2538 4528 6374 7492 8733 9633
0726 2566 4603 6438 7497 8756 9634
1006 2660 4702 6472 7593 8793 9644
1135 2678 4819 6537 7703 8908 9669
1420 2725 4876 6598 7719 9021 9771
1696 2747 4902 6699 7774 9024 9833
1954 2875 5001 6801 7822 9043 9992
2053 3108 5133 6872 7838 9065
2055 3360 5191 6950 7979 9138
2175 3717 5355 7012 8003 9351
2336 3837 5382 7018 8284 9423
2352 3939 5486 7074 8401 9454

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 237325
2nd Prize Rs.7000/- 61301
3rd Prize Rs.3500/-
15611 26719 37946 48848 59310
61102 72224 72546 83412 94523
4th Prize Rs.200/-
0406 0477 0594 1158 4466 5490 5818
7733 8719 8956
5th Prize Rs.100/-
0865 1494 1530 3367 3579 3600 5804
6693 7828 9996
6th Prize Rs.50/-
0087 1249 2612 3738 5254 6735 9362
0143 1304 2745 3907 5344 6746 9424
0300 1309 3021 3909 5397 7096 9557
0328 1381 3166 4076 6037 7690 9561
0369 1470 3207 4503 6121 7726 9581
0393 1598 3251 4605 6138 7735 9689
0431 1650 3346 4671 6206 7774 9736
0446 1758 3366 4712 6250 7898 9756
0518 2080 3388 4867 6281 7983 9778
0524 2083 3417 4909 6324 8070 9835
0567 2143 3426 4918 6383 8157
0581 2175 3437 4926 6393 8463
0714 2198 3493 4950 6569 8698
0847 2314 3670 5021 6647 8992
1229 2360 3733 5247 6726 9092

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 647839
2nd Prize Rs.7000/- 36607
3rd Prize Rs.3500/-
14644 25417 36102 47204 58405
58958 69583 71569 82242 93864
4th Prize Rs.200/-
0461 1053 2892 3693 5031 5066 7411
8121 8753 9435
5th Prize Rs.100/-
1822 1825 2527 3124 6174 6387 6556
6990 7087 7714
6th Prize Rs.50/-
0055 1850 3457 4435 6067 7489 9020
0175 1943 3496 4506 6151 7616 9086
0252 2452 3849 4662 6239 7673 9167
0598 2509 3907 4890 6444 7698 9458
0625 2541 3945 4910 6469 7786 9525
0879 2629 3969 5169 6608 7849 9655
1131 2671 4026 5366 6651 8319 9694
1146 2801 4028 5760 6707 8348 9772
1158 2806 4051 5775 6772 8429 9816
1338 3082 4215 5776 6841 8468 9957
1424 3273 4255 5796 6865 8533
1609 3393 4262 5825 7033 8648
1610 3417 4288 5858 7168 8776
1726 3418 4318 5899 7409 8835
1735 3446 4383 5950 7482 8920

# సోలార్‌కిచ్చే భూములకు చట్టబద్ధమైన రక్షణ ఇవ్వాలి

● కంపెనీలకు వచ్చే ఆదాయం యేడాదికి రూ.1.50 కోట్లు ● రైతుకిచ్చేది యేడాదికి రూ.30వేలా? ● నెలకు రూ.30వేలు లీజు ఇవ్వాలి ● అదానీ సోలార్ ఎనర్జీ వరమా? శాపమా? ● సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు


సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో :** గాలి, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం రైతుల నుంచి లీజు పేరుతో తీసుకుంటున్న భూములకు చట్ట బద్దమైన రక్షణ కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అదే విధంగా లీజు ఏడాదికి కాకుండా నెలనెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న సోలార్, విండ్ పవర్ వరమా..? శాపమా..? అన్న అంశంపై అనంతపురం నగరంలో ఎన్జీఓ హోంలో సిపిఎం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయలసీమ ప్రాంతంలో ఏడాదిలో 300 రోజుల వరకు ఎండ బాగా ఉంటుందే కాకుండా ఎత్తైన ప్రాంతం కావడంతో విద్యుత్ ఉత్పత్తికి అనువైన ప్రాంతమని చెప్పారు. అందుకే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సౌర గాలి విద్యుత్ కేంద్రాల ఏర్పాటు జరుగుతోందన్నారు. అయితే ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల కోసమని సేకరిస్తున్న భూమి గతంలో లాగా కాకుండా లీజు పద్ధతిలో పెద్ద పెద్ద కంపెనీలకు కట్టబెట్టడం జరుగుతోందన్నారు. ఏడాదికి రూ. 30వేలు మాత్రమే రైతులకు లీజు ఇస్తున్నారన్నారు. ఇది కేవలం ఒప్పందం ద్వారానే జరుగుతోందని చెప్పారు. ఏదైనా సమస్య వచ్చి లీజు చెల్లించకపోతే రైతు అడగటానికి వీల్లేకుండా ఉన్నందున చట్టబద్ధమైన రక్షణను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఒక్క మెగావాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఐదు ఎకరాల విస్తీర్ణం అవసరమవుతుందని చెప్పారు. దీని ద్వారా 20వేల నుంచి 25వేల యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దీని వల్ల కంపెనీకి నెలకు ఆరేడు లక్షల ఆదాయం ఉంటుందని కంపెనీలు చూసి ఆడిటర్స్ చెబుతున్న లెక్కలని తెలిపారు. దీని ద్వారా ఏడాదికి ఒకటిన్నర కోటి రూపాయల వరకు ఆదాయం సమకూరుతోందన్నారు. అయితే రైతుకు ఎకరానికి లీజు కింద ఏడాది మొత్తానికి ఇసుత్న్నది కేవలం రూ.30వేలు మాత్రమేనని చెప్పారు. ఇది సరైంది కాదని నెలకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరముందని తెలిపారు. యూనిట్‌కు రూ.1.99 అయితే సరిపోతుందని సెకీ సంస్థ చెబుతోందని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు చేసుకున్న ఒప్పందం ప్రకారం అదాని సంస్థకు చెల్లిస్తున్నది రూ.2.49 అని వివరించారు. ఈ ధరకే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు విద్యుత్‌నివ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలకు రూ.7లకు పైగా యూనిట్‌కు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికితోడు ట్రూ ఆఫ్ పేరుతో అదనపు బాదుడు వేస్తుండటంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడుతున్నాయని చెప్పారు. వీటికి రూ.2.49తోనే విద్యుత్‌ను అందివ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాలానుగుణంగా విద్యుత్ ధరలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సమీక్షించి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అంశాలపై రైతుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన కల్పించి పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున పవన, గాలి విద్యుత్‌ప్లాంట్లు ఏర్పాటు జరుగుతోందన్నారు. ఇప్పుడు ఇస్తున్న లీజు ఏ మాత్రం సరిపోదని, దీన్ని పెంచే విధంగా ఒత్తిడి పెంచాల్సిన అవసరముందన్నారు. జిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ మాట్లాడుతూ జిల్లాలో 3.16 లక్షల ఎకరాల భూములను సోలార్‌ప్లాంట్ల ఏర్పాటు కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున భూములను ఆదాని వంటి కంపెనీలకు ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయన్నారు. త ద్వారా ఉపాధి కోల్పోతున్న వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో గ్రామాలకు గ్రామాలే సోలార్ పరిశ్రమల కిందపోతున్నాయన్నారు. అయితే ఆ ప్లాంట్లలో లభిస్తున్న ఉపాధి ఏమీ ఉండటం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రి, ఓ. నల్లప్ప, బి.శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, ఆర్వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టిన చదరంగ క్రీడాకారిణి కొలగట్ల మీనాక్షి


చదరంగ క్రీడాకారిణి కొలగట్ల మీనాక్షిని అభినందిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టిన చదరంగ క్రీడాకారిణి కొలగట్ల మీనాక్షికి ఏపీ సీఎం జగన్ వరాలజల్లు కురిపించారు.మీనాక్షి విశాఖపట్నంలో 1000 చదరపు గజాల ఇంటిస్థలం, ఆమె చెస్‌లో కెరీర్ కొనసాగించేందుకు కార్పస్ ఫండ్ రూ.కోటి నిధిని ముఖ్యమంత్రి ప్రకటించారు.ఇప్పటికే పలు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రికార్డులను చదరంగం ఆటలో మీనాక్షి నెలకొల్పారు.ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2023కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా అందుకున్నారు.ప్రపంచ నెంబరు1 అండర్ 12 గర్ల్స్ చెస్(ఫిడే ర్యాంకింగ్స్), వరల్డ్ నెంబరు1 అండర్ 11గర్ల్స్ చెస్ 2022 వరల్డ్ నెంబరు2 అండర్10 గర్ల్స్ చెస్ డిసెంబరు2021,ఉమెన్ ఫిడే మాస్టర్ 2022, ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్ 201 టైటిల్స్‌ను మీనాక్షి గెలుచుకుంది.వీటితో పాటు రాష్ట్ర,జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఇతర పతకాలు గెలుచుకుంది.ఆమె సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకుంది.ఆ చిన్నారిని అభినందించిన సీఎం జగన్ చదరంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఆమె మరిన్ని ఉన్నత పతకాలు సాధించడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఆమె పలు రాయితీలతో పాటు ఇంటిస్థలం,కార్పస్ ఫండ్‌ను ప్రకటించారు.



## పాలిటెక్నిక్ విద్యార్థులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి

### సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాల చదలవాడ నాగరాణి

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** పాలిటెక్నిక్ విద్యార్థులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని,సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రపంచ ఐపి ఉత్పత్తుల దిగ్గజం స్మార్ట్ డివి టెక్నాలజీస్ చిత్తూరు జిల్లాలో స్థాపించనున్న సంస్థలో ఈ సంవత్సరం 600 మంది పాలిటెక్నిక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఉద్యోగ అవకాశాన్ని అందుకోనున్నారని వివరించారు. స్మార్ట్ డివి టె ఆ్నలజీస్ ఈ నెలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళగిరి కమీషనర్ కార్యాలయం నుండి సోమవారం రాష్ట్రం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు,విద్యార్థులతో ఆమె దృశ్య శ్రవణ విధానంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం కారణంగా సెమీకండక్టర్ రంగంలో విస్తృత ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. స్మార్ట్ డివి టెక్నాలజీస్ నిర్వహిస్తున్న క్యాంపస్ డ్రైవ్‌లో అత్యధిక అవకాశాలు పొందగలిగేలా పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు దిశా నిర్దేశనం చేసామన్నారు.ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న రాత పరీక్షకు విద్యార్థులను సన్నదమయ్యేలా ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసామన్నారు.

## పార్వతీపురం జిల్లాలో ఏనుగుల దాడి: ట్రాకర్ మృతి


లక్ష్మీనారాయణ(ఫైల్)

**పార్వతీపురం (విజయనగరం) ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రజలు ఏనుగుల భయంతో బెంబేలెత్తిపోతున్నారు. ఒక ఏనుగు కాదు.. రెండు ఏనుగులు కాదు.. ఏకంగా ఏనుగుల గుంపుల సంచారంతో గజగజ వణికిపోతున్నారు. దీంతో వీటి నుంచి ప్రజలను కాపాడటానికి ట్రాకర్లబృందం బరిలోకి దిగుతోంది. తాజాగా ఏనుగుల గుంపు జనవాసంలోకి రాగా.. వాటిని తరిమికొట్టేందుకు ట్రాకర్ల బృందం సిద్ధమైంది. ఈ క్రమంలో ఏనుగులు వారి పైకి దూసుకురావటంతో వాటి దాడికి ఓ ట్రాకర్ ప్రాణాలు కోల్పోయారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల దాడిలో లక్ష్మీనారాయణ అనే ట్రాకర్ ప్రాణాలు కోల్పోయారు. సోమవారం రాత్రి వేళ పసుకిడి గ్రామ సమీపంలో జరిగింది ఈ ఘటన. సోమవారం సాయంత్రం పసుపుడి గ్రామానికి సమీపంలోకి ఏనుగులు గుంపు వస్తోందని ట్రాకర్ల బృందానికి సమాచారం అందింది. సమాచారం రావటంతో ట్రాకర్ల బృందం అక్కడికి చేరుకుంది. ఏనుగుల గుంపును గ్రామం నుంచి దూరంగా తరిమి కొట్టేందుకు ట్రాకర్ల బృందం ప్రయత్నించింది. దీంతో ఏనుగుల గుంపు ట్రాకర్ల బృందం వైపు దూసుకొచ్చింది. ఏనుగులు దూసుకురావటం గమనించిన ట్రాకర్లు ఏనుగుల నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. ఆ ప్రాంతంలో పత్తి పంటలు ఉండటంతో పరుగెత్తడం ట్రాకర్లకు కష్టమైంది. పత్తి మొక్కలు వారి కాళ్లకు అడ్డు తగిలాయి. పత్తిచేనులో లక్ష్మీనారాయణ వేగంగా పరుగెత్తలేక కింద పడిపోయారు. వెంటనే అతనిని ఏనుగుల గుంపులోని ఓ ఏనుగుతొక్కింది. దీంతో అక్కడికక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ రేంజ్ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఏనుగుల సంచారంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మృతుడు లక్ష్మీనారాయణది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం సవర తిడ్డిమి గ్రామం. ఇతను అటవీ శాఖలో పొరుగు సేవల ఉద్యోగిగావిధులు నిర్వర్తిస్తున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడనుకున్న కుమారుడు మరణించటంతో అతని తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారు.

## డిఆర్ఎం ఆదేశాల బేఖాతరుపై
# మజ్దూర్ యూనియన్ ఆకస్మిక మౌనపోరాటదీక్ష
### డిఆర్ఎం హామీతో నిరసన విరమణ


మౌనపోరాట దీక్ష చేస్తున్న విజయకుమార్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** రైల్వే కార్మిక సమస్యల పరిష్కారం విషయమై దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి, జాప్యానికి నిరసనగా మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ వినూత్న నిరసనకు దిగారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో 2022 మార్చి నుంచి జరుగవలసిన సాధారణ బదిలీలు, అలాగే మెకానికల్, సి అండ్ డబ్ల్యూ, విద్యుత్ విభాగాలలో గత ఏడాది డిసెంబర్ 31 నాటికి ముందు దాదాపుగా వంద మంది కార్మికులకు కల్పించవలసిన పదోన్నతులపై గతంలో అనేక పర్యాయాలు డిఆర్ఎం కె. వెంకటరమణారెడ్డి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇంత వరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో కార్మికులు తమ రిటైర్‌మెంట్ ప్రయోజనాలను సైతం కోల్పోవలసి వస్తుందని వంటి తదితర తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ సహాయ కార్యదర్శి మస్తాన్ వలీలు మంగళవారం స్తానిక డిఆర్ఎం రమణారెడ్డి ఛాంబర్ ఎదుట, తమ డిమాండ్లకు సంబంధించిన ప్లకార్డును ప్రదర్శిస్తూ మౌన పోరాట దీక్షకు దిగి తమ నిరసన వ్యక్తం చేశారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం పొక్కనీయకుండా ఊహించని రీతిలో ఆకస్మికంగా జరిగిన ఈ నిరసన నుంచి తేరుకున్న రైల్వే యాజమాన్యం ఎట్టకేలకు దిగివచ్చి డిఆర్ఎం రమణారెడ్డి, యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి మస్తాన్ వలిలతో చర్చలు జరిపి సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ తమ నిరసనను తాత్కాలికంగా వాయిదా వేశారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన మరో దఫా చర్చలలో వీలైనంత మేరకు సమస్యలు పరిష్కారంకాని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, ఆయావిభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రెడీమేడ్ దుస్తుల తయారీదారులకు ఆప్కో ఆహ్వానం

**విజయవాడ,ఫిబ్రవరి 7 ,ప్రభాతవార్త ప్రతినిధి:** రెడీమేడ్ దుస్తులు కుట్టించేందుకు ఆసక్తి కలిగిన ఏజెన్సీల నుండి రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్(ఆప్కో ) దరఖాస్తులను ఆహ్వానిస్తోందని సంస్థ ఎండి ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ పేరు, చిరునామా,జిఎస్‌టి,పాన్ నెంబర్,అనుభవం,అందుబాటులో ఉన్న యంత్రాలు,సిబ్బంది సంఖ్య టర్నోవర్,టెలిఫోన్ నెంబర్,మెయిల్ ఐడి వంటి పూర్తి వివరాలతో ఆప్కో కేంద్ర కార్యాలయానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పిల్లల నుండి పెద్దల వరకు అన్ని రకాల రెడీమేడ్ వస్త్రాలను ఆప్కో సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఫిబ్రవని 11వ తేదీ లోపు విజయవాడ ఏలూరు రోడ్డు,రామమందిరం సమీపంలోని కేంద్ర కార్యాలయానికి తమ ఆసక్తిని వెల్లడిస్తూ వివరాలను అందచేయాలని,మరింత సమాచారం కోసం ఆఫీసు పనివేళల్లో ఎప్పుడైన సంప్రదించవచ్చని పేర్కొన్నారు.ఆప్కో వస్త్రాలకు ఉన్న డిమాండ్ రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నేత రేడిమెడ్ దుస్తుల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని వివరించారు.

# శివరాత్రికి ప్రతిభక్తునికి సుదర్శనం

### మళ్లీ మళ్లీవచ్చేటట్లు క్యూలైన్లు
### ఉన్నతాధికారుల సూచనలతో ఏర్పాట్లు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు. మంగళవారం సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏర్పాట్లుకు సంబంధించి ఇఓ వి కె సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి,సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డిలు పలుఅంశాలను వివరించారు.

**రూ.4కోట్లతో ముమ్మర ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను 13 రోజుల పాటు నిర్వహించటం ఆనవాయితి అన్నారు. ఉత్సవాల రోజుల్లో నగరోత్సవానికి ప్రాధాన్యత అని వివరించారు. రూ. 4కోట్ల బడ్జెట్‌తో ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఉత్సవాల్లో సమయపాలనతో జనం నచ్చే విధంగా మెచ్చెవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.గతానుభవాలున్న ఇంజనీరింగ్ విభాగం ఇఇ మురళీధర్‌రెడ్డి తన సిబ్బందితో రేయింబవళ్ళు జిల్లా కలెక్టర్,ఎస్‌పి ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నామని ఇఓ వివరించారు. గతం కన్నా భిన్నంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని రేయింబవళ్ళు ఏర్పాట్ల చేస్తున్నామని వివరించారు. ఏ నిర్ణయం అయినా ధర్మకర్తల మండలి తాము సంయుక్తంగా సమన్వయంతో చేపట్టి అమలు చేస్తున్నామని వివరించారు.ఏర్పాట్లలో అత్యధిక భాగం ఇంజనీరింగ్ విభాగానిదే అన్నారు. ఓ వైపు వచ్చిన భక్తుల వాహనాలను పార్కింగ్‌కు స్థలం అలాగే నాల్గవ గేటు నుంచి ప్రవేశం ఇబ్బందుల గురించి అవగాహన ఉన్న ఇంజనీరింగ్ విభాగం క్యూలైన్లలో ఒక సారి పదివేల మంది ఉండేటట్లు రూపకల్పన చేసినట్లు వివరించారు.

**స్వర్ణముఖిలో సరికొత్త సెట్టింగ్: ఇఇ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్లుకు సంబంధించి ఇఇ మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్ణముఖి నదిలో సరికొత్త సెట్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.స్వామి అమ్మవార్లు వినాయక ప్రతిమలను చలములో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.లేజర్ సెట్టింగ్ నాలుగు రోజులు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.26 పనులు రూ.1.76 కోట్లతో చేపట్టామని వివరించారు. అలాగే అలయానికి అనుబంధంగా ఉన్న పది ఆలయాల్లో కూడా ఈ ఏడాది శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఇ వివరించారు. స్థానికశాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,బోర్డు సభ్యుల సూచనలతో ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇక ఈ ఏడాది భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. కోటితో ధర్మకర్తల మండలి తీర్మానాలతో మూడు చోట్ల మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. కాగా మూడు ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.సుమారు రూ. 4కోట్లతో కన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన శివపార్వతులకు కొత్తగా లైటింగ్ ఏర్పాటు చేసామన్నారు. అలాగే అక్కడకు వెళ్ళటానికి మెట్టు ఏర్పాటు చేసామన్నారు. భక్తకన్నప్ప ధ్వజారోహణం సందర్భంగా వచ్చే భక్తులు అక్కడకు వెళ్ళి పట్టణ శోభను చూడవచ్చునని వివరించారు. ఇ ంజనీరింగ్ విభాగం చేపట్టిన 22 పనుల్లో 80శాతం పూర్తి అయ్యాయన్నారు. శివరాత్రి పర్వదినాన ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యవసర సమయాల్లో చర్యలు తీసుకొనుటకు వాకీటాకిలు అందిస్తున్నట్లు వివరించారు.

## అన్నీ ఘన ఇంధన దశలే

### షార్‌లో ఎస్ఎస్ఎల్వి డి2 అనుసంధానం పనులు



**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** శ్రీహరి కోట నుంచి ఈ నెల 10న ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్‌కు సంబంధించి అనుసంధానం పనులు వేగంగాజరుగుతున్నాయి. ఈ రాకెట్‌ను మూడు ఘన ఇంధన దశలతో రూపొంది స్తున్నారు. సాధారణంగా ఘన ఇంధనంతో పాటు ద్రవ, క్రయోజనిక్ ఇంజన్లు కూడా వివిధ రాకెట్లలో అమరుస్తారు. ఎస్ఎస్ఎల్వి చిన్నరాకెట్ కావడం వల్ల కేవలం ఘన ఇంధన దశలే ఉన్నాయి. ఈ కారణంగా కౌంట్‌డౌన్ ప్రక్రియ కూడా అతి తక్కువ సమయంలోనే ముగుస్తారు. ముందుగానే ఘన ఇంధనాన్ని నింపిన దశలను ఇప్పటికే మొదటి ప్రయోగ వేదికకు తరలించిన కారణంగా అక్కడ తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఈ దశలకు పైభాగానే హీట్ షీల్డ్‌ను అమర్చడం, అందులో భూపరిశీలన ఉపగ్రహం ఈఓఎస్ 07తో పాటు మరో రెండు మైక్రో ఉపగ్రహాలను అమర్చి ప్రయోగానికి సిద్ధం చేయడమే మిగిలింది. శ్రీహరి కోటలో ఈ ఏడాది ఇది మొట్టమొదటి రాకెట్ ప్రయోగం. ఇక్కడి నుంచి ఇక మరిన్ని ప్రతిష్టాత్మక ప్రయోగాలు 2023లో జరపనున్న శాస్త్రవేత్తలు తొలి ప్రయోగాన్ని విజయంతో ప్రారంభించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఎస్ఎస్ఎల్వి డి2లో ప్రయోగిం చనున్న మూడు ఉపగ్రహాల బరువు 334కిలోలుగా ఇస్రో ప్రకటించింది. ఇంతకు ముందు ఎస్ఎస్ఎల్వి డి1ప్రయోగంలో లోటుపాట్లను సవరించి దీన్ని మళ్లీ త్వరితగ తిన రూపొందించారు. ఈ ప్రయోగం సక్సెస్ సాధిస్తే వరుసగా ఇటువంటి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్‌ను పదేపదే ప్రయోగించుకునే అవకాశం ఇస్రోకి వస్తుంది. చిన్న ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో ప్రవేశపెట్టడం ఈ రాకెట్ ప్రయోగ లక్ష్యం.

## వారంరోజుల ఆర్జితసేవల టిక్కెట్లు నేడు విడుదల

### లక్కీడిప్ విధానంలో 22నుండి 28వరకు సేవలు



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వ రస్వామికి రోజువారీగా నిర్వహించే ఆర్జితసేవలకు సంబంధించి ఈనెల 22వతేదీ నుండి 28వరకు టిక్కెట్లును టిటిడి నేటి ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ టిక్కెట్లను పూర్తిగా లక్కీడిప్ విధానంలో కేటాయిస్తున్నారు. గతంలో నిర్ణయిం చిన మేరకు 22వతేదీ నుంచి ఆనందనిలయం బంగారుతాపడం పనులకు బాలాల యం ఏర్పాటు,భక్తుల అనుమతి తదితర విషయాలతో ఆన్‌లైన్‌లో ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల చేయలేదు. ఈ కార్యక్రమం వాయిదాపడటంతో ఆ వారంరోజులకు సంబంధించిన ఆర్జితసేవల టిక్కెట్లను బుధవారం(నేడు) ఉదయం 10గంటలకు లక్కీడిప్ విధానం ద్వారా భక్తులకు టిక్కెట్లకోటాను విడుదల చేస్తోంది.అలాగే కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవ వర్చువల్ విధానంలో దర్శన టిక్కెట్లను గురువారం ఉదయం విడుదల చేయనుంది.ఈ టిక్కెట్లన్నీ పూర్తిగా సామాన్యభక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. రానున్న వారంరోజులు 22వ తేదీ నుంచి 28 వరకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. భక్తులు 'తిరుపతిబాలాజీ. ఎపి.జివోవి,ఇన్' వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్లు పొందినవారి జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. గృహస్థులకు ఎస్ఎంఎస్,ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది.



## టిటిడి సువాసనల అగరబత్తీలకు రెండోప్లాంట్

### ఏడురకాల అగరబత్తీలకు భలే డిమాండ్

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుతోబాటు ఉప ఆలయాల్లోని దేవతల విగ్రహాలకు,ఉత్సవమూర్తులకు అలంకరించిన తరువాత తీసేసే సువాసనల పుష్పాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అగరబత్తీలు తయారుచేసి విక్రయాలు చేస్తోంది. ఈఅగరబత్తీలు సహజసిద్ధంగా మరింత సువాసనలు వెదజల్లుతుండటంతో దేశవిదేశాల్లోని భక్తులు తిరుమల పర్యటనలో అగరబత్తీలు తమవెంట తీసుకెళుతున్నారు. ఇప్పటికీ టిటిడి ఏడు రకాల బ్రాండ్లతో అగరబత్తీలు తయారుచేసి విక్రయిస్తోంది. తిరుపతిలోని ఎస్వీగోశాల ప్రాంగణానికి సమీపంలో ఈ ప్లాంట్ తయారీ ఉంది. ఇక్కడ రోజువారీగా తయారైన అగరబత్తీలు తిరుమల,తిరుపతితోబాటు తెలుగు రాష్ట్రాల్లోనూ, కర్ణాటకలోనూ విక్రయాలు చేస్తున్నారు. ఇప్పుడు భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌ను బట్టి అగరబత్తీలు తయారీకి రెండోప్లాంట్ ఏర్పాటుచేసేదిశగా టిటిడి అడుగులేస్తోంది. ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ విషయంగా మంగళవారం టిటిడిజెఇఓ సదాభార్గవి అగరబత్తీల తయారీ ప్లాంట్‌ను సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న అగరబత్తీల తయారీ, ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. టిటిడి గోశాలలో నిర్మిస్తున్న రెండోప్లాంట్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేదిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ తయారీలో అవసరమైన పుష్పాలను,పూల సరఫరాచేపట్టేందుకుచూడాలని అధికారులకు ఆదేశించారు.

## నెలరోజుల్లో కర్ణాటకలో పోటీచేసే స్థానాలు చెబుతా


### ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం కలగాలని వేడుకున్నా :తిరుమలలో గాలి జనార్ధన్‌రెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** 'కల్యాణరాజ్యప్రగతిపక్ష' పేరున కర్ణాటకలో స్థాపించిన కొత్త పార్టీతరపున రానున్న ఎన్నికల్లో పోటీచేసే స్థానాలను స్పష్టం చేస్తానని ఆ పార్టీ అధినేత గాలిజనార్ధనరెడ్డి తెలిపారు. కర్నాటకలో ప్రారంభించిన కొత్తపార్టీ రానున్న ఎన్నికల్లో పోటీచేసేందుకు ఇప్పటికే ప్రచారం ప్రారంభించానన్నారు. ఎన్నికలకు మరో నాలుగునెలలు సమయం మాత్రమే ఉండటంతో ,గెలిచే అవకాశాలు ఉన్న స్థానాల్లోనే అభ్యర్థులను నిలుపుతామని వెల్లడించారు. మరో నెలరోజుల్లో ఎన్ని స్థానాల్లో పోటీచేస్తామని అవగాహనకు వస్తామని అన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ ప్రజల మద్దతు చూరగొని మరింత సేవచేసేభాగ్యం కల్పించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. బిజెపితో విభేధించి "కల్యాణరాజ్యప్రగతి పక్ష"పేరున కొత్తపార్టీ స్థాపించిన తరువాత తొలిసారిగా కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న గాలిజనార్థన్‌రెడ్డి వెంకన్ననుదర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రూ.14కోట్లతో జలజీవన్ మిషన్ పనులు

### ఇన్‌చార్జి డిఇ రాజు



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్‌లో గల అడ్డతీగల సబ్ డివిజన్ పరిధిలో మూడు మండలాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జల జీవన్ మిషను పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని ఇన్‌చార్జి డిఇ రాజు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో జరిగిన జలజీవన్ మిషను పనులు తనిఖీకి వచ్చారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ అడ్డతీగల మండలంలో 54 పనులకు రూ.649.12 లక్షల నిధులను వెచ్చించగా 33 పనులు పూర్తి అయ్యాయన్నారు. రాజవొమ్మంగి మండలంలో 42 పనులకు 35 పూర్తి అయ్యాయని అన్నారు. 42 పనులకు రూ.504.29 లక్షలు నిధులను కేటాయింపు జరిగిందన్నారు. వై.రామవరం మండలంలో 30 పనుల్లో 12 పనులు పూర్తి కాగా మొత్తం రూ.312.05 లక్షల నిధులు పను లకు అంచనా వ్యయంగా రూపొందించామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఏఇలు మణికంఠ, నారాయణరావు, వైసిపి నేతలు అంకం రవికుమార్, గణజాల తాతారావు పాల్గొన్నారు.

## నేటి నుంచి రైలు మార్గం పనులు

### రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్, న్యూగుంటూరు-కృష్ణకెనాల్ సెక్షన్‌లోని న్యూ గుంటూరు-నంబూరుల మధ్య జరుగుతున్న రైలుమార్గం అభివృద్ధి పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయంఏర్పడింది. విజయవాడ-గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి (బుధవారం) నుంచి ఈ నెల 10వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి అలాగే ఈ నెల 07 నుంచి 09 వరకు హుబ్లీ నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు,విజయవాడల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈసారి 08 నుంచి 10 వరకు విజయవాడనుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల09 నుంచి 10 వరకు, సికింద్రాబాద్-గుంటూరు-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 12706/05 ఎక్స్‌ప్రెస్‌రైళ్లను విజయవాడ, గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దుచేశారు. ఈ నెల08 నుంచి 10 వరకు గుంటూరు నుంచి విజయవాడకు బయలు దేరే నెంబర్ 07979,ఈ నెల 08 నుంచి 10 వరకు చెన్నై నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 12077 జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లను తెనాలి, క్రిష్ణ కెనాల్‌ల మీదుగా మళ్లించామన్నారు.

మాటల వలన స్నేహం, విరోధం, తెలివి, మనస్తాపం, ధర్మం, పాపం, సుఖవృద్ధి, దుష్టత్వం కలుగుతాయి. కనుక నేర్పుగా మాట్లాడాలి.

-విదురనీతి

# ప్రకృతి విలయం


ప్రపంచ యావత్తునూ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తూ టర్కీ, సిరియాలో ప్రకృతి ఘోర విలయం సృష్టించింది. సోమవారం నిమిషాల వ్యవధిలో అత్యంత శక్తివంతమైన ప్రకంపనల ధాటికి ఆ రెండుదేశాల్లో అనేక ప్రాంతాలు చిగురుటాకులా కంపించాయి. భారీభవనాలు సైతం పేకమేడల్లా కూలిపోయాయి. పెద్ద పెద్ద శబ్దాలు, దట్టమైన ధూళి మేఘాలతో ఆ ప్రాంతమంతా మహావిలయాన్ని తలపింపచేసింది. గాఢనిద్రలో ఉన్న అక్కడిపౌరుల్లో కొందరు ఏం జరిగిందని తెలుసుకునే అవకాశంలేకుండానే శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. వేలసంఖ్యలో క్షతగాత్రులయ్యారు. మరికొందరుప్రాణాలు చేతిలో పెట్టుకుని పరుగులుతీశారు. శిథిలాల దిబ్బల కింద ఎంతమంది చిక్కుకుపోయారో ఇంకా లెక్కలకు అందడం లేదు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం దాదాపు ఐదు వేల మందికి పైగా మరణించగా మరో ఇరవై వేల మందికిపైగా క్షతగాత్రులైనట్లు అక్కడి అధికార వర్గాలు చెప్తున్నాయి. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. మానవుడు ఎంత విజ్ఞానం సముపార్జించినా, మరెంత పురోభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుండి బయట పడలేకపోతున్నాడనే వాస్తవాన్ని చాటుతూ ఈ విపత్తులు మానవజాతిపై ప్రభావాన్ని చూపెడుతూనే ఉన్నాయి. భూకంపాలు ప్రపంచానికేమీ కొత్తకాదు. టర్కీ చరిత్ర పరిశీలించినా భూకంపాల పరంపర అక్కడ ఏనాటినుంచో కొనసాగుతూనే వున్నది. ఆ దేశంలోని తొంభైశాతానికిపైగా భూభాగానికి భూకంప ముప్పు ఉందని శాస్త్రజ్ఞులు ఏనాటి నుంచో చెప్తున్నారు. భౌగోళికంగా ఎంతో క్లిష్టమైన కూడలిలో ఉండటంతో పాటు ఈ భూకంపాలను ఎదుర్కొనేందుకు స్పష్టమైన ప్రణాళిక, ఆచరణలేకపోవడమే ఆ దేశానికి శాపాలుగా పరిణమిస్తున్నాయి. ప్రస్తుతం ఆగ్నేయ టర్కీ, ఉత్తర సిరియాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న మొదటి భూకంపం రిక్టర్ స్కేల్‌పై 7.8గా నమోదైంది. ఇది టర్కీలోని గాజియార్‌తెప్ నగరానికి ఉత్తరాన 33కిలోమీటర్ల దూరంలో పద్దెనిమిది కిలోమీటర్ల లోతున ఈ భూకంపకేంద్రాన్ని గుర్తించారు. తొలిభూకంపం వచ్చిన తరువాత మరో రెండు భూకంపాలు సంభవించాయి. రెండో భూకంపం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో వస్తే, సాయంత్రం ఆరుగంటల సమయంలో మరో మూడో భూకంపం చోటు చేసుకున్నది. మంగళవారం కూడా మరో భూకంపాలు కొనసాగుతున్నట్లు వార్తలందుతున్నాయి. భూకంపాలముప్పు తమ దేశాలకు తీవ్రస్థాయిలో పొంచివున్నప్పటికీ ఆ ప్రకంపనాలకు దీటుగా తట్టుకునే విధంగా భవనాల నిర్మాణం జరగకపోవడం కూడా ఈభారీ ప్రాణ,ఆస్తి నష్టానికి కారణాలవుతున్నాయి. పటిష్ఠమైన చట్టాలు వున్నప్పటికీ సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంమెటీరియల్‌తో నిర్మించడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే వాదనలను తోసిపుచ్చలేం. అంతేకాక టర్కీలో పేదరికంతో పాటు 36 లక్షల మంది సిరియన్ శరణార్థులు తలదాచుకోవడంతో అనేక ప్రాంతాల్లో బలహీనంగా నిర్మాణమైన భవనాల్లో వీరు నివాసం ఉండడంతో ప్రకృతి విపత్తుల సమయాల్లో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతున్నది. ఏదిఏమైనా ఆపదలో వున్న ఆ నగరాల పౌరులను ఆదుకుని ఆపన్నహస్తం అందించేందుకు భారత్, అమెరికా,జర్మనీ, రష్యా, తైవాన్ తదితర యాభైదేశాలు ముందుకువచ్చాయి. టర్కీ,సిరియా దేశాల్లో భూకంపం సృష్టించిన బీభత్సంపై భారతప్రధాని నరేంద్రమోడీ ట్విట్టర్ వేదికగా తీవ్ర విచారంవ్యక్తం చేస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా వున్నట్లు ప్రకటించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలతో పాటు వైద్య బృందాలు, సహాయ సామగ్రిని పంపించనున్నట్లు తెలిపారు. భూకంపాలను నిరోధించలేకపోయినా కనీసం ముందుగా పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంకా పూర్తిగా సంపాదించలేకపోయామనే చెప్పొచ్చు. అయితే టర్కీలో భారీ భూకంపం వచ్చే అవకాశంఉందని మూడు రోజుల ముందే ఒక పరిశోధకుడు హెచ్చరించినట్లు చెప్పన్నారు. నెదర్లాండ్స్ సంస్థ 'సోలార్ సిస్టమ్ జియోమెట్రిక్ సర్వే'కు చెందిన భూగర్భ పరిశోధకుడు ఒకరు దక్షిణ మధ్య టర్కీలో జోర్డాన్, సిరియా, లెబనాన్ ప్రాంతాల్లో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించే అవకాశం ఉందని ఈ నెల 3వ తేదీనే ఓ ట్వీట్ చేశారు. గ్రహ సంబంధిత సంక్లిష్ట రేఖాగణితం ఆధారంగా భూకంపం వచ్చే సమయాన్ని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. అయితే భూకంపాలను అంచనా వేసేందుకు కచ్చితమైన విధానమేదీ అందుబాట్లో లేదంటూ కొందరు వాదిస్తున్నారు. ఏదిఏమైనా భూకంపాలను పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు అవసరమైన పరిశోధనలకు పాలకపెద్దలు చేయూతనివ్వాలి. భారీగాప్రాణ,ఆస్తినష్టాలు కలిగించే ప్రకృతివిపత్తుల్లో తుఫాన్‌లు, కరవు– కాటకాలు కూడా ఉంటాయి. అయితే వీటిరాక గురించి ముందస్తుగా అంచనాలు వేయవచ్చు. అనూహ్యంగా, ఆకస్మికంగా వున్నట్టుండి విరుచుకుపడే భూకంపాల రాకను ఏమాత్రం పసిగట్టలేకపోవడం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలు భారీమూల్యాన్ని చెల్లిస్తున్నాయి. ముందస్తు సంసిద్ధతతోనే వాటి నష్టాలను కొంతవరకు తగ్గించవచ్చు. అందుకోసం భూ ప్రకంపనల తీరుతెన్నులు, స్వభావాన్ని పరిశీలించి పరిశోధనా కేంద్రాల వ్యవస్థ మరింతగా విస్తృతపరచాలి. భూమి అడుగుపొరల్లో నిరంతరం సంభవించే పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యావరణ హితకరమైన ప్రణాళికబద్ధమైన అభివృద్ధి, సహజ వనరులను క్రమపద్ధతితో, విచక్షణతో వినియోగించడం ద్వారా కొంత మేరకైనా ప్రకృతి విపత్తులకు అడ్డుకట్ట వేయవచ్చు.

మానవత్వమే మానవుని అసలైన మతం. దయగల హృదయమే భగవన్నిలయం.



స్వామి వివేకానంద

సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగని చోట, తగని మాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం.



ఎమర్సన్

## ప్రజావాక్కు



### అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలో అంకుర వ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరిలోస్టార్టప్ ఇండియా అనేపథకానికి కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది.అయితే ఈ అంకురాలు అనుకున్నస్థాయిలో విజయవంతం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టంచేస్తోంది.ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకువస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ,వ్యాపారవేత్తలుకృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలు అందించి ఎగరేసుకుపోవడం, సాంకేతికతకు సంబంధించి పరిజ్ఞానాలను అభివృద్ధిచేయకపోవడం ఇత్యాది కారణాలుఅంకురపరిశ్రమల విజయవంతంఅవకపోవడానికి ముఖ్య కారణాలు.అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకాశాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు.అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంతు సహకారం అందించడం ఎంతోఅవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇసుక ప్రకటనలెందుకు?

అందుబాటులో ఇసుకఅంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతి ఆదివారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం దగ్గర ముఖ్యమంత్రి పర్యటనలఖర్చుకే డబ్బు లేదంటున్నారు. కాన్వాయి వాహనాలకు కిరాయిలు ఇవ్వడం లేదు. ఏదో చిట్ ఫండ్ కంపెనీ వారిలా వారంవారం ఇసుక లభ్యతపై కోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చుపెట్టడం అవసరమా? ఇసుక ఏమైనా విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న బ్రహ్మపదార్థమా? ఉచితంగా లభ్యమయ్యే ఇసుకకు భారీగా ధర పెంచి, అందుబాటులో ఇసుక అని ప్రకటనలు ఇవ్వడంపై నవ్వాలా? ఏడ్వాలా? పాలకుల తీరు నవ్విపోదురుగాక, నాకేటి సిగ్గు అన్న చందంగా ఉంది.

-జి.భారతీదేవి, ఏలూరు

### రోడ్లను బాగు చేయాలి

ఈ మధ్యకాలంలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల్లో భయముంచుకొస్తోంది. రాష్ట్రం నలుమూలలా ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం రోడ్లపరిస్థితి మరీ దారుణంగా ఉండటం వల్లనే. వర్షాకాలం కురిసిన వర్షాలకు దాదాపు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. కంకర తేలి రోడ్లపై ప్రయాణించలేక జనం ఎన్నో అగచాట్లు పడుతున్నారు. వాహన ప్రమాదాలకు గురవుతున్నారు.

-పి. నరహరి, హైదరాబాద్

### అవినీతిపరుల అరాచకాలు

ఏ రంగంలో చూసినా ఆ నలుగురే కన్పిస్తారు. ఆ నలుగురే చక్రం తిప్పుతుంటారు. ఎందుకంటే అందులోని లాభనష్టాలు వారికి బాగా తెలుసు కాబట్టి. వీరు పదవిని వదులుకోవడానికి ఎంతమాత్రం ఇష్టపడరు. కొందరికి పదవి పిచ్చి అయితే, మరి కొందరికి డబ్బుపిచ్చి.సమాజంలో వారు చెప్పేదే వేదం. వారి మాటే శాశ్వతం. మేము నీతిమంతులం, మేము ఈ పదవిని వీడితే అవినీతిపరుల చేరతిలోకి పోతుంది' అని నీతులు చెబుతారు.వీరికి వత్తాసుపలికేవారు కళ్లున్నకబోదులు. నిస్వార్థంగా, నిజాయితీగాపనిచేసేవారు గొప్పలు చెప్పుకోరని తెలుసుకోవాలి. తమ సొంత ప్రయోజనాల కోసం పదవిని అడ్డుపెట్టుకొని తమ పబ్బంగడుపుకునే వీరికి తగిన గుణపాఠం నేర్పాలి. నీతిమంతులం అని చెప్పుకొనే వీరే అసలు సిసలైన అవినీతిపరులు. అధికారం,ఐశ్వర్యం శాశ్వతం కాదు. మనచుట్టూ ఉన్నవారికి ప్రేమనుపంచడం,వారి నుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమనితెలుసుకోవాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

### రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశం మనది. ప్రజాస్వామ్య వ్యవస్థకుమూలం ఓటుహక్కు. ఎన్నికల్లో ఓటింగ్‌శాతాన్నిపెంచేందుకు ఎన్నికలసంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభపరిణామం. ఇవి అందుబాటులోకి వస్తేప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది.విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలసవెళ్లిజీవిస్తున్నారు. వారుఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చులు భరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. 2019లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 30కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోలేదు.వలసదారులంతా ఉన్నచోటు నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలన్న ఉద్దేశంతో రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### ఇది ప్రజాస్వామ్యం

ఇటీవల కాలంలో కొన్నిరాష్ట్రప్రభుత్వాలు, ప్రతిపక్షాల గొంతులు నొక్కుతున్నాయి. ఇదిప్రజాస్వామ్యం.ప్రజాస్వామ్యబద్ధంగా పాదయాత్రలు,బహిరంగ సభలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసుకొనే హక్కు అన్ని రాజకీయ పార్టీలకు ఉంది. మీరు అధికారంలోకి రాకముందు ఈ పనులు చేసే కదా అధికారంలోకి వచ్చింది. మరిఇప్పుడు ఈనియంతలుగా వ్యవహరించడం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# డిజిటల్ మాధ్యమంతో పఠన సంస్కృతికి పెద్దపీట!

*ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో పరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతివారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్ద నైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసికట్టుగా కృషిచేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం.*



మల్లాడి శ్రీనగేష్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ప్రతిపాదనలు సామాన్యులకు ఆమోదయోగ్యంగా ఉందని, గిరిజన కుటుంబాలకు, వ్యవసాయాధారిత రంగాలకు పెద్దపీటవేశారని, మధ్యతరగతి స్థాయి ఉద్యోగులకు ఆదాయపు పన్ను భారంపై వెసులుబాటు ఒక ప్రముఖ నిర్ణయమని విభిన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. అయితే ప్రతి బడ్జెట్ ప్రతిపాదనల్లో తరగు–మెరుగు ఇవన్నీ సామాన్యమే. అయితే కొవిడ్ కష్ట కాలాన్ని పరిగణనలోకి తీసుకొని కొన్ని కేటాయింపులు చేయడం ద్వారా లోటు పాట్లను సరిదిద్దడం ప్రభుత్వానికి పెద్దసవాలే అయినప్పటికీ భారత భవిష్యత్తు దాని పరిణామక్రమం ముఖ్యంగా విద్య ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలకాంశాలపైనే ఆధారపడి ఉంటుందనేది బడ్జెట్ ప్రతిపాదనల్లో ప్రస్ఫుటమైంది. ఈ సంబంధిత రంగాలపై ప్రభుత్వ కేటాయింపులను మరింత సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సిన అవశ్యకత కూడా ఉంది. ముఖ్యంగా కొవిడ్ కారణంగా కుదేలు అయిన మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, తద్వారా ప్రత్యేకించి భారత పునర్నిర్మాణానికి పునాదులైన బాలల భవిష్యత్తు, పాఠశాలవిద్య దానికి కేటాయించిన నిధుల విషయాలు పరిశీలిస్తే గత బడ్జెట్ ప్రతిపాదనలకన్నా 8.2 శాతం అధికంగా అనగా 1.12 లక్షల కోట్ల రూపాయల విద్యారంగానికి కేటాయించడం ద్వారా పాఠశాల విద్యలో ఉన్న ప్రధాన సమస్యలు అనగా విద్యార్థుల్లో తగ్గిన విద్యా సామర్థ్యాలను పరిపుష్టి చేయడం, ఉపాధ్యాయులకు శిక్షణాసదుపాయం వంటి విషయాలు ప్రధానంగా భావించినట్లు తేటతెల్లమవుతుంది. ఈ సంవత్సరం విద్యారంగ బడ్జెట్ విషయాన్ని ప్రస్తావిస్తే విద్యార్థులు కోల్పోయిన సామర్థ్యాలను పునరుద్ధరించడానికి కావలసిన నైపుణ్యాలలో ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, కుదేలైన విద్యాస్థాయిలను కుదుటపరచడం బడ్జెట్ ప్రతిపాదనలో ప్రధాన అంశాలుగా చెప్పవచ్చు. అంతేకాక విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచడం కోసం పఠనా సంస్కృతిని పెంపొందించేలా నేషనల్ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు ద్వారా కోల్పోయిన విద్యాసామర్థ్యాలను పెంపొందించేలా కృషిచేయడం, గ్రామ పంచాయతీ స్థాయిలో లైబ్రరీల ఏర్పాటు ద్వారా పిల్లల్లో చదువుకునే ఆసక్తిని పెంపొందించడం, పాఠశాల పుస్తక విజ్ఞానానికి అదనంగా విద్యాసముపార్జనకు వెసులుబాటు, కిశోర బాలికల చదువు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేకించి 500 అస్పిరేషన్ బ్లాకులలో గిరిజన కుటుంబాల అభివృద్ధికి పి.వి.టి.జి అభివృద్ధి కమిషన్ ఏర్పాటు ద్వారా రాబోవు మూడు సంవత్సరాల్లో ప్రతి గిరిజన కుటుంబానికి కనీస వసతులను అనగా గృహ కల్పన, కనీస వసతులు, విద్య, ఆరోగ్యం విషయాలలో ప్రత్యేక దృష్టి తద్వారా సుస్థిరాభివృద్ధి ప్రణాళికా లక్ష్యాలను సాధించడం వంటి విషయాలను ప్రత్యేకించి బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనలు గిరిజన కుటుంబాల అభివృద్ధి, వారి ప్రగతికి ప్రత్యేకించి గిరిజన తెగకు చెందిన బాలలకు విద్యాఫలాలు అందించడానికి ఒక చక్కని అవకాశమని చెప్పవచ్చు. అయితే ఈ విషయాలను గ్రామీణ స్థాయి పరిస్థితు



లతో లేదా నూతన విద్యావిధాన ప్రణాళిక ప్రతిపాదనలతో, విద్యాహక్కు చట్టం ఏర్పరచిన నియమాల దృక్కోణంలో, దేశంలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పేద విద్యార్థుల నేపథ్యంలో లెక్కిస్తే కొన్ని ప్రత్యేక వ్యూహాలను రచించుకోవాల్సి ఉంది. ఎందుకనగా ఉపాధ్యాయుల– విద్యార్థుల నిష్పత్తి డిజిటల్ తరగతులకు సంసిద్ధంగా, వెసులుబాటు లేని గ్రామీణ ప్రాంత వెనుకబడిన విద్యార్థుల సమస్యలను విశ్లేషిస్తే ప్రభుత్వం ప్రతిపాదించిన డిజిటల్ లైబ్రరీల ద్వారా పఠనాసంస్కృతిని పెంపొందించడానికి, విద్యావ్యవస్థను తిరిగి నాణ్యతా పట్టాలపైకి తీసుకురావడానికి మరిన్ని నిధులు, కార్యక్రమాలు పొందుపరిస్తే ప్రస్తుత బడ్జెట్ ప్రతిపాదనకు మరింత పరిపుష్టి సంతరించేది. ఉదాహరణకు 38వేల ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉపాధ్యాయాల నియామకానికి ప్రతిపాదన చాలా ఆమోదయోగ్యం. కానీ దేశంలో ఇప్పటికే ఖాళీగా ఉన్న సుమారు 12,54,773 ఉపాధ్యాయుల భర్తీ గురించి యోచిస్తే మరింత బాగుండేది. విద్యాహక్కు చట్ట నియమాలకు ఊపిరి పోసినట్టు అయ్యేది. ఎందుకనగా యూడైస్ లెక్కల ప్రకారం పాఠశాలల్లో దేశవ్యాప్తంగా నమోదు శాతం చాలా పెరిగింది. యూడైస్ 2020–21 ప్రకారం 13,49,04560 మంది, 134,32,40480 మంది పిల్లలు, 2021–22 సంవత్సరంలో అదనంగా పిల్లలు పాఠశాలల్లో చేరినట్టు తెలుస్తోంది. దీనిప్రకారం పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో ఉండాలంటే ఉపాధ్యాయుల నియామకం అన్ని పాఠశాలల్లో తప్పనిసరి గనుక తగిన నిధులకల్పన తప్పనిసరి. దీనికితోడు నూతన విద్యావిధాన ప్రతిపాదనల అమలుకు,విద్యావ్యవస్థలో మూలస్తంభాలుగా ఉన్న జిల్లా, బ్లాకుస్థాయి వ్యవస్థలను బలోపేతం చేయడానికి మరిన్ని నిధులు అవసరం. ముఖ్యంగా అభ్యాసనకు దూరమైన విద్యార్థులు, బాలికలు, గ్రామీణ ప్రాంతవిద్యార్థులు అనగా డిజిటల్ పాఠశాలకు చేరువలో లేని వారి చదువు కొనసాగింపు వంటి దీర్ఘకాల విషయాలపై దృష్టి సారించడం అనివార్యం. అదనంగా చదువు సామాగ్రిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం, ఉపాధ్యాయులకు ఇప్పటికే నిష్టా కార్యక్రమం ద్వారా అందించిన శిక్షణలను మరలా తిరిగి నిర్వహించడం, నిపుణ్ భారత్ ద్వారా రూపొందించిన కార్యక్రమాలకు మరింత ప్రాచుర్యం, ప్రభావంతం చేయడం తప్పనిసరి. ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, తగిన వస్తు సామాగ్రిని పాఠశాలలకు అదనంగా అందించడం, సుమారు రెండు సంవత్సరాలు బడికిదూరమైన విద్యార్థుల తరగతి,వయసు వారీ విద్యానైపుణ్యాలను మెరుగుపరచడానికి కావలసిన ప్రత్యేక కార్యక్రమాల కల్పన, కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాల సాధనకు కావలసిన ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటు, పెరుగుతున్న పాఠశాల డిమాండ్లకు అనువైన ప్రణాళికలు,నిధులు సమకూర్చడం ప్రధామని కేంద్రప్రభుత్వం గుర్తించినప్పటికీ ఈ కార్యక్రమాల అమలుకు మూలాధారమైన సమగ్రశిక్షా అభియాన్ నిధులను కనీస రీతిలో కేటాయించలేకపోయింది. ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో పరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతి వారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్దనైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసి కట్టుగా కృషి చేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం. ●

# దేశ అభివృద్ధి మాటల్లోనేనా?

పూసాల సత్యనారాయణ

అభివృద్ధి పేరిట నవ నాగరికత ముసుగులో మనిషి తన గొయ్యి తానే తవ్వుకొంటున్నాడు. మతిస్థిమితం లేని వాడిలా కళ్లున్న కబోదిలా వింతగా ప్రవరిస్తున్నాడు. దాని ఫలితమే భూమి వేడెక్కి ఉత్తరాన హిమాలయాలు కరిగి కన్నీరు ధారలైపారుతున్నాయి. కాటేస్తున్న కాలుష్యానికి పంచభూతాలు వెంటి లేటర్‌పై మరణం అంచున కొట్టుమిట్లాడుతున్నాయి. పర్యాటకులు విచ్చలవిడిగా తిరుగుతూ కొండలలో కోనలలో ప్లాస్టిక్ వాడి పారేస్తున్నారు. సౌందర్యాన్ని కోల్పోతున్న ప్రకృతి కాలుష్య కోరల్లో చిక్కి విలవిల్లాడుతుంది. భూగర్భ పరిశోధన నిపుణులు హెచ్చరికలు చేసినా పాలకులు పెడచెవిన పెట్టి అభివృద్ధి మంత్రం జపిస్తూ పవర్ ప్లాంట్ కొరకు పర్వతాల్లో పేలుళ్ల డ్రిల్లింగ్ చేయడం, కొండలను తొలగించడం వలన, భారీ ప్రాజెక్టులు కట్టడాల కారణాల వలన ప్రకృతి అందాలకు మారుపేరు అయిన నేటి జోషిమఠ్ భూమి పొరల్లోకి కుంగిపోతుంది. ఇది ఆందోళన కలిగించే విషయం. ఇది చదువుకున్న మనుషులు చేసే పనేనా! ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. దీనికి మూల్యం చెల్లించుకోవాల్సింది అక్కడ నివసించే ప్రజలే మరి. రాజకీయాలతో సంబంధం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. అసలే ప్లాస్టిక్ వ్యర్థాలను జీర్ణించుకోలేక అవస్థలు పడుతున్న భూమి దానికి డ్రిల్లింగ్‌తో జల్లెడ చిల్లులు చేసి ఎక్కిఎక్కి ఏడిపించే వారిని నేరస్తులుగా పరి




గణించి జైలులో పెట్టినప్పుడే పుడమి తల్లి శాంతిస్తుంది. అన్ని జీవరాశులకు అన్నం పెట్టే అడవులను నిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నారు. బడాబాబులు చెరువులను, కుంటలను నాలాలను ఆక్రమించుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం దర్జాగా చేస్తున్నారు. అట్టివారికి అవినీతి మునిసిపాలిటీ అధికారులు కొండంత అండగా ఉన్నారు. ఇదేనా అభివృద్ధి అంటే. అక్రమ కట్టడాలతో భవనాలు కుప్పకూలి వలస కార్మికులు సజీవ దహం అవుతున్నారు. సారవంతమైన భూములను ఎడారి చేస్తున్నారు. మరో దిక్కు ప్లాస్టిక్ ఉత్పత్తి వాడకం కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. వాటిని నిషేధించితే కానీ కాలుష్యం కొలిక్కిరాదు. ప్రజాసంక్షేమానికి తిలోదకాలిచ్చారు. డబ్బున్నవారిదే రాజ్యం అయింది. ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి తిరిగి చెల్లించలేనంతగా వేలకోట్లు బ్యాంకుల నుండి అప్పులు తెచ్చి ఆర్థికసంక్షోభానికి పూలబాటలు వేస్తున్నారు. పన్నులు పెంచి సామాన్యుడి తలపై మోయలేనంత బరువు పెట్టి నడ్డివిరుస్తున్నారు. హైటెక్నాలజీ మనిషిని సోమరిగా తయారు చేస్తుంది. నూతన ఆవిష్కరణకు కొత్త ఊపిరిలు పోయాలి అనే ఆరాటం లేదు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో మాత్రమే దేశం అన్నికోణాల్లో అభివృద్ధి చెందుతుంది. కాని మూఢత్వంతో మాత్రం ముమ్మాటికి కాదు. మానవునిలో మార్పు రావాలి. మానవ వాదానికి ప్రాముఖ్యత ఇచ్చి మానవీయ విలువలను మంగళవాయిద్యాలతో ఆహ్వానించినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు పదికాలాలపాటు నిలిచిపోతాయి. ●

# ఓటర్లు మారితేనే నాయకులు మారుతారు!

డా. లచ్చయ్య గాండ్ల

మా పార్టీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌కు సముద్రాన్ని తెస్తానంటూ ఓ సినిమా డైలాగ్ తెలిసిందే! ఇది ఎలా సాధ్యమని ఒకరు ప్రశ్నిస్తే ఎన్నికల హామీలు ఎందరు నెరవేర్చారని ఎదురు ప్రశ్న! దర్జీ కొన్నసూది మట్టిలో పడిపోతే సూది దొరికితే కొబ్బరికాయ కొడుతానని దేముడికి మొక్కినా అది దొరక్కపోతే రెండు,మూడు కొబ్బరికాయల్ని కొడుతానంటూమొక్కుతుంటే కొబ్బరి కాయల పైసలతో పది సూదులు కొనుకోవచ్చుగా అని ఓ దానయ్య ప్రశ్నిస్తే అబ్బా సూదైతే దొరకని, కొబ్బరికాయల సంగతి తర్వాత ఆలోచిద్దాం అన్నాడట దర్జీ! మన ఏడుదశాబ్దాల స్వాతంత్ర్య ఎన్నికల దొంగాటకు ఇంతకన్నా మంచి ఉదాహరణ అవసరం లేదనుకుంటా! సాధారణ ఎన్నికలకు ఇంకా యేడాదికి పైగా సమయం ఉంది. ప్రజల మౌలిక అవసరాలు ఏంటి అనేది కాదు. రాజకీయ పార్టీలు వెదజల్లే తాయిలాలే అవసరాలుగా ఎదిగించిన ప్రజాస్వామ్యవ్యవస్థ మనది. జాతీయోద్యమ నేపథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్, కేవలం వలసవాదుల నుండి పాలక పగ్గాల్ని అందుకోవాలనే ఏకైక ఎజెండా తప్ప దేశ ముఖచిత్రాన్ని మార్చాలనే తపన ఏనాడూ చర్చకు రాలేదు. ఇలా ఆలోచించే అధినాయకుడు నాటి కాంగ్రెస్‌లో గాంధీ, నెహ్రూలతో సహా ఎవరికి లేకపోవడం గమనార్హం! నాడు బలంగా ఉన్న కమ్యూనిస్టులు, ఒక్క తెలంగాణలో తప్ప తుపాకీ ఎత్తింది లేదు. పిడికిళ్లు బిగించింది లేదు. చివరికి పోలీసుచర్య తర్వాత రెండుగా చీలిన కమ్యూనిస్టులు ఒకరు కాంగ్రెస్‌కు తోకగా మారితే, మరొకరు పార్లమెంటరీ రాజకీయాలు బహు పసందు అంటూ రాగమెత్తుకున్నారు. ఇప్పటికీ వీరి తంతు మారలేదు. ఇలా వలసవాద వ్యతిరేక ఉద్యమం, భూస్వామ్య జమీందారీ, జాతీయపెట్టుబడిదారీ వ్యతిరేక ఉద్యమంగా మార్చే సైద్ధాంతిక ఆలోచన ఏ ఒక్క రాజకీయ పార్టీకి, నాయకుడికి లేకపోగా, అటువైపుగా ఆలోచించడమే తప్పు అన్న భావన గాంధీ లాంటి నాయకుడికి ఉండడంతో జాతీయోద్యమం, ఇచ్చేవాడు, పుచ్చుకునేవాడు అనే ధోరణితో సాగడంతో, తిరుగుబాటు ఉద్యమాలు ఎక్కడికక్కడ అణచివేయబడ్డాయి. దీంతో ఒకప్పటి భూస్వామ్య జమీందారీ వర్గమే జాతీయ పెట్టుబడిదారీ వర్గంగా ఎదిగి చట్టసభల్లో పాగా వేసి అధికారాన్ని హస్తగతం చేసుకొని, తామే నిజమైన ప్రజాతంత్ర వాదులుగా చెలామణి అవుతున్నారు. అలా స్వతంత్రం, గణతంత్రం పేరున స్వల్ప సంఖ్యలో ఉన్న ఉన్నతవర్గాలే గత ఏడు దశాబ్దాలుగా ఈ దేశాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నారు. బడుగు, బలహీనవర్గాల ఉద్ధరణ పేరున రాజకీయం చేసుకుంటూ తిరిగి గణతంత్ర దేశంలో రాచరిక వ్యవస్థని మరింత బలోపేతం చేసుకుంటున్నారు. నాటి రాజులే నేటి నాయకులుగా రూపాంతరం చెందారు. రాచరిక కుటుంబాలు, రాజకీయ కుటుంబాలుగా మారి ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారు. వీరికితోడుగా కొత్తగా ఎదిగిన బూర్జువా వర్గం కూడా రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతవర్గాల శ్రేయస్సే అశేష ప్రజల శ్రేయస్సని ప్రజల్ని భ్రమింపచేస్తూ, ఎన్నికల జూదంలో వీరు పావులుగా మారి ప్రజల్ని ఓటుబ్యాంకుగా సమిదల్ని చేస్తున్నారు. దీన్ని గుర్తించలేని ప్రజానీకం ఓటును ఓ పవిత్రమైన హక్కుగా భావించి, నేరస్తుల్ని ప్రజావ్యతిరేకుల్ని తాకట్టుదారుల్ని చట్టసభలకు పంపిస్తూ తమ తలరాతింతేనంటూ రాజీపడుతున్నారు. తిన్నవాడు మరవడని, విశ్వాసమనే ఓటుతో తమకు ఎల్లకాలం రక్షకులుగా ఉంటారని, ఉండాలని ఉండడం తమ బాధ్యతని గుర్తు చేయడానికే ఈ ఉచితాలని గుర్తించని వైనం



ఓటరు దేవుల్లది. ఈ లోపాయికారీ విధానాన్ని, ఎన్నికల డొల్లతనాన్ని విడమర్చి చెప్పే పార్లమెంటరీ రాజకీయపార్టీలు ఒక్కటి లేకపోగా, ఉరితాళ్లను ఉచితంగా ఇస్తామని ఓ పార్టీ అంటే అబ్బే మీకెందుకా శ్రమ, మేమే ఉచితంగా ఉరి తీస్తామంటుంది మరో పార్టీ. ప్రజల శ్రమని, బలహీనతల్ని ఎన్నికలనే జూదంలో పణంగా పెట్టి శవాలపై పేలాలు చల్లుతూ, అందులో కలిపిన డబ్బులు ప్రజాసంక్షేమానికేనంటూ ఇదే సామాజికాభివృద్ధి అంటూ ప్రజల్ని నమ్మించడంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. మా కర్మ ఇంతేనంటు,బోటుకు రంధ్రం పడిందని తెలిసినా విధిలేక ప్రయాణించినట్లు రాజకీయ రొంపిలో ప్రజలు ఈదాల్సి వస్తుంది. ఓటు పవిత్రమని ప్రవచించే ఏరాజకీయ పార్టీ న్యాయబద్ధంగా, బాధ్యతతో ఓట్లను ఆశించని స్థితి. పార్టీని చూసి ఓటేస్తే గెలిచి పార్టీమారి, ఓటరుకే షాక్ ఇస్తారు. వ్యక్తిని చూద్దామంటే వ్యక్తుల మిథ్యా ప్రతిబింబమే గాని నిజప్రతిబింబంవెతికినా కానరాదు. ఇక అభ్యర్థుల నేరచరిత్ర ఏ స్థాయిలో ఉంటుందో అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ ఫోరమ్ ప్రతిసారీ పతాక శీర్షికన చూపుతూనే ఉంది. మరోవైపు ఓటర్లు మనీకీ, మద్యానికి అమ్ముడుపోతున్నారని, ఓటుకు ఇంత అంటూ రేటు అడుగుతున్నారని నర్మగర్భంగా కొంతమంది రాజకీయ నాయకుల ప్రత్యారోపణలు! ఓ సిద్ధాంతంతో లేదా రాజకీయ, సామాజిక దృక్పథంతో త్యాగధనుల బాటలో నడవాలనే ఆకాంక్షతో ప్రజాసేవ చేయాలనేది ఒకనాటి వ్యక్తిగత ఆలోచన. ఇప్పుడైతే కుటుంబాలకు కుటుంబాలే ప్రజాసేవ చేసి తరించాలని చూస్తున్నాయి. చెట్టుపేరు చెప్పి కాయలమ్మినట్టు, పార్టీ పేరు చెప్పి అధినాయకుడి పేరు చెప్పి, భర్త, తండ్రి, తాతల పేరు చెప్పి సెంటిమెంట్ అనే సుతిమెత్తని ఆయుధంతో ఓటరు మనసును జయించడమే నేటి అసలైన రాజకీయం. సహజంగా ప్రధాన శత్రువును ఓడించడానికి శత్రువుతోనైనా ఐక్య సంఘటన కట్టడం రాజకీయాల్లో సహజం! ఈ ఐక్యత వ్యవస్థీకృత మార్పునకు దోహదపడాలి. ఎమర్జెన్సీ తర్వాత మాత్రమే జయప్రకాష్ నాయకత్వంలో నాటి ఇందిరాకాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ఈ దేశ రాజకీయ పార్టీలు ఒక్క తాటిపైకివచ్చి విజయం సాధించాయి. కానీ ఓ సిద్ధాంతమంటూ లేకపోవడంతో అది అనేక చీలికలకు దారితీసింది. తర్వాత ప్రాంతీయంగా అనేక కొత్త పార్టీలు ఆవిర్భవించడం, అధికారంలోకి రావడం, తిరిగి కాలగర్భంలో కలవడం, లేదా సైద్ధాంతిక నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడడం జరుగుతున్నది. నిజానికి అవగాహనలో, ఆలోచనలో వెనుకంజలో ఉన్న దేశ ప్రజానీకం ఆవిర్భవించిన ప్రతీ రాజకీయ పార్టీకి అధికారాన్ని అప్పచెప్పారు. అప్పుచెప్పుతూనే ఉన్నారు. కానీ ఏ ఒక్క రాజకీయ పార్టీ, దేశ మౌలిక సమస్యల్ని పట్టించుకోకపోగా, ఆ దిశగా ఆలోచించని వైనం.నిజం చెప్పాలంటే జాతీయ పార్టీలతో పాటు, ప్రాంతీయ పార్టీలకు ఓ సామాజిక అవగాహన, రాజ్యాంగ స్ఫూర్తి ఆయా సమాజాల, వర్గాల సంస్కృతి, ఆర్థిక సామాజిక సంబంధాలు బొత్తిగా తెల్వవవు. తెలుసుకోవాలనే జిజ్ఞాస కూడా లేదు. రాజకీయమంటే అధికారం చెలాయించడమని, తండ్రి నుంచి కొడుకు, కూతురు, భర్త నుంచి భార్య రాజకీయాల్ని వారసత్వ ఆస్తిలా చేజిక్కించుకోవడమే. సిద్ధాంతాలు, దార్శనికతలేని రాజకీయ వ్యవస్థ, సామాజిక అసమానతలకు గల తారతమ్యాలను, కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయకుండా దోపిడీ, పెట్టుబడి వర్గాల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలని భావిస్తున్నది. బడుగు, బలహీనవర్గాల ఉత్పత్తిలో భాగస్వామ్యం అయ్యే అశేష ప్రజానిక ప్రయోజనాల్ని ఉచితాలనే భ్రమల్లో తేలియాడిస్తున్నది. తమ ఎజెండా ఏంటో చెప్పకుండా పాలకపక్షాన్ని గద్దె దించాలని ప్రతిపక్షాలు, ప్రతిపక్షాన్ని రూపుమాపాలని పాలకపక్షాలు ఉమ్మడిగా ప్రజల కళ్లకు గత ఏడు దశాబ్దాలు గంతలు కడుతూనే ఉన్నాయి. చీకట్లోనే ఇంద్రధనస్సులను ఆవిష్కరిస్తున్నాయి. మనం వాటిని చూస్తున్నట్లు భ్రమిస్తున్నాం. రాజకీయ కుటుంబాలలో పుట్టి, రాజకీయవేత్తలైతున్న మనలాంటి దేశంలో ఇంతకన్నా మెరుగైన పరిస్థితులు ఉంటాయా? మనం ఇంకా గంతలు కట్టుకోవడానికే అల వాటుపడ్డాం. ఇప్పుడన్నా గంతల్ని విప్పుకుందాం. లేదంటే శాశ్వతంగా చీకట్లోకి నెట్టబడుతాం. ●

# మరోసారి దుర్బుద్ధిని చాటుకున్న పాకిస్థాన్

## టర్కీ, సిరియాకు సాయం చేసే విమానాలను అనుమతించని వైనం

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** ఆర్థికంగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నా, పాకిస్థాన్ తాజాగా వ్యవహరించిన తీరుపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. టర్కీ, సిరియాకు సాయం చేసేందుకు మంగళవారం తెల్లవారుజామున టర్కీకి వెళ్తున్న భారత వైమానిక దళానికి చెందిన విమానాలను పాకిస్థాన్ తన గగనతలం నుంచి వెళ్లేందుకు పాక్ నిరాకరించింది. దీంతో పాక్‌పై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. సోమవారం తెల్లవారుజామున టర్కీ, సిరియాలో



7.9 తీవ్రతతో కూడిన భూకంపం వచ్చింది. ఈ తీవ్ర భూకంపంతో టర్కీ, సిరియా అతలాకుతలమయ్యాయి. భారీ ప్రాణ నష్టంతో పాటు తీవ్ర ఆస్తి నష్టం కూడా సంభవించింది. ఈ భూకంపం కారణంగా దాదాపు 4,800 మందికిపైగా మరణించినట్లు తెలిసింది. 20వేల మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చాలా మంది శిథిలాల కిందే ఉన్నట్లు సమాచారం. దీంతో ఐక్యరాజ్యసమితి టర్కీ, సిరియాలకు సాయం చేయాలని ప్రపంచదేశాలను కోరాయి. అప్పటికే టర్కీ, సిరియాకు సాయం చేయాలని నిర్ణయించిన భారత్ ఇండియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ఎఫ్) బృందాలు, ఆధునిక డ్రిల్లింగ్ పరికరాలు, మెడిక్స్, రెస్క్యూ డాగ్‌లతో టర్కీవెళ్లాయి. అదానా విమానాశ్రయంలో దిగాయి. అయితే పాకిస్థాన్ తన గగనతలాన్ని ఉపయోగించడానికి విమానానికి అనుమతి నిరాకరించినందుకు భారత బృందాలు మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చింది. మంగళవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్‌లోని హిండెన్ ఎయిర్‌బేస్ నుంచి బయలుదేరిన విమానం పాకిస్థాన్ మీద వెళ్లేందుకు అనుమతి అడిగారు. దానికి పాక్ నిరాకరించడంతో మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చిందని తెలిసింది. ఇప్పటికే టర్కీ చేరుకున్న భారత బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను రక్షించే పనిలో నిమగ్నమయ్యాయి. టర్కీకి చెందిన డిజాస్టర్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ శిథిలాల కింద చిక్కుకున్న ప్రజలను రక్షించడంలో ఇబ్బం దులను ఎదుర్కొంటోంది. సిరియాలో సిబ్బంది కొరత, సరైన పరికరాలు లేకపోవడంతో బాధితులను రక్షించేందుకు సమయం పడుతుంది. భారత్‌లోని టర్కీ రాయబార కార్యాలయం అందించిన సహాయానికి భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది టర్కీ. ఎన్‌డిఆర్ఎఫ్ ప్రత్యేక శోధన అండ్ రెస్క్యూ బృందాలు, శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌లతో పాటు భూకంప సహాయక సామగ్రి మొదటి బ్యాచ్ ఇప్పుడే టర్కీకి చేరుకుంది. మీ మద్దతు, సంఘీభావానికి భారత్‌కు ధన్యవాదాలు అని టర్కీ రాయబార కార్యాలయం ఒక ట్వీట్‌లో పేర్కొంది. అయితే భారత్‌ను ఇతర దేశాలకు సహాయం చేయకుండా పాక్ ఆపడం ఇది రెండోసారి. 2021లో ఆఫ్ఘానిస్తాన్‌ను తాలిబాన్లు స్వాధీనం చేసుకున్న సమయంలో ఆఫ్ఘానిస్తాన్ దెబ్బతిన్నది. ఆ దేశాన్ని ఆదుకోవడానికి భారత్ ఆఫ్ఘానిస్తాన్‌కు 50వేల మెట్రిక్ టన్నుల గోధుమలను పంపాలని భారత్ నిర్ణయించింది. ఇస్లామాబాద్ మీదుగా ఆఫ్ఘానిస్తాన్‌కు వస్తువులను వాఘా సరిహద్దు పాయింట్ నుంచి పాకిస్థాన్ ట్రక్కులలో రవాణా చేయాలని ప్రతిపాదించింది. కానీ దీనికి పాకిస్థాన్ ఒప్పుకోలేదు.

# గత ఇరవై యేళ్లలో 5 భారీ భూకంపాలు

**టర్కీ, ఫిబ్రవరి 7:** వరుస భూకంపాలతో టర్కీ అతలాకుతలం అవుతోంది. వందలాది బిల్డింగ్‌లు నేలమట్టమయ్యాయి. క్షణక్షణానికి మృతుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు 100 సార్లు భూకంపం సంభవించింది. టర్కీలో రిక్టర్ స్కేలుపై 5.6 పాయింట్ల తీవ్రతతో భూమి కంపించింది.



టర్కీతో పాటు సిరియాలో భూకంపం వల్ల చనిపోయిన వారి సంఖ్య 4,300లకు చేరింది. భవనాల శిథిలాల కింద ఇప్పటికీ వేలాది మంది చిక్కుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. గడయిన 20యేళ్లలో అత్యంత వినాశనం సృష్టించిన భూకంపాలలో ఇదొకటని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత 20యేళ్లలో భారీ వినాశనానికి కారణమైన టర్కీ, సిరియా సహా ఐదు భూకంపాల వివరాలు ఇలా ఉన్నాయి.

**2004లో సుమత్రా దీవులు:** ఇండోనేషియాలోని సుమత్రా దీవుల్లో 2004వ సంవత్సరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 9.2 తీవ్రతతో భూమి కంపించింది. దీంతో సుమత్రా దీవుల్లో కనీవినీ ఎరుగని విధ్వంసం నెలకొంది. ఈ దుర్ఘటనలో 2,30,000 మంది ప్రాణాలు కోల్పోయారు.

**2011లో జపాన్:** జపాన్‌లోని తొహకు ఏరియా 2011వ సంవత్సరంలో వణికిపోయింది. భూకంపం ధాటికి భారీ నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 9.1 పాయింట్లుగా నమోదైంది. ఈ విధ్వంసంలో 15,899 మంది చనిపోయినట్లు జపాన్ ప్రభుత్వం తెలిపింది.

**పాకిస్థాన్:** 2013వ సంవత్సరంలో వెస్ట్రన్ పాకిస్థాన్‌లో భారీ భూకంపం ఏర్పడింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం ధాటికి వేలాది ఇళ్లు నేలకూలాయి. పెద్ద సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు. మొత్తంగా 350 మంది చనిపోయినట్లు అధికారులు అంచనా వేశారు.

**నేపాల్‌లో:** 2015వ యేడాది నేపాల్‌లోని గోర్ఖా వాసులకు ఎంతో విషాదాన్ని మిగిల్చిన సంవత్సరంగా నిలిచింది. ఉన్నట్టుండి కాళ్లకింద భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. కళ్లముందే పెద్దపెద్ద భవనాలు నేలకూలుతుంటే భయంతో ఆర్తనాదాలు చేశారు. ఈ దుర్ఘటనలో మొత్తం 8,964 మంది ప్రాణాలు కోల్పోగా 21,952 మందికి గాయాలపాలయ్యారు. సుమారు 35 లక్షల మంది నిరాశ్రయులయ్యారని నేపాల్ ప్రభుత్వం వెల్లడించింది.

# అదానీ కోసం రూల్స్ మార్చేశారు

### ప్రధాని మోడీ వల్లే గౌతమ్ అదానీ కుబేరుడయ్యారు

### ముంబయి విమానాశ్రయం అప్పగించడానికి జివికెపై సిబిఐ, ఇడిలను ప్రయోగించారు

### లోక్‌సభలో నిప్పులు చెరిగిన రాహుల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రధాని మోడీతో సన్నిహిత సంబంధాల వల్లే గౌతమ్ అదానీ అతికొద్ది కాలంలోనే ప్రపంచ కుబేరుడిగా అవతరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. అదానీ కోసం ప్రభుత్వ నిబంధనలనే మార్చేశారని రాహుల్ దుయ్యబట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో రాహుల్‌గాంధీ మంగళవారం మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ అంశాన్ని ప్రధానంగా రాహుల్ ప్రస్తావించారు. విమానాశ్రయాల నిర్వహణలో పూర్వ అనుభవం లేనివారికి వాటి బాధ్యతలను అప్పగించకూడదని నిబంధనలున్నాయి. కానీ, ఆ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది. ఏకంగా దేశంలోని ఆరు విమానాశ్రయాలను అదానీకి కట్టబెట్టింది. అత్యంత లాభదాయక విమానాశ్రయాల్లో ఒకటైన ముంబయి ఎయిర్‌పోర్టును అదానీకి అప్పగించింది. అందుకోసం జివికె గ్రూప్‌పై సిబిఐ, ఇడిలను ప్రయోగించింద్ని అంటూ ప్రభుత్వంపై రాహుల్ విరుచుకుపడ్డారు. 2014లో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద, 2022నాటికి 140 బిలియన్ డాలర్లకు ఎలా పెరిగిందని యువత అడుగుతున్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా తమిళనాడు, కేరళ, హిమాచల్‌ప్రదేశ్. ఇలా పాదయాత్ర చేపట్టిన ప్రతి



చోటా.. అదానీ పేరు వినిపించింది. ఆయన అడుగు పెట్టిన ప్రతి వ్యాపారంలోనూ ఎలా సక్సెస్ అవుతున్నారంటూ ప్రజలు ఆశ్చర్యపోతున్నార్ను అని రాహుల్ అన్నారు. ప్రధాని మోడీ ఆస్ట్రేలియాకు వెళితే అదానీ గ్రూప్‌నకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బిలియన్ డాలర్ల రుణం ఇచ్చింది. ప్రధాని బంగ్లాదేశ్ వెళితే అక్కడి పవర్ డెవలప్‌మెంట్ బోర్డు అదానీకి 25 యేళ్ల కాంట్రాక్టు ఇచ్చింది. ఇదేం మ్యాజిక్ అని రాహుల్ ప్రశ్నించారు. శ్రీలంకలో అదానీకి విండ్ పవర్ ప్రాజెక్ట్ ఇవ్వాలని ప్రధాని మోడీ నుంచి అధ్యక్షుడు రాజపక్సపై ఒత్తిడి ఉన్నదని 2022లో శ్రీలంక విద్యుత్ బోర్డు చైర్మన్ ఆ దేశ పార్లమెంటరీ కమిటీకి సమాచారమిచ్చారని రాహుల్ ఆరోపించారు. ఇప్పటివరకు అదానీతో కలిసి ఎన్నిసార్లు విదేశాలకు వెళ్లారు. విదేశాల్లో ఎన్నిసార్లు అదానీని కలిశారు..? బిజెపికి గత 20 యేళ్లలో అదానీ ఎంతిచ్చారు..? అంటూ రాహుల్ ప్రశ్నించారు. అగ్నివీర్ స్కీంను రాహుల్ తప్పు పట్టారు. ఆర్మీని ఈ పథకం బలహీనపరుస్తుందని సీనియర్ సైనికాధికారులు ఆవేదన వ్యక్తం చేశారని రాహుల్ తెలిపారు. అగ్నివీర్ యోజన అనేది సైనికాధికారుల ఆలోచన కాదని, అది ఆర్ఎస్ఎస్, హోంమంత్రిత్వశాఖ ఆలోచన అని రాహుల్ అన్నారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తుండగా.. అధికారపక్ష సభ్యుల నుంచి పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దంటూ కేంద్రమంత్రి కిరణ్ రిజిజ్..రాహుల్‌కు సూచించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 89

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,543

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 89 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,543 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,027మంది కోలుకోగా 1771 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,212కి చేరగా, 79,88,713 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.

# 2001 గుజరాత్ భూకంపాన్ని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమైన ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. టర్కీ, సిరియాల్లో సోమవారం



సంభవించిన భూకంపాల్లో వేలాదిమంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధాని భావోద్వేగానికి గురయ్యారని వారు పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని ఆయన గుర్తు చేశారని బిజెపి ఎంపి మనోజ్ తివారీ తెలిపారు. సమావేశం వివరాలను మనోజ్‌తివారీ వెల్లడించారు. టర్కీ, సిరియాల్లో జరిగిన నష్టం గురించి తమకు ప్రధాని వివరించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారని పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపంలో దాదాపు 13వేలమంది చనిపోయిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ విషాదానుభవం టర్కీ ప్రజల కష్టాలను అర్థం చేసుకునేలా చేసిందన్నారు. పలు దేశాలు భూకంపం వల్ల బాధలు పడుతున్న ఆ రెండు దేశాలకు సహాయమందిస్తున్నాయి. భారత్ నుంచి ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలతోపాటు మందులు, డాగ్‌స్క్వాడ్స్, ఇతర సామగ్రిని ఆ దేశాలకు పంపించారు.

# న్యాయమూర్తిగా ఎల్సీవీ గౌరి నియామకం సరైందే: పిటిషన్ కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** మహిళా న్యాయవాది లక్ష్మణ చంద్ర విక్టోరియా గౌరీని మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. సరైన కారణాలు లేకుండా వేసిన ఈ పిటిషన్‌ను తాము అంగీకరించబోమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్ గవాయ్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే, మంగళవారం ఉదయం మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా గౌరీ ప్రమాణస్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టుకు చెందిన మదురై ధర్మాసనం విచారించే కేసుల్లో న్యాయవాది గౌరీ కేంద్రం తరపున వాదించారు. ఆమెకు బిజెపితో రాజకీయ సంబంధాలున్నాయనే విమర్శలతో పాటు క్రిస్టియన్లు, ముస్లింల గురించి విద్వేష ప్రసంగాలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆమెను మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సోమవారం ఆమె నియామకానికి కేంద్రం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం అసాధారణ రీతిలో ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేసి అత్యవసర విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌లో లేవనెత్తిన అంశం గౌరీ అర్హతలకు సంబంధించినది కాదు. ఆమె అనుకూలమైన వ్యక్తి కాదా అన్నదాని గురించి. ఈ రెండింటి మధ్య తేడా ఉంది. అర్హతలను సవాల్ చేయొచ్చు. కానీ అనుకూలతల విషయానికొస్తే కోర్టు అందులో జోక్యం చేసుకోదు. ఇక ఆమె రాజకీయ సంబంధాల విషయానికి వస్తే, అవన్నీ పరిశీలించిన తర్వాతే కొలీజియం ఆమె పేరును సిఫార్సు చేసింది. అంతేకాకుండా ప్రస్తుతం ఆమెను అదనపు న్యాయమూర్తిగానే నియమించారు. ఈ పదవీకాలం పూర్తయిన తర్వాత ఆమెను శాశ్వత న్యాయమూర్తిగా సిఫార్సు చేసే సమయంలో కొలీజియం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవచ్చు. అదనపు న్యాయమూర్తుల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే వారిని శాశ్వత జడ్జీలుగా నియమించని సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి' అని ధర్మాసనం వెల్లడించింది. ఆమె జడ్జీగా ప్రమాణస్వీకారం చేయకుండా తాము ఆదేశాలు జారీచేయలేమని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది.

# కనిపించకుండా పోయిన కిమ్



**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 7:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ దాదాపు నెల రోజుల నుంచి బాహ్య ప్రపంచానికి కనిపించడం లేదు. ఈ వారం ఆ దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో కొరియన్ పీపుల్స్ ఆర్మీ 75వ వార్షికోత్సవ పరేడ్ జరగనుంది. ఈ సమయంలో దేశాధినేత సుదీర్ఘకాలం పాటు కనిపించకపోవడం అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఆయన ఆరోగ్యం బాగోలేదని ప్రచారం జరుగుతోంది. 2014 తర్వాత కిల్ దాదాపు 40 రోజుల పాటు అదృశ్యం కావడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆదివారం జరిగిన పొలిట్ బ్యూరో సమావేశానికి కూడా ఆయన హాజరుకాలేదు. ప్యాంగ్యాంగ్‌లో ఉత్తరకొరియా సైన్యం సైనిక కవాతుకు ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఆ సైన్యం ఏర్పడి 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆ దేశం సొంతంగా తయారు చేసిన క్షిపణులు, అణ్వాయుధాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించే అవకాశాలున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఉత్తరకొరియా సాధన చేస్తున్న దృశ్యాలను వాణిజ్య ఉపగ్రహాలు గుర్తించాయి. సోమవారం జరిగిన మిలటరీ కమిషన్ సమావేశానికి మాత్రం కిమ్ అధ్యక్షత వహించినట్లు పేర్కొన్నారు. కానీ ఎలాంటి ఫోటోలను విడుదల చేయలేదు. కీలక రాజకీయ సైనిక అంశాలపై ఆయన చర్చించినట్లు వెల్లడించింది. యుద్ధ సన్నద్ధతను మరింత పెంచుకోవాలని ఆయన పేర్కొన్నట్లు కొరియన్ పీపుల్స్ ఆర్మీ పేర్కొంది. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ దక్షిణ కొరియా సందర్శించడాన్ని ఉత్తరకొరియా తప్పుబట్టింది.

# నాకు ఉద్దేశపూర్వకంగానే పాస్‌పోర్టు తిరస్కరిస్తున్నారు!



### జమ్మూకాశ్మీర్ మాజీ సిఎం కూతురు ఇల్తిజాముఫ్తీ ఆరోపణ

**శ్రీనగర్, ఫిబ్రవరి 7:** తన పోలీస్ ధ్రువీకరణపై ఆరు నెలలకుపైగా సిఐడి ఆర్.ఆర్ స్వాయిన్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ఎడిజిపి) ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదని పిడిపి అధ్యక్షురాలు మెహ బూబా ముఫ్తీ కూతురు ఇల్తిజా ముఫ్తీ ఆరోపణలు చేశారు. అలాగే తన పాస్‌పోర్టును ఉద్దేశపూర్వకం గానే తిరస్కరిస్తున్నారని ఆమె అన్నారు. ఈ మేరకు గత నెల 9న ఎడిజిపికి ఆమె లేఖ రాశారు. విదేశీ ప్రయాణం చేసే హక్కు అనేది తన ప్రాథమిక హక్కు అని, ప్రతివాది, విచారణ ఏజెన్సీలు సుదీర్ఘకాలంగా విచారణ నిర్వహిస్తూ తనను నిరేత్వుకంగా నిర్బంధించడం తగదని ఆ లేఖలో ఆమె పేర్కొన్నారు. తన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని, దాంతో తాను ఎంతో మనోవేదన చెందుతున్నాననే విషయాన్ని లేఖ ద్వారా మీకు విన్నవిస్తున్నానని ఇల్తిజాముఫ్తీ అన్నారు. తానెప్పుడూ చట్టాన్ని ఉల్లంఘించలేదని, చట్టానికి, న్యాయానికి కట్టుబడిన ఓ పౌరురాలినని ఈ దృష్టికి తెస్తున్నానని అన్నారు. అయితే ఇల్తిజాముఫ్తీ పాస్‌పోర్టు గడువు గత యేడాదిలోనే ముగిసిపోగా, పాస్‌పోర్టు రెన్యువల్ కోసం గత యేడాది జూన్ 8వ తేదీన ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయితే తనకు ఇంతవరకు కొత్త పాస్‌పోర్టు అందలేదని, దాంతో తాను తీవ్ర అసంతృప్తికి లోనయ్యాయని, తన దరఖాస్తు తాజా పరిస్థితిని ఆన్‌లైన్‌లో వెతకగా, అది ఇంకా పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసింది. బద్గామ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో వ్యక్తిగత పోలీసు ధ్రువీకరణ జరగాల్సి ఉందని తేలిందని, దాంతో తాను తీవ్ర నిరాశకు గురయ్యాయని ఎడిజిపి కార్యాలయానికి రాసిన లేఖలో ఇల్తిజాముఫ్తీ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, తన తల్లి అయిన మెహబూబాముఫ్తీని 2019 పోలీసులు అరెస్టు చేసిన నిర్బంధంలో ఉంచినప్పుడు ఆ సందర్భంగా ఇల్తిజాముఫ్తీ వెలుగులోకి వచ్చారు. ఇకపోతే.. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబాముఫ్తీ సహా కుటుంబసభ్యులందరి పాసుపోర్టులను తిరస్కరించారు. దాంతో మాజీ సిఎం తల్లి గుల్షన్ నాజిర్ గత యేడాది వెళ్లాల్సిన మక్కా ప్రయాణం కూడా పాస్‌పోర్టు తిరస్కరణ కారణంగా నిలిచిపోయింది.

కాగా, ఈ విషయమై స్పందించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు నాజిర్‌కు కొత్తగా పాస్‌పోర్టు జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని గత నెల లో పాస్‌పోర్టు ఆఫీసర్‌ను ఆదేశించింది.

# బెంగళూరులో అదుపు తప్పి పలు వాహనాలను ఢీకొట్టిన కారు

### ఇద్దరు మృతి.. వాహనంపై బిజెపి ఎమ్మెల్యే స్టిక్కర్

**బెంగళూర్, ఫిబ్రవరి 7:** బెంగళూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు గాయపడ్డారు. రద్దీగా ఉండే రహదారిలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. ఎస్‌యువి వాహనం అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి కారణమైన వాహనంపై బిజెపి ఎంఎల్ఏ హర్తాల్ హాలప్పకు



సంబంధించిన స్టిక్కర్ ఉంది. అయితే, ప్రమాద సమయంలో ఎంఎల్ఏ అందులో లేరు. వాహనం కూడా ఆయనది కాదు. ఆయన కుమార్తె సుస్మితా హాలప్ప మామ రాముసురేశ్ పేరుతో ఆ వాహనం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కిమ్స్ ఆస్పత్రిలో పని చేసే సుస్మితను తీసుకొచ్చేందుకు వాహనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ మోహన్(48)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రమాద సమయంలో డ్రైవర్ తాగినట్లు ఏమీలేదని పోలీసులు తెలిపారు. వాహనాన్ని అదుపు చేసే క్రమంలో బ్రేకులు వేయకుండా యాక్సలేటర్‌ను తాకడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అదుపు తప్పిన కారు పలు వాహనాలను ఢీకొట్టింది.

# యుపిలో మరో ఘోరం ఓ వ్యక్తిని 10 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన కారు

**మథుర, ఫిబ్రవరి 7:** ఇటీవల ఢిల్లీలో ఓ యువతిని కారు దాదాపు 20 కిలోమీటర్లు లాక్కెళ్లిన ఘటనలాంటిదే తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ జరిగింది. కారు కింద చిక్కుకుపోయిన వ్యక్తిని 10 కిలోమీటర్లమేర ఈడ్చుకెళ్లారు. మథురలో యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ కేసులో వాహనం నడిపిన ఢిల్లీవాసి వీరేంద్రసింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, కారు కింద ఉన్న వ్యక్తి వేరే ప్రమాదంలో చనిపోయాడని, పొరపాటున తన వాహనం కింద చిక్కుకున్నాడని నిందితుడు అంటున్నాడు. వీరేంద్రసింగ్ మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై ఆగ్రా నుంచి నోయిడాకు వెళ్తుండగా..మథుర సమీపంలోని టోల్‌గేట్ వద్ద అతని కారు కింద ఓ వ్యక్తి మృత దేహం ఇరుక్కుపోయి ఉన్నట్లు అక్కడి సిబ్బంది గుర్తించారు. అప్పటికే మృతదేహం ఛిద్రమైంది. దట్టమైన పొగమంచు వల్ల దారి సరిగ్గా కనబడలేదని, ఈ క్రమంలోనే వేరే వాహనం కింద పడి చనిపోయిన వ్యక్తి తన కారు కింద చిక్కుకుపోయాడని నిందితుడు పోలీసులకు తెలిపాడు. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపనున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు సిసి కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# సెస్సులు,సర్ ఛార్జీలలో రాష్ట్రాలకు వాటా లేదు

### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** కేంద్రం వసూలు చేసే సెస్సులు,పన్నులపై విధించే సర్ ఛార్జీలు, ఇతర సుంకాలలో రాష్ట్రాలకు వాటా ఉండదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్ఆర్‌సిపి ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. సెస్సులు,సర్ ఛార్జీలు, ఇతర సుంకాల పేరుతో వసూలు చేసే మొత్తాలను కేంద్ర ప్రభుత్వమే వినియోగిస్తుందని ఆమె తెలిపారు. 2014..15 నుంచి 2021..22 వరకు సెస్సుల రూపంలో కేంద్రం వసూలు చేసిన మొత్తాలను ఆమె పేర్కొన్నారు. 2014..15లో సెస్సుల కింద కేంద్రం వసూలు చేసిన మొత్తం రూ.82,914 కోట్లు కాగా, 2021..22 ఆర్థిక సంవత్సరంలో సెస్సుల కింద వసూలైన మొత్తం 3 లక్షల 52 వేల 728 కోట్లు అని ఆమె తెలిపారు. కేంద్రం వసూలు చేసే పన్నుల్లో రాష్ట్రాల వాటాల గురించి అడిగిన మరో ప్రశ్నకు కూడా ఆమె సమాధానమిచ్చారు. 15వ ఆర్థిక సంఘం సిఫారసుమేరకు కేంద్ర పన్నుల్లో 41 శాతం రాష్ట్రాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. 2020..21 నుంచి 2025..26 వరకు రాష్ట్రాలకు పన్నుల వాటా విషయంలో 15వ ఆర్థిక సంఘం చేసిన సూచనలను ఆమె వివరించారు. రాష్ట్ర జనాభాకు 15 శాతం, భౌగోళిక విస్తీర్ణానికి 15 శాతం, అటవీ, పర్యావరణానికి 10 శాతం, ఆదాయ వనరులకు 45 శాతం చొప్పున వెయిటేజీ ఇవ్వాలని ఆర్థిక సంఘం ప్రతిపాదించిందని ఆర్థికమంత్రి తెలిపారు. ఈ ప్రాతిపదికన పన్నుల పంపిణీలో బీహార్‌కు 10 శాతం, ఉత్తర్‌ప్రదేశ్‌కు 17 శాతం, మధ్యప్రదేశ్‌కు 7 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 4 శాతం దక్కనున్నాయి.

# టర్కీ భూకంపం శిథిలాల కింద సజీవంగా స్టార్ ఫుట్‌బాలర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భూకంపం ప్రపంచాన్ని ఉలిక్కపడేలా చేసింది. పావుగంట వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో వేలాది మంది శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు వదిలారు. తాజా సమాచారం ప్రకారం 4800కు పైగా మృతదేహాలను శిథిలాల నుంచి రెస్క్యూ టీంలు వెలికి తీశాయి. వందల సంఖ్యలో భారీ బిల్డింగ్‌లు కూలిపోవడం, అర్ధరాత్రి కావడంతో గాఢనిద్రలో ఉండడంతో ప్రజలు బయటకు పరుగులు తీసేందుకు కూడా వీల్లేకుండా పోయింది. వేలాది మంది ఇంకా శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. టర్కీ, సిరియాలో ఎంతెంత మంది మరణించారనే సమాచారంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఘనా స్టార్ ఫుట్‌బాల్ క్రిస్టియన్ అట్సు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం అతను టర్కిష్ సూపర్ క్లబ్ హాట్సే పోర్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. భూకంపం సంభవించిన సమయంలో క్రిస్టియన్ అట్సు సదరన్ ప్రావిన్స్ ఆఫ్ హాటే ప్రాంతంలో శిథిలాల కింద చిక్కుకున్నాడు. అయితే దేవుని దయవల్ల అతనికి ఏం జరగలేదు. రెస్క్యూ టీం వచ్చి అట్సూను శిథిలాల నుంచి బయటికి తీసి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం బాగానే ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఘనాకు చెందిన రేడియో కమ్యూనికేషన్ స్టేషన్ మార్నింగ్ బులెటిన్‌లో వెల్లడించింది.



మీకొక గుడ్‌న్యూస్. మాకు అందిన సమాచారం ప్రకారం ఘనా స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ ప్రాణాలతో బయటపడ్డాడు. భూకంపం సంభవించిన టర్కీలోని సదరన్ ప్రావిన్స్ ఆఫ్ హాటేలో అతను ఉంటున్న బిల్డింగ్ కూలింది. దీంతో శిథిలాల కింద చిక్కుకున్నాడు. రెస్క్యూ సిబ్బంది అతన్ని రక్షించారు. అంటూ పోస్ట్ చేసింది. ఇక అట్సు చెల్సియా ఫుట్‌బాల్ క్లబ్‌కు కూడా గతంలో ప్రాతినిథ్యం వహించాడు. న్యూక్యాసిల్‌కు అయిదేళ్లపాటు ఆడిన క్రిస్టియన్ అట్సు 2021లో సౌదీ అరేబియా క్లబ్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఇటీవలే టర్కిష్ ఫుట్‌బాల్ క్లబ్‌కు మారాడు. ఇక ఘనా తరఫున 65 మ్యాచ్‌లాడిన అట్సూ 9 గోల్స్ చేశాడు.

# గడప గడపకూ వెళ్లండి : బిజెపి ఎంపిలకు ప్రధాని మోడీ సలహా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల వాతావరణ వచ్చేస్తోంది. ముఖ్యంగా రాష్ట్రాలతో పాటు కేంద్రంలోనూ ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు ప్రభుత్వాలు, అధికారంలో ఉన్న పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ఇదే క్రమంలో ఎపిలో వైసిపి వంటి పార్టీలు గడప గడపకూ ప్రభుత్వం వంటి కార్యక్రమాలు చేపడుతుండగా, ఇప్పుడు జాతీయస్థాయిలో ప్రధాని మోడీ బిజెపి ఎంపీలకు దాదాపు ఇలాంటి పిలుపే ఇచ్చారు. మంగళవారం బిజెపి ఎంపీలతో నిర్వహించిన భేటీలో ప్రధాని మోడీ వారికి కీలక సూచనలుచేశారు. వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు బిజెపి ఎంపీలు జనంలోకి విస్తృతంగా వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. ఓటర్లకు బిజెపి ఎంపీలు చేరువకాగలిగితే ప్రజా వ్యతిరేకత అనేదే ఉండదని మోడీ వారికి స్పష్టం చేశారు. ఇందుకోసం తక్షణం ఎంపీలు తమ నియోజకవర్గాలకు వెళ్లి జనంతో మమేకం కావాలన్నారు. తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రసంగం తర్వాత ఎంపీలతో పార్లమెంటరీ పార్టీ భేటీలో మాట్లాడిన ప్రధాని మోడీ ఇది ఎన్నికల బడ్జెట్ అని చెప్పే ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఓటర్లను చేరువకావడం వల్ల లభించే ప్రయోజనాలపై ఎంపీలకు పలుమార్లు మోడీ దిశానిర్దేశం చేస్తూనే ఉన్నారు. కేవలం 400 రోజులు మాత్రమే ఉందని, ఈ సమయంలో ప్రజా సేవలు మెరుగుపర్చడంతో పాటు వారికి అన్ని విధాలా చేరువ కావాలని మోడీ కోరారు. సమాజంలో ప్రతీ వర్గానికి చేరువ కావాలని మోడీ సూచిస్తున్నారు.

# బోయల చరిత్రను తిరగరాయండి



## - వాల్మీకులను ఎస్టీల్లో చేర్చండి
## - అందరి చూపు మోడీ వైపే
## ఎంపి రంగయ్య

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో:** వాల్మీకుల చరిత్రను తిరిగరాసే విధంగా బోయలను ఎస్టీలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఇందుకు ప్రధాని మోదీ హోం మంత్రి అమిత్‌షా చొరవ చూపాలని వైసీపీ నేత అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎంపి రంగయ్య లోక్ సభలో మాట్లాడుతూ.. కర్ణాటకలో బోయలను ఎస్టీలుగా మార్చారని అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్ణాటకలో బోయలను ఎస్టీల్లోకి మార్చారని, ఆయా ఎస్టీల కుటుంబాలతో ఆంధ్రలోని ముఖ్యంగా అనంతపురం, కర్నూలుకు చెందిన వారు వివాహాలు చేసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో శ్రీరాముడికి గుడికట్టించి ఒక సమస్య పరిష్కరించారన్నారు. రాముడిని దేవుడిగా వ్యాప్తి చెందేందుకు వాల్మీకి మహర్షి రామాయణం రచించారన్నారు. అలాంటి వాల్మీకులు 150 సంవత్సరాలుగా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనాగరికంగా ఆటవిక జాతుల్లా ఉన్నారన్నారు. నేరాలు చేసే వారు, చేస్తున్న వారు వాల్మీకులే ఎక్కువగా ఉంటున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయన్నారు. లాకప్‌డెత్ కేసులు, కోర్టులో శిక్షపడిన కేసులు తదితర వాటిని పరిశీలిస్తే.. వాల్మీకులే ఎక్కువ ఉంటున్నారన్నారు. ఈ పరిస్థితి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా ఉందన్నారు. బ్రిటీష్ కాలంలోకానీ, పాలేగాళ్ల కాలంలోగానీ నక్సలైట్లలోనూ, ఫ్యాక్షనిజంలోనూ వాల్మీకులే అటు ఇటు నష్టపోతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం వాల్మీకుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు వాల్మీకులను ఎస్టీలుగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. గిరిజనులకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా బోయలను ఎస్టీలుగా మార్చాలని, ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. భారతదేశం అభివృద్ధి పతంలో పయనిస్తోందని అందుకు ప్రపంచ దేశాలన్నీ ప్రధాని మోదీ వైపే చూస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో వాల్మీకులను ఎస్టీలుగా చేర్చే సమస్య పరిష్కారం కోసం ప్రజలు మోదీవైపు చూస్తున్నారని ఎంపి రంగయ్య విజ్ఞప్తి చేశారు.

# విద్యలో ప్రపంచంతో పోటీ పడుతున్నాం : మంత్రి బొత్స



ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో కొత్త భవనాలను ప్రారంభిస్తున్న ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:** మన పిల్లలు ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునే విధంగా తీర్చిదిద్దేందుకు విద్యా వ్యవస్థను రూపకల్పన చేస్తున్నామని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ క్యాంపస్‌లో నూతనంగా నిర్మించిన బి.ఫార్మసీ, మహిళల వసతి గృహం భవన సముదాయాలను మంగళవారం స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి విద్య,వైద్యం,వ్యవసాయం ప్రాధాన్యత అంశాలని మంత్రి బొత్స పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతీ జిల్లాకు ఒక యూనివర్శిటీ నెలకొల్పి ఉన్నత విద్యకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇచ్చారన్నారు. నేడు ఆయన తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి పాఠశాల స్థాయి నుంచి విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. మూడవ తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ధనికులు, పేదలు అనే తేడా లేకుండా వైకాపా ప్రభుత్వం అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పిస్తుందన్నారు. జాతీయ విద్యా విధానాన్ని అవలంబిస్తూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిన దేశంలోనే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మంత్రి బొత్స తెలియజేసారు. చదువు పూర్తి చేసుకుని క్యాంపస్ నుంచి బయటకు వెళ్లగానే ఉద్యోగం వచ్చేలా జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ఉన్నత విద్యలో ప్రవేశపెట్టామన్నారు. మన పిల్లలు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా వ్యవస్థ రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు కేటాయించిందన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. తాడేపల్లిగూడెం క్యాంపస్‌ను ప్రత్యేకంగా ఒక యూనివర్శిటీగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిద్దామని ప్రకటించారు. స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరిన విధంగా ఇక్కడ ఎం.సి.ఎ., ఎం.ఎస్.సి. డేటా సైన్స్ అండ్ బిజినెస్ అనలటిక్స్, ఎం.ఫార్మసీ కోర్సులను నూతనంగా ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ క్యాంపస్‌లో ఆట స్థలం అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని వైస్ ఛాన్సలర్‌కు సూచించారు. తాడేపల్లిగూడెంలో మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు అంశాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. ఇంకా ఈ సభలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, వైస్ చాన్సలర్ ప్రసాదరాజు లు మాట్లాడారు. రిజిస్ట్రార్ అశోక్, ప్రిన్సిపాల్ రమేష్, జాయింట్ కలెక్టర్ జె.వి.మురళి, జిల్లా ఎస్.పి. రవిప్రకాష్ లు వేదికనలంకరించారు. ఉన్నత విద్యా శాఖ అధికారులు, యూనివర్శిటీ అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రులను, జె.సి, ఎస్.పి.లను వైస్ ఛాన్సలర్ సత్కరించగా, వైస్ ఛాన్సలర్‌ను మంత్రులు చేతులు మీదుగా సత్కరించారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.50 కోట్లు
### రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ పరిపాలన అధికారి రఘురామశర్మ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** బ్రాహ్మణ సంక్షమ పరిషత్తు పథకాల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.232 కోట్లు కేటాయించిందని బ్రాహ్మణ పరిషత్ పరిపాలన అధికారి రఘురామశర్మ అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ వివిధ సంక్షేమ పథకాల కింద 7091 మంది లబ్ధిదా రులను గుర్తించి వారికి రూ.211 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.

## తిరుపతి-గుంతకల్లు పాసింజర్ రైలు వేళల మార్పు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07565 ప్రత్యేక పాసింజర్ రైలు వేళలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మార్చాలని పేర్కొంటూ తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని ఈ రైలు వేళలను ఈ నెల 21 నుంచి సవరిస్తూ రైల్వే జోనల్ నిర్వహణ విభాగం సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07656 ప్రత్యేక పాసింజర్ రైలు ఈ నెల 21 నుంచి ప్రతి రోజూ 8:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి తిరుపతి పడమర 08:14/15, చంద్రగిరి 8:25/26, కోటల 08:30/31, పానపాకం 8:43/44, పాకాల 08:53/55, దామళచెరువు 9:04/05, మంగళంపేట 9:11/12, పులిచెర్ల 9:24/25, పీలేరు 9:34/35, కలికిరి 9:48/49, వాయల్పాడు 10:01/02, మదనపల్లె 10:14/15, కురబలకోట 10:23/24, మొలకల చెరువు 10:43/44, తనకల్లు 10:53/54, నల్లచెరువు ఈస్ట్ 10:59/11:00, నల్లచెరువు 11:05/06, కదిరి 11:26/27, కాలసముద్రం 11:40/41, మలకవేముల 11:47/48, ముదిగుబ్బ 11:55/56, చెన్నేకొత్తపల్లి 12:19/20, ధర్మవరం మధ్యాహ్నాం 01:18/20, చిగిచెర్ల 01:33/34, జంగాలపల్లి 1:42/43, ప్రసన్నాయనపల్లి 1:51/52, అనంతపురం 01:58/02:00, తాటిచెర్ల 2:07/08, గార్లదిన్నె 02:16/17, కల్లూరు 02:27/28, ఖాదర్‌పేట 02:37/38, ఇమాంపురం 02:42/43, వెంకటంపల్లె 02:49/50, గూళ్యపాళెం 02:59/3:00, హనుమాన్ స్టేషన్ 03:06/07, గుంతకల్లుకు సాయంత్రం 5:00 గంటలకు చేరుకుంటుంది.



స్విమ్మర్ యన్నాకుల ఉషారాణి రాంబాబులను అభినందిస్తూ సన్మానిస్తున్న వాసవి వనితా క్లబ్, వాసవి నందనవనం క్లబ్ ప్రతినిధులు

## జాతీయస్థాయి ఈత పోటీల్లో మూడు పతకాలు సాధించిన ఉషారాణి రాంబాబు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్ స్ అసోసియేషన్ స్విమ్మర్ యన్నాకుల ఉషారాణిరాంబాబు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5వ మాష్టర్స్ ప్రీమియర్ లీగ్ ఈతల పోటీల్లో రెండు స్వర్ణం, ఒక రజిత పతకాలను సాధించటంపట్ల అభినందిస్తూ వాసవి వనితా క్లబ్, వాసవి నందనవనం క్లబ్ ప్రతినిధులు మంగళవారం జగ్గయ్యపేటలో ఘనంగా సన్మానించారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మిలను సభ్యులు అభినందించారు. గృహిణిగా కర్తవ్యాలను నిర్వర్తిస్తూ, ఈత శిక్షణ పొందటంతోపాటు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మూడు విభాగాల్లో రెండు స్వర్ణం పతకాలు, ఒక రజిత పతకం సాధించటం ప్రశంశనీయమని కీర్తిస్తూ ఉషారాణి, రాంబాబు దంపతులను పూలమాలలు, శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నోముల స్వప్న, క్లబ్స్ ప్రతినిధులు అలేఖ్య, నాగార్జున, రాయపూడి కోటేశ్వరి, కురివెళ్ళ నాగమణి, టి లక్ష్మి, చిట్టూరి ప్రమీల, మధు భారతి, రాయపూడి మాధవి, తుమ్మలపొడి సుష్మ, అరుణకుమారి, చెక్కా లక్ష్మీ ప్రియాంక, శ్వేతలు పాల్గొన్నారు.

## రామగిరి మండలం కలికివాండ్లపల్లి 1000 జామచెట్లకు నిప్పు పెట్టిన దుండగులు
### - మూడు లక్షల రూపాయల దాకా నష్టం
### - ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** రామగిరి మండలం కలిగివాండ్లపల్లి గ్రామంలో ఓ రైతు పొలంలో దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. యువరైతు శెట్టిపల్లి రవీంద్రరెడ్డికి చెందిన సుమారు 1000 జామ చెట్లకు నిప్పు పెట్టారు. ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే ఉద్దేశ పూర్వకంగానే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. రవీంద్రారెడ్డి ఐదు ఎకరాల పొలంలో మూడేళ్ల కిందట 3000 జామ చెట్లను సాగు చేశాడు. డ్రిప్పు సౌకర్యం కల్పించాడు. జామచెట్లు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సోమవారం సాయంత్రం తోటలోని గడ్డికి నిప్పు పెట్టారు. మంట తీవ్రతకు 1000 జామ చెట్లతోపాటు డ్రిప్ మొత్తం కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న రైతు, గ్రామస్తులు అక్కడికి చేరుకునేలోపు మొత్తం కాలిపోయింది. దాదాపు 3 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు. ప్రభుత్వం స్పందించే ఆదుకోవాలని కోరుతున్నాడు.

# శివయ్య దర్శనం కోసం అడ్డదారులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అధికారులు అందించిన సమాచారం మేరకు 25 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం అలాగే రాహుకేతుదోష నివారణ పూజలు 4వేలు జరిగాయి. అధికారులు, ధర్మకర్తల మండలి, అధికారులు శివరాత్రి ఏర్పాట్లు, సమీక్షా సమావేశంలో తలమునలకలు కాగా దళారులు, అడ్డదారి దర్శనాలతో సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అంతేకాక స్వామిగర్భాలయంలో కొందరు దళారులు తమ హవా నడపగా సామాన్య భక్తులు భోళాశంకరుని కనురెప్పపాటు దర్శనం కోసం తిప్పలు పడ్డారు. అయినా పట్టించుకునే దిక్కులేదు. మంగళవారం అధికారులు అందించిన సమాచారం మేరకు 25 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 45 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి.

**ఎవరైనా విఐపినే రాజమార్గంలో దర్శనాలే:కొత్త నిబంధనలు గాలికి . . .**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల కాలంలో దళారుల దందా పెరిగింది. ఉద్యోగులుకాని వారు. ఎలాంటి సంబంధం లేని వారి పెత్తనం పెచ్చుపెరిగింది. ఇక్కడ దళారుల పరిస్థితి ఎలా మారిందంటే భక్తి భావంతో వచ్చిన భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో భోళాశంకరుని దర్శనం కోసం నిరీక్షిస్తుంటే కాసులు వసూలు చేసుకునే వారు 'రాజమార్గం' గుండా తాము వ్యాపార లావాదేవిలు చేసుకున్న వారు' విఐపి' అంటూ తీసుకెళుతుంటే పట్టించుకునే దిక్కులేదు. అయితే దేవాదాయశాఖకొత్తగా నిబంధనలు రూపొందించి అమలుకుఆదేశించింది. దాంతో ఇక్కడి దళారుల పరిస్థితి కుడితిలో పడ్డ బల్లి వలే మారింది. విఐపిలతో వచ్చే వారు కూడా టిక్కెట్లు కొనాలనే నిబంధనలతో గందరగోళంగా మారింది. ఈ నిబంధనలు రికార్డులకే పరిమితమైంది. ఎవరైనా ప్రశ్నిస్తే ఏ రాజకీయ నాయకుని వత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుందో అని భయపడుతున్నారు. దేవాదాయ శాఖ ఉత్తర్వులు ఇచ్చినా సిబ్బందిలో ధైర్యం చాలటం లేదు. ఇక భక్తుల మొర ముక్కంటీశునికే ఎరుక. సాక్షాత్తు పిఆర్‌ఓ కార్యాలయం వద్దనే దళారులు తిష్ట వేసి 'సుదర్శనం సత్వర దర్శనం అంటూ' పార్టీలను ఫిక్స్ చేసుకొని రేటు ఖరారు చేసుకుంటున్నారు. ఇక తమదైన శైలిలో దర్శనం చేయించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. గతంలో పిఆర్‌ఓ వ్యవస్థ ఉండేది. నేడు ఆలయం అంతా పిఆర్‌ఓలే. విఐపిలే. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులు ప్రశాంతంగా ఇక దర్శనాలు చేసుకుంటారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# అద్దంకి ప్రాంతంలో అక్రమంగా మద్యం వ్యాపారం

### - బాపట్ల, అద్దంకి ప్రాంత ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారుల అలక్ష్యంపై పలు విమర్శలు
### - మొక్కుబడిగా జిల్లా అధికారుల దాడులు



**అద్దంకి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అద్దంకి ప్రాంతంలో గోవా నుండి తెచ్చిన అక్రమ మద్యం రెండు నెలలుగా కుప్పలు తెప్పలుగా బయటపడుతుంది. అది కూడ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎక్స్‌యిజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారుల దాడులలో బయట పడటం విశేషం. అంటే కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోని ఎక్స్‌యిజ్ ఉన్నతాధికారులు గాని, అద్దంకి ప్రాంతంలోని ఎక్స్‌యిజ్ అధికారులు గాని పట్టీనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. గోవాకు చెందిన ఈ అక్రమ మద్యం మూలాలు గుంటూరు జిల్లాలలోని మంగళగిరి ప్రాంతాలలో వుండటం, అందుకు ఆ ప్రాంతంలో వారు అద్దంకి ప్రాంతానికి చెందిన వారికి చేర్చడం గత రెండు నెలలుగా నిరాటంకంగా జరుగుతుంది అనేది స్పష్టం అవుతుంది. నెల రోజుల ముందు నరసరావుపేట ఈఎస్ ఆధ్వర్యంలో కొరిశపాడు, అద్దంకి పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు చేసి అధిక మొత్తంలో గోవా మద్యం అక్రమ నిల్వలను కనుగొని వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఏకంగా కొరిశపాడు వద్ద ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని వాహనంతో సహా స్వాధీనం చేసుకొని ఈఎస్ నరసరావుపేట తరలించారు. ఆనాటి దాడుల విషయంలో ఈఎస్ వినుకొండ ప్రాంతంలోని ఒక అక్రమ మద్యం వ్యాపారి నుండి వచ్చిన సమాచారంతో కొరిశపాడు, అద్దంకి పట్టణంలో దాడులు నిర్వహించారు. ఇది ఇలా వుండగా అదే ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎన్‌ఫోర్స్ మెంటు అధికారులు సోమవారం అద్దంకి మండలంలోని తిమ్మాయిపాలెంలో 5లక్షల విలువ చేసే గోవా అక్రమ మద్యం నిల్వలను గుర్తించి, ఒకరిని అరెస్టు చేసి, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన సమాచారం కూడ గుంటూరు ప్రాంతంలోని వారి నుండి ఎన్‌ఫోర్స్‌మెంటు రావడం విశేషం. అంటే అద్దంకి ప్రాంతంలో అక్రమ మద్యం నిల్వలు, అమ్మాకాలు విషయం ఇటు అద్దంకి ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులకు గాని, అటు జిల్లా కేంద్రమైన బాపట్లలోని ఉన్నతాధికారులకుగాని, తెలియకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి. అద్దంకి పట్టణంతోపాటు తిమ్మాయిపాలెం, కొరిశపాడులలో గుంటూరు జిల్లా అధికారులు వచ్చి, గోవాకు చెందిన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుంటే స్థానిక జిల్లాకు చెందిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు రాక తప్పదు. అద్దంకి ప్రాంతంలో రాష్ట్ర, అంతరాష్ట్ర, రహదారుల ఇరువైపులా పెద్ద ఎత్తున రెస్టారెంట్‌లను, ఖాక హోటళ్లను నిర్వహిస్తున్నారు. అద్దంకి పట్టణంలోని దర్శిరోడ్డు, తదితర ప్రాంతాలలో నిర్వహిస్తున్న చిన్న చిన్న ఖాకా హోటళ్లలో కూడ గోవా నుండి తెచ్చిన అక్రమ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికైనా స్థానిక జిల్లా అధికారులు అద్దంకి ప్రాంత ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, గోవా నుండి తెస్తున్న అక్రమ మద్యం తరలింపుపై అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఇది ఇలా వుండగా మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంటు ఉన్నతాధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించినట్ల సమాచారం.

# జ్యుడీషియల్ విచారణకు హాజరైన టిడిపి నేతలు

**కందుకూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త** గత ఏడాది డిశంబర్ 28న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటకు సంబంధించి మంగళవారం విజయవాడలో ఏకసభ్య కమీషన్ విచారణ చేపట్టింది. ఈ విచారణకు టిడిపి నేతలు ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్‌లు ఏకసభ్య కమీషన్ చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి ముందు హాజరైయ్యారు. కమీషన్ అడిగిన ప్రశ్నలకు వారు జవాబిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిశంబర్ 28న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంపై కందుకూరు వచ్చారు. భారీ ర్యాలీ నిర్వ హించారు. ఆ సభకు వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు తరలిరాగా తొక్కిసలాట జరిగి 8మంది టిడిపి కార్యకర్తలు మృతిచెందిన సంఘటన విధితమే. ఈ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిని ఆసరగా తీసు కుని ప్రభుత్వం జివో నెం1 ని కూడా తెచ్చింది. అయితే ప్రభుత్వం జ్యుడిషియల్ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జస్టిస్ శేషశయనారెడ్డి కందుకూరు వచ్చి విచారణ చేశారు. ఘటన గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కమీషన్ నేతృత్వంలో తెలుగుదేశం నేతలకు నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 7న కమీషన్ ముందుకు హాజరు కావాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్య క్షులు ఇంటూరి రాజేష్‌కు వర్తమానం పంపారు. దీంతో వారు కమీషన్ ముందు హాజరైయ్యారు. వారిని రెండు గంటల పాటు విచారించారు. అనుమతి తీసుకున్న దానికంటే ఎక్కువ ఫ్లెక్సీలు ఎందుకు కట్టారని కమీషన్ చైర్మన్ వారు ఇరువురిని ప్రశ్నించినట్లు సమాచారం. ఇవేకాక పలు అంశాలను కమీషన్ అడిగి తెలుసుకున్నారు. మళ్లీ ఫిబ్రవ రి 15వ తేదీన విచారణకు రావాల్సిందింగా టిడిపి సభ్యులను ఏకసభ్య కమీషన్ ఆదేశించింది. ఈ రెండు గంటల పాటు జరిగిన విచారణలో క్షేత్రస్థాయిలో కమీషన్ సేకరించిన వివరాలపై టిడిపి నేతలను వివరాలు అడిగారు. ఆ వివరాలు మీదగ్గర ఉన్నాయి అంటూ కమీషన్ ప్రశ్నించినట్లు సమాచారం. తమ దగ్గర సమాచారం లేదని, కొంత సమయం కావాలని టిడిపి నేతలు కమీషన్‌ను అభ్యర్తించారు. దీంతో 15వ తేదీ వరకు గడువు ఇచ్చారు. కాగా కమీషన్ కందుకూరులో పర్యటించినప్పుడు రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు ఒక విధంగా, ప్రజలు మరో విధంగా, మృతుల కుటుంబీకులు మరో విధంగా అభిప్రాయాలు వ్యక్తపరచడం జరిగింది.

కమీషన్ చైర్మన్ జస్టిస్ శేషశయనారెడ్డి అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని తుది నివేదికను తయారు చేయడానికి టిడిపి నేతలకు కూడా పిలిపించి మాట్లాడారు. మరోసారి వారు విచారణకు హాజరై అభిప్రాయాలు వెల్లడించిన తర్వాత నివేదికను తయారు చేసి రాష్ట్రప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది. కాగా ఇదే తెలుగు దేశం నేతలపై సంఘటన జరిగిన వారం రోజుల తర్వాత కేసు నమోదు చేశారు. కోర్టు కూడా వారికి బెయిల్ మంజూరు చేయడం జరిగింది. మరోవైపు పోలీసులు విచారణ కొనసాగిస్తూ ఉండటం గమన్హారం.

# చంద్రబాబుతో కలిసి వస్తే బహిరంగ చర్చకు సిద్ధమే

## ఎప్పుడు ఎక్కడికి రావాలో మీరే నిర్ణయించండి
## దళితులపై దాడుల నుంచి దళిత సంక్షేమం వరకు చర్చిద్దాం
## నారా లోకేష్ సవాల్‌పై స్పందించిన మంత్రి మేరుగు నాగార్జున



**సచివాలయం, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున నారా లోకేష్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న తనను చర్చకు రావాలని సవాల్ చేయడానికి లోకేష్‌కు ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. ఏనాడు కూడా ప్రజలతో కనీసం వార్డు మెంబర్‌గా కూడా ఎన్నుకోబడని వ్యక్తి, మంగళగిరిలో ఓడిపోయిన సన్నాసి, చేతకాని దద్దమ్మ అని దుయ్యబట్టారు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా అన్న మీ బాబు, కొడుకుగా పుట్టి దళితుల గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడిది అని నిలదీసారు. ఒక గిరిజన పోలీస్ అధికారిని నిందిస్తే ఎస్సీ, ఎస్టీ అట్రోసిటీ చట్టం కింద కేసు పెట్టరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను చంద్రబబాబు నాశనం చేశారని, సబ్ ప్లాన్ నిధులతో పొలంబడి, చంద్రన్న రైతు క్షేత్రాలు, డ్వాక్రా మహిళలకు శానిటరీ నాప్‌కిన్లు, చంద్రన్న పెళ్లి కానుక, మా ఇంటి మహాలక్ష్మీ లాంటి పథకాలను అమలు చేశారని ఇవన్నీ ఏ దళితుల కోసం చేశారని నాగార్జున నిలదీసారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గడువు ముగిసిపోగా దాని స్థానంలో ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ పేరుతో దళితులకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన నిధుల కంటే ఎక్కువ నిధులనే ఖర్చు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు ఆయన ఐదేళ్ల కాలంలో రూ.46,117 కోట్లు ఖర్చు చేస్తే మూడున్నరేళ్ల కాలంలో తమ ప్రభుత్వం రూ.74,013 కోట్లు ఖర్చు పెట్టిందని వివరించారు. అమరావతి పేరుతో దళితుల భూములను కొల్లగొట్టారని.. దళిత జాతికి అక్కడ చోటు లేదని సామిజిక నిషేధశం విధించారని.. అలాంటి చంద్రబాబును నమ్మితే తమ జాతిని మళ్లీ పాత కాలంలో మాదిరిగా ఊరు అవతలికి తరిమేస్తారని అందుకే దళిత జాతి చంద్రబాబును ఎన్నటికీ నమ్మదన్నారు. దళితుల కోసం ఎవరేం చేశారో తనతో చర్చకు రావాలని లోకేష్ చేసిన సవాల్‌ను స్వీకరించిన నాగార్జున ఈ చర్చకు లోకేష్ తన తండ్రి చంద్రబాబుతో రావాలని షరతు విధించారు.

# ఆలయ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 7, ప్రభాతువార్త" :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో మంగళవారం 15 మందిని పాలక మండలి సభ్యులుగాను, ఆలయ ప్రధాన అర్చకుల వారు -1 మొత్తం 16 మంది సభ్యులతో ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం నిర్వహించడమైనది. వారిలో కర్నాటి రాంబాబు, కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీకృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, నిడమానూరి కళ్యాణి, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, కొలుకులూరి రామ సీత, మారం వెంకటేశ్వరరావు, అల్లూరి కృష్ణవేణి, తొట్టడి వేదకుమారి, ఎక్-అఫీషియో సభ్యులుగా ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, విజయవాడ నగర్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆలయ మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, ఏపిఐఐసి చైర్మన్ పుణ్యశీల, దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా వేద పండితులు ప్రమాణ స్వీకార కర్తలకు వేదాశీర్వచనం అందచేసి ప్రమాణ స్వీకారం జరిపించడమైనది. ఈ ప్రమాణ స్వీకారమునకు కొలుకులూరి రామ సీత పాల్గొనలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం పాలక మండలి సభ్యులు కేసరి నాగమణి, చింతా సింహాచలం'లు పాలకమండలి చైర్మన్‌గా కర్నాటి రాంబాబును ప్రతిపాదించగా శేష సభ్యులు ఏకగ్రీవముగా బలపరచి చైర్మన్‌గా ఎంపిక చేసుకోవడమైనది.

# బిజెపి వల్లే దేశాభివృద్ధి: రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు

**పత్తికొండ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** దేశం అభివృద్ధి చెందాలంటే అది ఒక్క బీజేపీ పార్టీతోనే సాధ్యమని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమువీర్రాజు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్అండ్బీ గెస్ట్హౌస్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పార్టీ బలోపేతం చేస్తున్నమన్నారు. వచ్చే 2024ఎన్నికల్లో లో బీజేపీ-జనసేన అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలకు నిధులు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని కాని రాష్ట్ర ప్రభుత్వం తామే నిధులు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు కేంద్ర ప్రభుత్వం గరీబ్యోజన కింద అందిస్తున్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని పంపిణీ చేయకుండా ప్రభుత్వంలోని కొంత మంది పెద్దలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నరన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే ఆ నిధులను ఇతర పథకాలకు వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వంతోనే ప్రాజెక్టుల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి పరిపాలన చేయలేక కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులతో నవరత్నాల పథకాలకు మళ్లిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోడ్లు కూడా ఈ ప్రభుత్వం వేయలేకపోతుందని రా ష్ట్ర రహదారులన్ని గుంతలమయంగా ఉన్నాయని వీటి స్థానంలో కొత్త రోడ్లు వేయలేకపోతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయిందని కేంద్ర ప్రభుత్వం గ్రామ



పంచాయతీలకు ఇచ్చిన నిధులను విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలకు వాడుకుంటుందని దీంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర తరుపున పత్తికొండ పట్టణంలో సోమువీర్రాజు ప్రచారం నిర్వహించారు. అనంతరం కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సి.సి.రంగన్న ఇంటిలో సోమువీర్రాజు అల్పాహారం అనంతరం చాకలి వీధిలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పత్తికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈడిగ రంగగౌడ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు మల్లికారు ్జన, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, శంకరయ్య, నరేష్, కర్ణం చంద్ర, నాగరాజు, లక్ష్మణస్వామి, రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

# భయం అంటే ఏమిటో చూపిస్తా!

### ఒక్క ఛాన్స్ ఇవ్వడంతో రాష్ట్రం సర్వనాశనం - మోసానికే మానవరూపం సిఎం వైఎస్ జగన్

### రాయలసీమకు పట్టిన శని - డ్రగ్స్, గంజాయి, మైన్స్ దోపిడి, అప్పుల్లో రాష్ట్రం నెం.1

### సిఎం వైఎస్ జగన్పై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫైర్

**చిత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికి 2024 ఎన్నికల అనంతరం భయం ఏమిటో తాను చూపిస్తానని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తనపై ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా సహిస్తానని తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఎవరిని వదలి పెట్టనని హెచ్చరించారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలోని ఓ ప్రైవేటు స్థలంలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తమ కార్యకర్తలు తప్పు చేయకపోయినా వారిపై పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారని, అన్ని కేసులపై తాము జ్యుడిషియన్ విచారణ కోరుతున్నామని, తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడిగి సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రం సర్వనాశనం చేశారన్నారు. సిఎం వైఎస్ జగన్ మోసానికే మానవ రూపం అని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని సిఎం వైఎస్ అమలు చేయలేదన్నారు. ప్రతి ఏడాది డీఎస్సీ, 2.30 లక్షల పెండింగ్ పోస్టుల భర్తీ, జాబ్ క్యాలెండర్ మేరకు ఉద్యోగ నియామకాలు అంటూ సోది చెప్పిన సిఎం అధికారంలోకి వచ్చి వీటిలో ఏ ఒక్కటి చేపట్టలేదని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదాను సిఎం వైఎస్ జగన్ సొంత కేసుల కోసం ఢిల్లీలో తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. అలాగే కడప ఉక్కు కార్మాగారం ప్రారంభించకుండా యువతను మోసం చేశారన్నారు. అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం మద్యం తయారీ నుండి విక్రయాల వరకు బినామీలు పెట్టి కోట్ల రూపాయలు దండుకొంటున్నారని ఆరోపించారు. తాను అధికారంలోకి వస్తే పెంచుకొంటూ పోతానని చెప్పిన సిఎం వైఎస్ జగన్ పెట్రోల్, డిజిల్, గ్యాస్, కరెంటు, చెత్తపై పన్ను, ఇంటి పన్నులు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు.

సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి రాయలసీమకు పట్టిన శని అని ఆయన ఆరోపించారు. రాయలసీమకు సిఎం వైస్ జగన్ తీరని అన్యాయం చేశారన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఒక్క సాగు, తాగునీటి ప్రాజెక్టును రాయలసీమలో చేపట్టలేదన్నారు. హంద్రీ-నీవా పనులను నిలిపివేశారన్నారు. 20 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకొనే అమర్రాజా ఫ్యాక్టరీ ఇతర రాష్ట్రానికి తరలించేలా చేశారన్నారు. ప్రస్తుతం వైనాట్ 175 అని అంటున్న సిఎం వైఎస్ జగన్ వైనాట్ స్పెషల్ స్టేటస్, వైనాట్ పోలవరం, వైనాట్ కడప స్టీల్



ప్లాంట్, వైనాట్ సిపిఎస్ రద్దు చేయకూడదని ఆయన ప్రశ్నించారు. సిఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఇంట్లో కూర్చొని కలలు కనడం కాదని ప్రజల్లోకి వస్తే బాధ తెలుస్తుందన్నారు. సిఎం వైఎస్ జగన్ పాలనలో డ్రగ్స్, గంజాయి, గనుల దోపిడి, అప్పుల్లో నెంబర్ వన్గా నిలిచిందన్నారు.

ఇప్పటికీ పలుమార్లు ఢిల్లీ వెళ్ళిన సిఎం వైఎస్ జగన్ అక్కడ రాష్ట్రం గురించి ఎవరికి ఏమి చెప్పారనే విషయం ఇప్పటి వరకు ఎవరికి చెప్పలేదన్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాలను ప్రక్కన పెట్టి తనపై వున్న కేసులను మాఫీ చేయాలని కేంద్ర పెద్దలతో మంతనాలు చేసి వస్తారన్నారు. గతంలో సిఎంగా వున్న చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమంగా చేపట్టారని, 6 లక్షల ఉద్యోగాలు కల్పించారని, మహిళలకు పసుపు కుంకుమ పేరిట 20 వేల కోట్ల రూపాయలు, వృద్ధులకు పెన్షన్ 2 వేల రూపాయలకు పెంచారని, ఉద్యోగులకు 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చారని, ప్రతి నెలా ఒకటవ తేదీ ఉద్యోగులకు జీతాలు క్రమం తప్పకుండా ఇచ్చేవారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అనేది ఒక బ్రాండ్ అని వైఎస్ జగన్ అంటే జైలు అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రణాళికల్లో వాగ్దానాలను అమలు చేయమని రాజకీయపార్టీలను ఆదేశించలేము

### - కాపు రిజర్వేషనుల్లో అంశంలో వెల్లడించిన హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికల్లో ప్రకటించిన.చేసిన వాగ్దానాలను అమలు చేయాలని తాము ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. కాపులకు 5శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న అధికార పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసాక,ఆ దిశలో స్పందించడం లేదని కాపు సంక్షేమ సంఘం నాయకులు చేగోండి హరిరామ జోగయ్య ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో వైఎస్ జగన్మోహనరెడ్డిని బాధ్యుడిగా పేర్కొంటూ ఆయనను వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. ఆయన పేరును తొలిగించాలని ఫిర్యాదిదారున్ని ఆదేశించింది. అందుకు ఆయన తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ అంగీకరించడంతో ఈ వ్యాఖ్యానికి నెంబరును కేటాయించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.

## గూడెంలో మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

### డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి07,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణను స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ క్యాంపస్లో నూతనంగా నిర్మించిన బి.ఫార్మసీ, మహిళల వసతి గృహ సముదాయ భవనాలను మంగళవారం పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రులు బొత్స, కొట్టు లు ప్రారంభించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కొట్టు మాట్లాడుతూ వ్యాపారపరంగా రాష్ట్ర ఖ్యాతి నార్జించిన తాడేపల్లిగూడెం విద్యాపరంగా వెనుకబడి ఉండేదని, అలాంటిది తాను 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక విద్యాపరంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2004 జూలై 11న ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజీవ్ పల్లెబాటకు ఇక్కడకు వచ్చినపుడు ఈ క్యాంపస్కు శంకుస్థాపన చేసారని గుర్తు చేసారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేసాయని, ఒకానొక దశలో రాజమండ్రి తరలించేందుకు కూడా కుట్ర పన్నాయన్నారు. తిరిగి తాను 2019 లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాక క్యాంపస్కు వైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకున్నానని చెప్పారు. ఇందులో భాగంగానే అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇపుడు కొత్తగా బి.ఫార్మసీ, మహిళల వసతి గృహ భవన సముదాయాలను నిర్మించామని చెప్పారు. దీనికంటే వెనకాల ప్రారంభించిన విజయనగరం క్యాంపస్కు పూర్తి స్థాయిలో క్యాడర్ స్ట్రెంత్ను ఇచ్చి ఉద్యోగులను నియమించారని, కాని ఇక్కడ మాత్రం నేటికీ అడ్హాక్ పద్ధతిలోనే సిబ్బంది కొనసాగడం చాలా అభ్యంతకరమన్నారు. కాబట్టి తక్షణమే ఇక్కడ కూడా క్యాడర్ స్ట్రెంత్ను ఇచ్చి పూర్తిస్థాయిలో ఉద్యోగులను నియమించాలని మంత్రి కొట్టు కోరారు. రూ.150 కోట్ల విలువైన భూములను యూనివర్శిటీ క్యాంపస్ కోసం ఇవ్వడం జరిగిందన్నారు. గత విద్యా శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ క్యాంపస్ అబివృద్ధికి ఎంతో సహకరించారని చెప్పారు. ప్రస్తుత ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ కూడా ఈ క్యాంపస్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

## జెఇఇ మెయిన్-2023(సెషన్-1)లో చరిత్ర సృష్టించిన నారాయణ!

### 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థి విశ్వజిత్

### 285 ఆపైన సాధించిన ఆ విద్యాసంస్థ విద్యార్థులు ఐదుగురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7:** జెఈఈ-మెయిన్



2023 జనవరిలో నిర్వహించిన తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. 300 మార్కులకు గాను 285 మార్కులతో నారాయణ విద్యార్థి ఎన్.కె.విశ్వజిత్(అప్లికేషన్ నంబర్: 230310366546) 100 పర్సంటైల్తో నారాయణ విజయప్రస్థానాన్ని కొనసాగించగా, యు.హేమంత్రెడ్డి(అప్లికేషన్ నంబర్: 230310125263), బి.రుత్విక్ (అప్లికేషన్ నంబర్:230310276153), జాయిల్ టెన్ని(అప్లికేషన్ నంబర్:230310413898), సాయిదుర్గారెడ్డి(అప్లికేషన్ నంబర్: 230 31027 3976) 285 పైన మార్కులు సాధించి రికార్డ్ సృష్టించారు. 17 మంది నారాయణ విద్యార్థులు 99.99 పర్సంటైల్ సాధించటం ఎంతో గర్వకారణమని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలియజేశారు. ఆలిండియా బాలికల విభాగంలో రామిరెడ్డి మేఘన(అప్లికేషన్ నంబర్: 230310174 215), పి.తేజశ్రీ(అప్లికేషన్ నంబర్:230310130947) ఇద్దరూ విద్యార్థినులు టాప్ 10లో స్థానం దక్కించుకున్నారు. ఈ సంవత్సరం ఎగ్జామ్ పేపర్ చాలా కష్టతరమైనప్పటికీ సబ్జెక్టుల వారీగా 72 మంది 100 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు.

వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్ విద్యార్థులు కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని చెప్పారు.

యావత్ భారతదేశం నుంచి మరి ఏ ఇతర విద్యాసంస్థ ఈ అరుదైన ఘనతను సాధించలేరని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్-లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు.

## ఏడుగురు ఎస్పిల బదలీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు ఎస్పిలను బదలీ చేస్తూ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. ఇందులో ఇద్దరు ఐపిఎస్ అధికారులుండగా మిగతా వారు నాన్కేడర్ ఎస్పిలు కావడం గమనార్హం. వెయిటింగ్లో వున్న ఎస్పి స్థాయి ఐపిఎస్ అధికారి రంగారెడ్డిని పోలీసు కంప్యూటర్ సైన్స్ విభాగంలో నియమించగా గ్రేహౌండ్స్లో అసిస్టెంట్ సూపరింటెండెంట్గా వున్న యోగేష్గౌతంను పదోన్నతిపై సైబరాబాద్ పరిపాలనా విభాగం డిసిపిగా బదలీ చేశారు. వెయిటింగ్లో వున్న నాన్కేడర్ ఎస్పిలు వెంకటేశ్వర్లును సిఐడిలో, రాఘవేందర్రెడ్డిని రైల్వే పరిపాలనా విభాగం ఎస్పిగా నియమించారు. వరంగల్ పిటిసిలో నాన్ కేడర్ ఎస్పిగా వున్న పూజను తెలంగాణ పోలీసు అకాడమీలో డిప్యూటీ డైరక్టర్గా బదలీచేయగా, డిజిపి కార్యాలయంలో లీగల్ సెల్లో వున్న నాన్కేడర్ ఎస్పి సతీష్ను వరంగల్ పిటిసి ప్రిన్సిపాల్గా నియమించారు. వెయిటింగ్లో వున్న నాన్ కేడర్ ఎస్పి మురళీధర్ను వరంగల్ క్రైం విభాగం డిసిపిగా నియమించారు.

## ఆధార్కార్డుతో ఓటరు ఐడి అనుసంధానానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

### చీఫ్ ఎలక్టోరల్ అధికారికి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఓటరు ఐడి కార్డును ఆధార్తో అనుసంధానానికి సంబం ధించిన ప్రక్రియపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ పేర్కొన్నారు. ఈమేరకు చీఫ్ ఎలక్ట్రోల్ అధికారి వికాస్రాజ్కు లేఖ రాసారు. ఫోటోలకు సంబంధించిన సిమిలర్ ఎంట్రీల విషయంలో చర్యలు తీసుకో వాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిస్థితులను సమీక్షించారు. రాష్ట్రంలోని నియోజకవర్గ అంతా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో ఆధార్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాని ఈసి ఆదేశించడంతో పాటు జిల్లా ఎన్నికల అధికారులు సంబందిత ఓటరు అనుమతి తీసుకోకుండా, ఫారం-6బి విషయంలో చర్యలు తీసుకో వాలన్నారు. దీని కోసం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమీక్షా సమావే శాన్ని నిర్వహించాలన్నారు.

# ఐటిఐఆర్పై బహిరంగ చర్చకు సిద్ధమా?

### ● మంత్రి కెటిఆర్కు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్రావు సవాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభు త్వం ఐటిఐఆర్ ఇవ్వడం లేదంటూ విమర్శలు చేయ డం సరికాదంటూ దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘు నందన్రావు మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తన వంతుగా చేయాల్సిన పనులను చేయకుండా పదేపదే కేంద్రంపై ఆరోపణలు, విమర్శలు చేయడం పద్ధతి కాదని సూచించారు. ఐటిఐఆర్పై బహిరంగ చర్చకు రావాలంటూ మంత్రి కెటిఆర్కు సవాల్ విసిరారు. ఐటిఐ ఆర్పై కెసిఆర్ ప్రభుత్వం అబద్దాలు చెబు తుందన్నారు. ఐటిఐఆర్ను రెండు విడుతలుగా చేయాలని నాటి యుపిఎ ప్రభుత్వం నిర్ణయం తీసుందని గుర్తుచేశారు. ఐటిఐఆర్ కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను ప్రాజెక్టు కోసం ఖర్చుచేయలేదన్నారు.

ఐటిఐఆర్ ప్రాజెక్టు మొదటి దశ కోసం కేంద్ర ప్రభుత్వం 2015లోనే రూ.85కోట్లు ఖర్చుచేసిందని అయినా ఫలితం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడిపై పద్ధతి ప్రకారం దాడి చేస్తుందన్నారు. ఐటిఐఆర్పై బిఆర్ఎస్ ప్రభుత్వం వైపు నుంచి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేవారు. ఐటిఐఆర్కు ఇవ్వాల్సిన దానికంటే ఎక్కువ నిధులనే కేంద్రం మంజూరు చేసిందన్నారు. డిపిఆర్లు సమర్పించకుంటే కేంద్రం నిధులు ఎలా కేటాయిస్తోందని రఘునందన్రావు ప్రశ్నించారు. తెలంగాణలో హైవేలు, రైల్వేల అభివృద్ధికి కేంద్రం కంకణం కట్టుకుందని, ఐటిఐఆర్పై బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని అనవసరంగా బదనాం చేస్తుందన్నారు. ఐటిఐఆర్ అంటే భవనాలు కాదు, పెట్టుబడులను ఆకర్షించేందుకు రోడ్లు, మెట్రో రైలును అభివృద్ధి చేస్తామంటున్నారన్నారు.

ఇమ్లిబన్ బస్టాండ్ నుంచి ఫలకునుమా వరకు మెట్రో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మెట్రో రాకపోవడానికి బిఆర్ఎస్తో పాటు ఎంఐఎం కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎంఐఎంకు పాతబస్తీ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఫలకునుమా నుంచి శంషాబాద్ వరకు కొత్త మెట్రో రైల్



ఏర్పాటు చేయాల్సిన బాధ్య త రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. కొత్త రైల్వే లైన్ కోసం డిపిఆర్ పూర్తి చేకుండా, స్థలం సేకరించకుండా కేంద్రాన్ని బదనాం చేస్తున్నారన్నారు. రాష్ట్రంపై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపడం లేదని స్పష్టం చేశారు. కేవలం కేంద్రానికి ఉత్తరాలు రాస్తే కంపెనీలు రావని, డిపిఆర్ఎస్లు ఇస్తే పనులు సాగుతాయన్నారు. సిరిసిల్లా, సిద్దిపేటలో ఎంఐఎం తన పరపతిని చూపాలన్నారు. దమ్ముంటే దుబ్బాకు రావాలంటూ మంత్రి కెటిఆర్ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం 50 కాదు 119 స్థానాలలో పోటీ చేయాలన్నారు. అక్బర్ కూడా బిహార్కు చెందిన వారేనన్న అనుమానం వస్తుందన్నారు. 93 మంది ఐపిఎస్ల బదిలీలలో తెలంగాణవారికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.

## మంచిర్యాల కమిషనర్ భార్య ఆత్మహత్య

**ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ భార్య జ్యోతి (32) మంగళవారం తన నివాసంలో ఉరి వేసు కోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంచి ర్యాలలో కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల మున్సిపల్ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న నల్లమల్ల బాలకృష్ణ కుటుంబసభ్యులతో కలిసి జిల్లా



కేంద్రంలోని ఆదిత్య ఎన్క్లేవ్లో నివాసం ఉంటున్నారు. భర్త ప్రవర్తనపై జ్యోతి అనుమానం పెంచుకుందని, దాంతో తరుచూ భార్యాభర్తలు గొడవ పడుతుంటారని, ఈ కుటుంబ కల హాలతో విసుగుచెందిన జ్యోతి తాను నివాసం ఉంటున్న అపార్ట్మెంట్లోనే ఓ గదిలో ఆమె చున్నీతో ఫ్యాన్కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు ముందు భర్తకు మెసేజ్ చేసినట్లుగా సమాచారం. దీంతో విధి నిర్వహణలో ఉన్న బాలకృష్ణ హుటాహుటిన ఇంటికివచ్చి చూడగా, తలు పునకు లోపలినుంచి బెడంవేసి ఉండడంతో, భార్యను ఎంత పిలిచినా బయ టికి రాకపోవడంతో తలుపు బద్దలుకొట్టి లోనికి వెళ్లాడు. అప్పటికే భార్య ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలుకు కూతురు భవిష్య (5), కొడుకు రిత్విక్చౌదరి (8) ఉన్నారు. ఆ చిన్నారులకు అమ్మ ప్రేమను దూరం చేస్తూ అఘాయిత్యానికి ఎందుకు పాల్పడిందో తెలియదు. సంఘటన స్థలాన్ని స్థానిక డిసిపి, ఎసిపిలు పరిశీలించారు. మృతురాలు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నెల్కి సుగుణకర్ తెలిపారు.

## ఉద్దెమర్రి వైన్స్ వద్ద కాల్పుల ఘటన కేసు..

# ఇద్దరు నిందితుల అరెస్ట్.. పరారీలో మరొకరు

**శామీర్పేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన చోరీతో పాటు కాల్పులు జరిపిన కేసులో రాజస్థాన్కు చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. మరొకరు రాజస్థాన్లో ఓ కేసులో అరెస్ట్లో ఉన్నారు. మంగళవారం ఈ కేసుకు సంబంధించి మేడ్చల్ జిల్లా శామీర్పేట పోలీస్స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ డిసిపి సందీప్ వివరాలను వెల్లడించారు. అయితే గత జనవరి 23వ తేదీన రాత్రి శామీర్పేట పోలీస్స్టేషన్ పరిధిలోని ఉద్దెమర్రిలో వైన్స్ వద్ద ముగ్గురు దుండగులు బైక్పై వచ్చి వైన్స్లో పనిచేస్తున్న ఇద్దరిపై కర్రలతో దాడి చేసి 2లక్షల8,500రూపాయలు చోరీ చేయటం, ఆ దుండగులపై వైన్స్లో పనిచేస్తున్న బాలకృష్ణ, జైపాల్రెడ్డిలు వారిపై ఎదురు తిరిగి దాడి చేయటంతో దుండగులలో ఒకరు తుపాకితో రెండు రౌండ్లు కాల్పులు జరపటం, తృటిలో ప్రమాదం తప్పటం, కాల్పులు జరిపి వారు పరారీ కావటం తెలిసిందే. ఈ దాడిలో వైన్స్లో పనిచేస్తున్న జైపాల్రెడ్డికి తీవ్రగాయాలు కావటం, బాలకృష్ణకు స్వల్పగాయాలు అయిన సంగతి విధితమే. ఈ కేసును బాలానగర్ సిసిఎస్, ఎస్ఓటి పోలీసులు, ఎసిపి పేట్బషీరాబాద్, శామీర్పేట పోలీసులు విచారణ చేపట్టి రంగంలోకి దిగి నిందితులలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయటం జరిగింది. డిసిపి సందీప్ వివరాల ప్రకారం ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన చోరీ, కాల్పుల కేసులో నిందితులను పట్టుకోవటానికి ఎనిమిది సిసిఎస్, ఎస్ఓటి, పోలీసులు టీమ్లను రంగంలోకి దింపటం జరిగిందన్నారు.

దాడి చేసి కాల్పులు జరిపిన వారిలో రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్పూర్ జిల్లాకు చెందిన సామూన్ అలియాస్ మమ్మద్ సామూన్ ఖాన్ (22), తారీఫ్ అలియాస్ మమ్మద్ తారీఫ్ (30)లతో పాటు ఆరీఫ్ఖాన్, మమ్మద్ నసీర్అలియాస్ నసీర్ (22) ఉన్నారని విచారణలో తేలింది. అయితే దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద వీరిలో ఇద్దరిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. మరో నిందితుడు ఆరీఫ్ఖాన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరొకరు మమ్మద్ నసీర్ఖాన్ (22)కూడ కీలక వ్యక్తిగ ఉండటం, రాజస్థాన్లోని ఓ పిఎస్లో అరెస్ట్ ఉన్నారు. అయితే దీనిలో నలుగురిపై కేసు నమోదు అయింది. నసీర్, ఆరీఫ్ఖాన్, సామూన్, తారీఫ్లు ఉన్నట్లు వీరు అంత రాజస్థాన్కు చెందిన వారేనని అన్నారు. నసీర్ఖాన్ రాజస్థాన్లో అరెస్ట్లో ఉండగ, ఆరీఫ్ఖాన్ పరారీలో ఉండటం, ఇక సామూన్, తారీఫ్లను మాత్రం శామీర్పేట పోలీసులు అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. వీరి నుంచి 30వేల150రూపాయల నగదు, తపంఛ(గన్), బైక్, సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వైన్స్ వద్ద జరిపిన దానిలో నిందితుడు నసీర్ ఫైర్ చేయటం జరిగిందన్నారు. తృటిలో ప్రమాదం తప్పిందన్నారు. అయితే నిందితులు జెసిబి ఆపరేటర్లుగా పనిచేస్తున్నారని తేలింది. రాజస్థాన్ వారు అయినా నిందితుడు సామూన్ సిద్దిపేట్ జిల్లా కర్కపట్లలో, నిందితుడు తారీఫ్ మేడ్చల్ జిల్లా అల్వాల్లో జెసిబి ఆపరేటర్లుగ పనిచేస్తున్నారు. మమ్మద్ నసీర్ కూడ రాజస్థాన్లో జెసిబి ఆపరేటర్గా అక్కడ పనిచేస్తున్నట్లు, గతంలో నిందితుడు నసీర్ మూడుచింతలపల్లి మండలంలో జెసిబి ఆపరేటర్గా పనిచేసి రాజస్థాన్కు వెళ్లి అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. అయితే గత జనవరి మొదటి వారంలో సామూన్, ఆరీఫ్ఖాన్లు మూడుచింతలపల్లి మండలంలో స్నేహితులో ఉన్నట్లు తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న మేడ్చల్ డిసిపి సందీప్, పాల్గొన్న ఎసిపి రామలింగరాజు,

## దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆత్మహత్యాయత్నం

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త:** ఖమ్మం దేవాదయ, ధర్మాదాయ శాఖలో రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న సమత ఆత్మహత్యాయత్నంతో జిల్లాలో కలకలం రేపింది. ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే కందాల అనుచరుడు బెల్లం వేణుగోపాల్ రూరల్ మండలం రెడ్డిపల్లిలోని మారెమ్మ దేవస్థానం పాలకవర్గం విషయమై తనకు ఫోన్ చేసి ఇష్టారీతిన మాట్లాడారంటూ మనస్థాపానికి గురైన సమత తన కార్యాలయంలోనే నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. అంతేకాకుండా తన విధి నిర్వహణలో బెల్లం వేణు ఎంతో వేధిస్తున్నారని, మారెమ్మ గుడి ట్రస్ట్ బోర్డు నోటిఫికేషన్ గురించి తనకు ఎందుకు చెప్పలేదని హుంకరించారని ఆమె ఆవేదన వెలిబుచ్చారు. రెండు నెలల క్రితమే నోటిఫికేషన్ ఇచ్చామని, ఈ ప్రకటనను నోటీస్ బోర్డులో మండల కార్యాలయంలో, పత్రికలలో కూడా ప్రచురించామని తెలిపినా కూడా సీక్రెట్గా అలా ఎలా చేస్తారని ప్రశ్నించటమే కాకుండా బెదిరించినట్లు తెలియజేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ సమత ఆత్మహత్యాయత్నంతో ఆ శాఖ ఉద్యోగులు ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి ప్రధాన ద్వారం వద్ద ఆందోళన నిర్వహించారు. నిబంధనల ప్రకారం తమ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్న ఉద్యోగులపై అధికార పార్టీ పెద్దలు దౌర్జన్యాలను ఖండించారు. సమత ఆత్మహత్యాయత్నంకు కారకులైన బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మహిళలకు ఉచితంగా 'రైటర్ పద్మభూషణ్' ప్రదర్శన

## -దిస్వీట్ సర్‌ప్రైజ్ ఈవెంట్‌లో యూనిట్

మహిళలకు రైటర్ పద్మభూషణ్ గౌరవంతో ఇచ్చే కానుకను యూనిట్ ప్రకటించింది.. బుధవారం తెలుగు రాష్ట్రాల్లోని 39 థియేటర్లలో ఈచిత్రాన్ని మహిళలకు ఉచితంగా చూపిస్తున్నామని మేకర్స్ ప్రకటించారు. వివరాలిలా ఉన్నాయి.. టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హోల్బమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్ నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించారు.. ఛాయ్ బిస్కట్ ఫిల్మ్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి , శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మించారు,. ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు.




ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ఈచిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. తాజాగా యూనిట్ ది స్వీట్ సర్‌ప్రైజ్ పేరిట మీడియాతో మాట్లాడింది. నిర్మాత శరత్ మాట్లాడుతూ, ఈచిత్రం విడుదైన తర్వాత ఓ మంచి ఆలోచన వచ్చిందన్నారు. ఈ ఆలోచన ఎవరి ద్వారా జనాల్లోకి వెళ్లాలి అని ఆలోచించినపుడు తెలుగ రాష్ట్రాల ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో గౌరవించి, ఆదరించే సుమ గారి ద్వారా ఈ ఆలోచన చెప్పటం మంచిది అని భావించామన్నారు. సుమగారు అందరికీ తెలుసని, మేం పిలవగానే వచ్చిన సుమగారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రం చాలా పెద్ద బ్లాక్‌బస్టర్ అయ్యిందన్నారు. ఇది ఫ్యామిలీస్ అందరూ కలిసి చూసేసినిమా అన్నారు. మొదటి నుంచి మేం ఇదే చెబుతున్నామని అన్నారు. చాలా అద్భుతంగా స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలు చాలా గొప్పగా స్ఫూర్తిపొందుతున్నారని అన్నారు. చాలామంది ఫ్యామిలీతో వస్తున్నారని చెప్పారు. సినిమా చూసిన తర్వాత థియేటర్‌లో మా మా అమ్మగారు నన్ను గట్టిగా హత్తుకున్న క్షణం నా జీవితంలో బెస్ట్ మూమెంట్ అన్నారు. ఇంతలా ఆకట్టుకుంటోందన్నారు. బుధవారం ఇరు తెలుగు రాష్ట్రాలతో దాదాపు 39 థియేటర్లలో నాలుగు షోలను మహిళలకు ఉచితంగా చూపిస్తున్నామన్నారు. చాలా గౌరవంగా ప్రేమతో ఇన్వాల్వ్ చేస్తున్నామని తెలిపారు. మహి ళలు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. సుహాస్ మాట్లాడుతూ, బుధవారం మహిళలం దరికీ ఉచితంగా ఈచిత్రాన్ని చూపిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అనురాగ్, షణ్ముఖ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

# 'దేశం కోసం' రిలీజ్ డేట్

రవీంద్ర గోపాల దర్శకత్వంలో ఆయనే హీరోగా నటించిన చిత్రం దేశం కోసం.. ఈచిత్రం ఆడియో విడుదలై మంచి స్పందన అందుకుంది. ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు అన్ని పూర్తి చేసుకని ఈనెల 10న విడుదలకు సిద్ధమైంది., రవీంద్ర గోపాల్ ఈసినిమాలో ఏకంగా 14 మంది స్వాతంత్ర్య యోధుల పాత్రలు చేశారు. ఎంతో నమ్మకం ఉంటే కానీ ఇదిసాధ్యం కాదన్నారు.



ఈసినిమా తన కోసం కాదని, దేశం కోసం చేసిన సినిమా అన్నారు. నేటి తరానికి గాంధీ, భగత్‌సింగ్ అంటే ఎవరో తెలియని పరిస్థితి అన్నారు. కాబట్టే ఇలాంటి సినిమాలు వస్తే ఎంతో మంది త్యాగఫలం మన స్వాతంత్ర్యం అనే విషయం తెలియజేయటం ఈచిత్ర కథాంశమన్నారు. ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగిన మీడియా సమావేశంలో యూనిట్ సభ్యులు మాట్లాడారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు.



సబ్‌టైటిల్స్ కూడ చాలా ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. ఈ టైటిల్ దాసరి నారాయణరావు కోసం నేను రిజిస్టర్ చేయించి టైటిల్ కానీ, రవీంద్రబాబుగారు ఫోన్‌చేసి అడిగారన్నారు. ఈచిత్రం బయటకు రావటానికి ఎంతో ఇబ్బంది పడ్డారో తెలుసన్నారు. 14 క్యారెక్టర్లు ఒక వ్యక్తి చేయటం అంటే టెన్షన్ మామూలుగా ఉండదన్నారు. ఈనెల 10న విడుదల అవుతోందన్నారు. దేశంమీద ప్రేమ మీకు ఉంటే ఈచిత్రం తప్పకుండా చూడాలన్నారు. ఈమూవీ మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో రామసత్యనారాయణ, సూర్యప్రకాష్,సంగీత దర్శకుడు , రాఘవేంద్ర, రవీంద్ర గోపాల్, డిస్ట్రిబ్యూటర్ శంకర్ తదితరులు మాట్లాడారు.

# 'శాకుంతలం' రిలీజ్ డేట్ వాయిదా



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు , దేవ్ మోహన్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం శాకుంతలం.. గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ పాన్‌ఇండియా మూవీగా తెరకెక్కుతోంది. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో శకుంతలగా సమంత నటించగా, దుష్యంతుడి పాత్రలో దేవ్ మోహన్ నటించారు.. తాజాగా చిత్రం విడుదలతేదీ వాయిదా పడింది.. ఇదే విషయాన్ని తాజాగా మేకర్స్ ప్రకటించారు.. ఈమేరకు మేకర్ ప్రకటన జారీ చేశారు.. రాబోయే రోజుల్లో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈసినిమాలో మోహన్‌బాబు దుర్వాసుడిగా నటిస్తున్నారు. అల్లు అర్జున్ కుమార్తె అర్హ భరతుడిగా కన్పించనుంది.. గుణటీం వర్క్ బ్యానర్‌పై దిల్ రాజు ప్రొడ క్షన్స్ బ్యానర్‌పై సంయుక్తంగా చిత్ర నిర్మాణం జరుపుకుంటోంది. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# సిఎస్ఐ సనాతన్...రిలీజ్ డేట్

హీరో ఆదిసాయికుమార్ క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం సిఎస్ఐ సనాతన్. మార్చి 10న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో చిత్రంపై అంచనాలు పెరిగాయి. విక్రమ్ అనే ప్రముఖ పారిశ్రామికవేత్త యువకుడి హత్య కేసును ఛేదించే వరకు రంగంలోకి దిగిన క్రైమ్‌సీన్ ఆఫీసర్‌గా ఆది సాయికుమార్ ఇంటెన్స్




పెర్ఫామెన్స్ తో గ్రిప్పింగ్ సన్నివేశాలు ఉండనున్నాయి. ఉత్కంఠభరితంగా సాగనున్న ఈచిత్రానికి శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు.,. మార్చి 10న థియేటర్లలో విడుదల కానుంది. ఈసినిమాపై నిర్మాతలు చాలా నమ్మకంగా ఉన్నారు.




# 'హెబ్బులి' గీతాలు విడుదల

సిఎంబి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎం,మోహన శివకుమార్ సమర్పణలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన చిత్రం హెబ్బులి.. ఎస్.కృష్ణ ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. కిచ్చసుదీప్ , అమలా పాల్ నటించారు..ఈచిత్రం కన్నడలో విడుదలై మంచి ప్రశంసలు అందుకుంది. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయం సాధించింది.. ప్రస్తుతం ఈచిత్రం తెలుగులో డబ్బింగ్ పనులు , సెన్సార్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈమేరకు



నిర్మాతలు ప్రకటించారు. ఈసందర్భంగా యూనిట్ ఆడియోను విడుదలచేసింది. ట్రైలర్‌ను సి. కల్యాణ్ విడుదల చేశారు. మొదటి పాటను ప్రసన్నకుమార్ విడుదల చేశారు.. తుమ్మలపల్లి సత్య నారాయణ రెండో పాటను విడుదల చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. నిర్మాత సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ, కన్నడలో హెబ్బులి సూపర్ కలెక్షన్లు సాధించిందన్నారు కాబట్టి నేను కూడ ఓ ఫ్యాన్సీ రేటు ఇచ్చి ఇక్కడకు తీసుకొచ్చానన్నారు. బాపిరాజు మాట్లాడుతూ, విక్రాంత్ రోణా కంటే పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఫిబ్రవరి 25న రెండు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామన్నారు. మరో నాలుగైదు చిత్రాలు విడుదల కావాల్సి ఉందన్నారు. అవన్నీ కూడ హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు, సి,కళ్యాణ్, ప్రసన్నకుమార్, నిర్మాత సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు. ఈచిత్రంలో వి.రవిచంద్రన్, పి.రవిశంకర్, కబీర్ నటించారు. కబీర్ దుహాస్ సింగ్,. రవికిషన్ తదితరులు ప్రసంగించారు. కన్నడలో విడుదలై బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాధించిన ఈచిత్రం పక్కా కమర్షియల్ మూవీ అన్నారు. డబ్బింగ్ , సెన్సార్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకేసుకుని తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

# అమిగోస్.. అన్నయ్యకు మైలురాయి

మా కుటుంబంలో ఎంతమంది నటీనటులున్నా అందరి కంటే ఎక్కువ ప్రయోగాత్మక చిత్రాలు చేసింది ..అన్నయ్య కళ్యాణ్‌రామ్ అన్నారు. కథానాయకుడు ఎన్టీఆర్ ఆయనతాజాగా హైదరాబాద్‌లో జరిగిన అమిగోస్ విడుదల ముందస్తు వేడుకల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. కళ్యాణ్ రామ్ త్రిపాత్రాభినయం చేసిన చిత్రమిది . రాజేంద్రరెడ్డి తెరకెక్కించారని అన్నారు. మైత్రీ మూవీ




మేకర్స్ సంస్థ నిర్మించింది.. అషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది. ఈసినిమా ఈనెల 10 ప్రేక్షకల ముందుకు రాబోతోంది, ఈసందర్భంగా మీడియాతో మేకర్స్ మాట్లాడారు. ఎన్టీఆర్ మాట్లాడుతూ, నేను జై లవకుశలో త్రిపాత్రాభినయం చేశానని అన్నారు. అది ఇతం కష్టమో నాకు తెలుసన్నారు. ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నామన్నారు. మైత్రీ మూవీస్ అంటే నాకుటుంబ మని పేర్కొన్నారు,. వాళ్ల నుంచి వస్తున్న అమిగోస్ విజయం సాధించాలని అన్నారు. . కార్యక్రమంలో హీరో కణ్యాణ్‌రామ్, తదితరులు పర్యవేక్షిస్తున్నారు. మార్చి 20లోగా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెడతామన్నారు. వచ్చే నెల్లో ఏపిల్ అమిగోస్ విజయం సాధిస్తున్ననే థీమా వర్క్ అవుతుందన్నారు. కార్యక్రమంలో హీరో సుహాస్‌లో కల్యాణ్‌రామ్ తో ఎప్పట్నుంచో సినిమా చేయాలను కున్నామని అన్నారు. ఇది కచ్చితంగా ఆడియెన్స్‌ను సమకూరుస్తుందని తెలిపారు.

# సిద్ధు జొన్నలగడ్డ కొత్త చిత్రం



యాక్టర్ స్క్రీన్ రైటర్‌గా క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా మీరు తీర్పు తీసుకున్నారని అఆన్నరు. యంగ్ టాలెంటెడ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ఆయన సతీమణి డీజ టిల్లు స్పెషల్ ప్లేస్ ఉంటుందన్నారు. ఇసిద్ధు జొన్నల గడ్డ మంళవారం అందిస్తున్నారు. శిల్ప జొన్నలగడ్డ నటించి 8వ సినిమా అన్నారు. బివిఎస్ఎన్ ప్రసాద్ గారు మాట్లాడారు. సిద్ధు జొన్నలగడ్డ పుట్టినరోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ ఈ చిత్రంలో యూనిట్ బర్త్‌డే వేడుకలను జరుపుకుంది. సిద్ధు జొన్నలగడ్డ నటించిన 8 సినిమా ఇది. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్‌లుక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ రాబోతోంది. ఇండియన్ రాబిన్‌హుడ్ గా పేరుగాంచిన సువార్టుపురంకు చెందిన వ్యక్తిని ఈ టైగర్ నాగేశ్వరరావు .. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం భారీ స్థాయిలో జరగుతోంది.. త్వరలో ఈసినిమా నుంచి ఫస్ట్‌లుక్ ను రిలీజ్ చేయనున్నారు. కాగా ఈసినిమాలో దొంగతనం చేసే సన్నివేశాలు చాలా బాగుంటాయని, అలాగే టైగర్ నాగేశ్వరరావు పాత్ర తాలూకు సన్నివేశాల్లో మంచి ఫన్ ఉంటుందన్నారు.. గజదొంగా రవితేజ కామెడీ బాగా చేస్తాడనే నమ్మకం ఉందన్నారు. సువర్టపురంకు చెందిన ఈ టైగర్ నాగేశ్వరరావు 1980-90ల్లో స్టువర్ట్‌పురం గజదొంగగా నేషనల్ స్థాయిలో పేరు తెచ్చుకున్నారన్నారు. మరిఅలాంటి టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ అంటే అప్పటి విషయాలు బాగానే ఇంట్రెస్టింగ్ గా ఉంటాయన్నారు. ఈసినిమాకు ప్రముఖ మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారన్నారు. ఈసినిమాలో రేణుదేశాయ్ చాలా కాలం తర్వాత కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. హేమలత లవణం అనే పాత్రలో ఆమె నటిస్తోందన్నారు. పాన్‌ఇండియా సినిమాగా తెరకెక్కనున్న ఈచిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.



# ఘనంగా తెలుగు సినిమా పండుగ

నేస్తం ఫౌండేషన్ తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో జివి మోహన్ గౌడ్, పి.విజయశర్మ , ఆంవిఎన్ వరప్రసాద్ . మిత్రాన ఈశ్వరరావు నిర్వహణలో తాజాగా తెలుగు సినిమా పుట్టినరోజు వేడుకను హైదరాబాద్ ప్రసాదల్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. మురళీ మోహన్, ఆలీ, తెలంగాణ ఎఫ్‌డిసి చైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలుగుఫిల్మ్ అధ్యక్షుడు కొత్త బసిరెడ్డి, సుఖీభవ ప్రాపర్టీస్



అత్తారి గురురాజ్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి చేతులమీదుగా అందరూ సీనియర్స్‌కు అవార్డులను అందజేశారు. అవార్డు గ్రహీతల్లో 2022 జాతీయ అవార్డు గ్రహీతల్లో కలర్‌ఫొటో టీం, బెస్ట్‌కొరియోగ్రఫీ సంధ్యారాజు బెస్ట్ మేకప్‌మెన్ రాజబాబుతోపాటు సీనియర్ ఆర్టిస్టులు శివకృష్ణ, నరసింహరాజు, సంగీత, అన్నపూర్ణ, నిర్మాతలు కెవివి సత్యనా రాయణ, కాకర్ల కృష్ణ, దర్శడకుడు దవళ సత్యం., పి.సాంబశివరావు, ఎగ్జిబిటర్స్,పంద గోపాల్, లక్ష్మీనరసింహం, డిస్ట్రిబ్యూటర్లు డి.రామాచారి, వి.జనార్ధనరావు, స్టూడియో విభాగంలో సారధి స్టూడియోస్, సేవా విభాగంలో ఎస్,గోపాలకృష్ణ , జర్నలిస్టు కె.ఉమామహేశ్వరరావు, రైటర్ తోటపల్లి సాయినాథ్, కెమెరామెన్ యం.వి.రఘు, ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు, మేకప్ మాధవరావు తదితరలు సహకారం అందించారు.

# ప్రత్యేక వేడుకల్లో మరింత అందంగా..



పండుగలు, వేడుకల్లో కొంచెం స్పెషల్‌గా కనిపించాలనుకోవడం సహజం. రోజూ కంటే మరింత అందంగా మెరిసి పోవాలనుకుంటాం. అంటే ఎంతో హడావిడి! మరి, ఈ వేళల్లో ప్రత్యేకంగా కనిపించాలంటే కొన్ని చిట్కాలు పాటించాల్సిందే. ముచ్చటైన మోము కోసం.. అందం విషయంలో తొలి ప్రాధాన్యం ముఖానిదే! ఈ క్రమంలోనే ముఖం, కళ్లు, పెదాలు.. కళగా ఉంటేనే ముఖ సౌందర్యం ఇనుమడిస్తుంది. అందుకోసం ఈ చిట్కాలు పాటిస్తే సరి.

- చివరి నిమిషంలో అందంగా కనపడాలన్న ఆలోచనతో కనుబొమ్మలు సరిచేయడం, ముఖంపై గల అవాంఛిత రోమాలను తొలగించడం చేయకూడదు. కనుబొమ్మలు మరీ ఎక్కువగా పెరిగాయనుకుంటే చుట్టూ ఉన్న కొన్ని వెంట్రుకలను మాత్రం తొలగించి, మిగిలిన వాటిని కన్సీలర్ సహాయంతో చర్మం రంగులో కలిసేలా చేయాలి. తద్వారా సహజసిద్ధంగా కనిపించే అవకాశం ఉంటుంది.



- ఒకవేళ కళ్ల కింద నలుపు ఎక్కువగా ఉన్నట్లు అనిపిస్తే చల్లని పాలలో దూదిని ముంచి కళ్లపై పెట్టుకుని కాసేపు కునుకుతీయండి. అదే సమయంలో అందుబాటులో ఉన్న ఏదైనా ఒక పండుగుజ్జునో లేక టొమాటో రసాన్నో ముఖానికి, మెడకి ప్యాక్‌లా వేసుకుని ఇరవై నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేస్తే ఒకేసారి రెండు పనులూ పూర్తవుతాయి.
- సరైన నిద్ర ముఖాన్ని మరింత కాంతివంతం చేస్తుందని మర్చిపోకండి. అందుకే ఎంత హడావిడిగా ఉన్నా నిద్ర సమయాన్ని మాత్రం తగ్గించకండి.
- కాస్త ఉప్పు, చిటికెడు వంటసోడా కలిపి దంతాలను శుభ్రం చేసుకుంటే దంతాలు మిలమిలా మెరుస్తాయి.
- పెదాలను చక్కెరతో స్క్రబ్ చేసి, కడిగిన తర్వాత వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

**కురులు కూడా ముఖ్యమే !.....**

హెయిర్ ప్యాక్ వేసుకునే సమయం లేకపోతే నాలుగు విటమిన్-ఇ ట్యాబ్లెట్లను కత్తిరించి, అందులోని



లిక్విడ్‌ని మీ వెంట్రుకలకు సరిపడేంత కొబ్బరి నూనెలో కలిపి కుదుళ్ల నుంచి వెంట్రుకల చివర్ల వరకు పట్టించాలి. ఆపై ఒక ఐదు నిమిషాలు మర్దన చేసి ఇరవై నిమిషాల తర్వాత షాంపూ చేసుకోవాలి. (కళ్లకు, ముఖానికి ప్యాక్ వేసుకున్న సమయంలోనే ఈ నూనెను కూడా అప్లై చేసుకోవడం వల్ల సమయం కలిసొస్తుంది)

**మృదువైన చేతులు, పాదాల కోసం...**

- మెనిక్యూర్, పెడిక్యూర్ చేయించుకునే సమయం లేనప్పుడు చేతికి, కాలికి ఉన్న గోళ్లని షేప్ చేసుకుని, హెయిర్ మాస్క్ కోసం తయారు చేసుకున్న కొబ్బరి నూనె మిశ్రమాన్ని పట్టించాలి.
- మడమలకి ఉన్న పగుళ్లని, మృత చర్మాన్ని స్క్రబ్బర్‌తో తొలగించాలి.
- ఇందాక తయారు చేసుకున్న ఫేస్‌ప్యాక్‌ని గోళ్ల భాగం వదిలి. కాళ్లు, చేతులకు రాసుకుని ఆరిన తర్వాత కడిగేయాలి. కడిగిన వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి. ఈ చిట్కాలు పాటించడంతో పాటు మీకు నిచ్చన ట్రెడిషనల్ వేర్‌లో రడీ అయితే మీరే పండగ లక్ష్మి. ❑

# ఊడ్చిన చోటే డిప్యూటీ మేయర్‌గా..



కొవిడ్ సమయంలో వీధులను పరిశుభ్రంగా ఉంచడంలో ఆమె ముందుండేవారు. పారిశుద్ధ్య కార్మికురాలిగా బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. సామాజిక సేవల్లోనూ పాలు పంచుకొనే వారు. ఆ సేవాభావమే ఇప్పుడామెను డిప్యూటీ మేయర్‌ను చేసింది. ఏ కార్యాలయాన్ని ఆమె శుభ్రం చేసేవారో.. అక్కడే ఈ పదవిని అందుకున్నారీమె. 60 ఏళ్ల చింతాదేవి స్ఫూర్తి తెలుసుకుందాం.

అక్షరం ముక్కరాని చింతాదేవికి భర్త తెచ్చే కూలి డబ్బులే కుటుంబానికి ఆధారం. వీరికి ముగ్గురు కొడుకులు. ఉన్నదాంట్లోనే సంసారాన్ని లాక్కొచ్చే వారీమె. ఆ డబ్బు ఏమూలకీ సరిపోయేది కాదు. దాంతో పిల్లలకు మూడుపూటలా తిండిపెట్టడం కోసం పారిశుద్ధ్య కార్మికురాలిగా చేరారు. చింతాదేవిది బిహార్‌లోని గయ. వీధుల పరిశుభ్రతతోపాటు గయ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వీపర్‌గానూ పని చేసేవారు. రెండేళ్ల క్రితం పదవీవిరమణ చేశారు. అదే సమయంలో భర్త చనిపోవడంతో కూరగాయలు అమ్ముతూ బతుకు బండి లాగిస్తున్నారు.

**సేవాభావంతో......** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో చింతాదేవి సేవాభావం స్థానికుల మన్ననలు అందుకునేవారు. సహోద్యోగుల్లోనూ స్ఫూర్తిని నింపుతూ వారూ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించేలా చేసేవారీమె. లాక్‌డౌన్‌లో అంకితభావంతో ఈమె చేసిన సేవలు అక్కడివారి మనసులో ఆమెకు సుస్థిరస్థానాన్ని సంపాదించి పెట్టాయి. కరోనా వైరస్‌కు భయపడి ప్రజలు బయటికి రాని సమయంలోనూ అందరికీ చేదోడువాదోడుగా ఉన్నారీమె. వలంటీరుగా ప్రజలకు సేవలందించడానికి ఉత్సాహాన్ని చూపించారు. ఉద్యోగ విరమణ తర్వాత, మాజీ డిప్యూటీ మేయర్ మోహన్ శ్రీవాస్తవతో కలిసి సామాజికసేవలో మరింత ఉత్సాహంగా నిమగ్నమయ్యారు. కొవిడ్ బాధితులకు మందులు, ఆహారం అందించడం, వ్యాక్సిన్‌పై అందరిలో అవగాహన కలిగించడం వంటి వాటిలో చురుగ్గా పాలుపంచుకున్నారు.

**ఊహించలేదు....** ప్రజలకు మరింత సేవచేసే అదృష్టం ఇలా డిప్యూటీ మేయర్ పదవి రూపంలో వస్తుందని కలలో కూడా ఊహించలేదు అంటారీమె. 'మున్సిపల్ ఎన్నికల్లో నన్ను పోటీ చేయమని అందరూ చెప్పినప్పుడు నాకేం అర్హత ఉంది అని, నామినేషన్ వేయడానికి వెనుకాడా. పారిశుద్ధ్య కార్మిక సంఘం సహా స్థానికులంతా అందించిన ప్రోత్సాహం మరవలేనిది. ఈ ఎన్నికల్లో 11 మంది అభ్యర్థులలో నేను 16వేల ఓట్ల ఆధిక్యంతో గెలవడం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. ఏ మున్సిపల్ కార్పొరేషన్ కార్యలయాన్ని శుభ్రపరిచే దాన్నో.. అదే ఆఫీస్‌లో డిప్యూటీ మేయర్‌ని కావడం సంతోషంగా ఉంది. ఇక్కడి వారంతా నాపై ఉంచిన ప్రేమను గౌరవిస్తున్నాను. ప్రజా సేవకురాలిగా నా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తా' అంటోన్న చింతాదేవి ముగ్గురు కొడుకులూ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికులు. గయ పురపాలక సంఘానికి వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైన తొలి మహిళా ఈవిడే. ❑



# క్యాప్సికమ్ రింగ్స్



**కావలసినవి :** క్యాప్సికమ్-3 (గుండ్రంగా చక్రాల్లాకట్ చేసుకోవాలి), శనగపిండి- 1 కప్పు, బియ్యప్పిండి, కారం-4 టేబుల్ స్పూన్ చొప్పున. ఉప్పు-తగినంత, బేకింగ్ సోడా-పావు టేబుల్ స్పూన్, అల్లం-వెల్లుల్లి పేస్ట్ - పావు టీ స్పూన్, నీళ్లు- సరిపడా, నూనె- డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :** ముందు గా ఒక బౌల్ తీసుకోవాలి. అందులో శనగపిండి, బియ్యపిండి, కారం, తగినంత ఉప్పు వేయాలి. అదే విధంగా బేకింగ్ సోడా, అల్లం-వెల్లుల్లి పేస్ట్.. వేసుకుని బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్ల పోసుకుంటూ తీపులా చేసుకోవాలి. అందులో క్యాప్సికమ్ ముక్కల్ని బాగా ముంచి, కాగుతున్న నూనెలో దోరగా వేయించుకోవాలి. వేడివేడిగా ఉన్నప్పుడే సర్వ్ చేసుకోవాలి. టొమాటో సాస్ లేదా చట్నీల్లో ఈ రింగ్ భలే రుచిగా ఉంటాయి. ❑

# కూర్చోవద్దు.. నడవండి !

ఉదయం నుంచి ఊరుకులా పరుగులూ.. పనంతా అయ్యాక సేదతీరుదామని కూర్చొండిపోతున్నారా? వేళలు మించి పనిచేస్తున్నారా! ఆఫీసుకి వెళ్లినా కుర్చీకి అతుక్కుపోవడమేనా.. అయితే మీరు అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్టే!

- అదేపనిగా కూర్చొని ఉండిపోవడం విపరతంగా సిగరెట్ తాగేవారికి చేసినంత హాని చేస్తుందట. ఎంత కష్టపడ్డా త్వరగా బరువు తగ్గకపోవడం, విపరీతమైన నడుము నొప్పి, హార్మోన్లలో అసమతుల్యత వంటి వాటికీ దారి తీస్తుందట. ఏం ఫర్లేదు.. ఉదయాన్నే వర్కవుట్లు, ఇంట్లో పనితో బోలెడు వ్యాయామం అంటారా! అవేమీ నిరంతరం కూర్చొని ఉండేవారికి పెద్దగ సాయపడవని పలు నివేదికలు చెబుతున్నాయి పైగా పొట్టచుట్టూ కొవ్వు పేరుకుపోవడం, చెడు కొలెస్ట్రాల్ స్థాయులు పెరగడం, మధుమేహం, గుండెజబ్బులకూ కారణమవుతుందట.
- కాబట్టి ప్రతి అరగంటకోసారి కుర్చీలోంచి లేవడం అలవాటు చేసుకోండి. నాలుగు అడుగులు వేయండి.. లేదా కనీసం కొద్దిసేపు నిలబడి తిరిగి పనిలో పడ్డాసరే! ఇంట్లో ఉండేవారికి సేదతీరే పెద్ద మార్గం టీవీనే! దానిముందు చేరితే సమయం ఎలా గడిచిందీ తెలియదు. సమయం చూసుకుంటూ ఉండాలి. రిమోట్, ఫోన్ వంటివి దూరంగా పెట్టుకోవడం లాంటివి చేస్తే.. అప్పుడప్పుడూ లేవొచ్చు.



- ఫోన్ వచ్చినపుడు నడుస్త మాట్లాడండి. ఇంట్లో నుంచే పని చేస్తుంటే అప్పుడప్పుడు నిల్చొని పనిచేయండి. మీటింగ్ సమయంలోనూ వీలుంటే నిల్చొని, నడుస్తూనే విషయం వివరించండి. ఇవన్నీ మేలు చేసేవే.
- కుర్చీలో కూర్చునేప్పుడూ పాదాలు నేలకు అనేలా ఉంచుకోవాలి. ముందుకు వంగి పనిచేయడం, ఒకే భంగిమలో గంటలకొద్దీ కూర్చుంటున్నారేమో చెక్ చేసుకుంటూ ఉండాలి. కూర్చుంటే ఇన్ని సమస్యలా అని తేలికగా తీసుకోవద్దు. చిన్న విషయాలకే అతిగా స్పందించడం, ఒత్తిడి, ఆందోళన వంటివీ దీని చలవే! కాబట్టి.. లేవండి.. నడవండి. ❑

# పిల్లలతో సమయం ఆహ్లాదంగా..



తల్లి దండ్రుల ప్రేమాను బంధం.. చిన్నారుల ఎదుగు దలపై మంచి ప్రభావాన్ని చూపిస్తుందంటున్నారు నిపుణులు. వారి మనసును తెలుసుకుంటూ.. ప్రేమను పంచే దంపతుల పెంపకంలో పిల్లల మానసికారోగ్యం పెంపొందుతుందని సూచిస్తున్నారు.

రకరకాల కారణాల రీత్యా పిల్లలు చిన్న కుటుంబాల్లో పెరగాల్సిన పరిస్థితి కొన్ని కుటుంబాల్లో అయితే తోబుట్టువులూ లేక ఒంటరితనానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల మధ్య ఉండే అన్యోన్నత, అనుబంధాలు చిన్నారుల మానసిక ఎదుగుదలపై మంచి ప్రభావాన్ని చూపిస్తాయి. అయితే ఉద్యోగ ఒత్తిళ్లు, పెరుగుతున్న గ్యాడ్జెట్ల వినియోగం, భార్యాభర్తలిద్దరికీ కనీసం మాట్లాడుకునే సమయం చిక్కకపోవడం వంటివన్నీ పిల్లలపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. తమ ఆలోనలను పంచుకోవడానికి తల్లిదండ్రులకు సమయం ఉండకపోవడంతో పిల్లలు ఒంటరితనానికిలోనై, కుంగుబాటుకు గురవుతున్నారు.

**సంభాషణ...** ఉద్యోగ ఒత్తిడి, తల్లిదండ్రులు ఏదో ఒక కారణంతో ఒకరిపై మరొకరు నిందలు వేసుకోవడం, బాధ్యతలను పంచుకోవడంలో విమర్శించుకోవడం, దూషించుకోవడం వంటివన్నీ పిల్లలపై చెడు ప్రభావాన్ని కలిగిస్తున్నాయి. పెద్దల ప్రవర్తన అర్థంకాక, వారెందుకు కోపంగా ఉంటున్నారో అవగాహన లేక చిన్నారులు తీవ్ర ఆందోళనకు గురవుతారు. తల్లిదండ్రుల సమస్యలు ఏంటో తెలియక, పిల్లలు తమ ఆలోచనలను పంచుకోవడానికి భయపడు తుంటారు. ఇవన్నీ వారి మానసిక ఆరోగ్యాన్ని కుంటుపడేలా చేసి, వారి ఎదుగుదలకు అవరోధాలువుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే పిల్లలెందుట సమస్యలను చర్చించుకోకూడదు. వారికి వీలైనంత ఎక్కువ సమయాన్ని కేటాయించడమే కాకుండా, దాని ఆహ్లాదంగా ఉంచడానికి ప్రయత్నించాలి. దంపతుల సంభాషణ అన్యోన్యంగా, ప్రేమపూర్వకంగా, పరస్పర గౌరవంతో ఉండాలి. ఆ ప్రేమాను బంధం పిల్లలపై మంచి ప్రభావం చూపి వారూ ఇతరులతో ప్రేమపూర్వకంగా వ్యవహరించేలా చేస్తుంది.

**80 శాతం పరిశీలనకే....** చిన్నారులకు కేటాయించే సమయంలో 80 శాతాన్ని వారి భావోద్వేగాలను గుర్తించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి వినియోగించాలి. మిగతా 20 శాతం వారితో ప్రేమగా, అనునయంగా మాట్లాడాలి. పిల్లలతో గడపాల్సిన సమయానికి అధిక ప్రాముఖ్యతనివ్వాలి. కలిసి భోజనం చేయడం, కథలు వినిపించడం, రోజూ వారికి ఎదురైన అనుభాలను తెలుసు కోవడం, ఆలోచనలను పంచుకోవడం వంటివన్నీ వారిని ఉన్నతవ్యక్తు లుగా తీర్చిదిద్దడా నికి దోహదం చేస్తాయి. ❑

# చెలి చిట్కా

కత్తెర పదును పోయి చికాకు పెడుతోందా? అయితే.. అల్యూమినియం ఫాయిల్ కానీ, గరుకు కాగితాన్ని కానీ.. అంట్లుతోమే పాత స్టీల్ స్క్రబ్బర్‌నీ కత్తిరించి చూడండి. తిరిగి పదునెక్కుతుంది. ❑



# పాటలు పాడే పాల సీసా

పసి పాపాయిలకు పాలు పట్టే బాటిల్‌నే మీరు చూస్తుంటారు. కానీ బుజ్జాయిలకు బొజ్జ నిండా పాలు పట్టడమే కాదు. వాళ్లు హాయిగా నిద్రపోయే వరకూ జోల పాడే పాల సీసా కూడా ఒకటి ఉంది. 'బేబీ సౌండ్ మ్యూజిక్ లైట్ మిల్క్ బాటిల్ పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ బాటిల్ బ్యాటరీలతో పనిచేస్తుంది. పిల్లలు ఇష్టపడే చిన్న చిన్న లాలిపాటలూ, పక్షుల కువకువల తోపాటూ ఇతర సంగీత ధ్వనులతో ఈ బాటిల్‌కి మొత్తం ఈ బాటిల్‌కి మొత్తం నాలుగు బటన్స్ ఉంటాయి. వీటిల్లో నచ్చింది నొక్కి ఆ కమ్మని సంగీతాన్ని చిన్న పిల్లలకు వినిపించొచ్చు. అమ్మ ఏదైనా పనిలో ఉండి పక్కన లేకపోయినా.. చిన్నారులు పాలు తాగుతూ, ఎంచక్కా పాటలూ వింటూ నిద్రలోకి జారిపోతారు. అంతేకాదు. రాత్రి వేళ అత్యవసరానికి ఈ బాటల్‌కున్న లైట్‌ని వెలిగించుకోవచ్చు కూడా. ఆన్‌లైన్ మార్కెట్లో పలురంగుల్లో దొరుకుతున్నాయివి. ❑



# సంఘసేవ



ఆధ్యాత్మికం

సంఘసేవను గూర్చి పరమగురువు చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు పలు సందర్భాల్లో చెప్పారు. సేవచేయని రోజు మరణంతో సమానమేనం టారు స్వామి వారు. సంఘసేవ ప్రచారం లేకుండా జరగాలంటారు. సేవకనపడాలి గానీ సేవ చేసేవారు కనపడకూడదని గురువులు అంటారు. ఇంటి పని వదలి సంఘసేవ అంటూ బయలుదేరకూడ దంటారు స్వామివారు. కొందరు ఇంట్లో వృద్ధులైన తల్లిదండ్రులు లేక అత్మియులుండగా వారికి సేవచేయక తిరుపతికని, ప్రశాంతినిలయానికని వెళ్లి సేవలు చేస్తుంటారు. మరికొందరు సొంత ఇంట్లో కసువు ఊడ్చరుకానీ వీధుల్లో ఊడ్చటానికి వెళతారు. అలాంటివే వద్దంటారు స్వామివారు. ఆయన అంటారు. నేనొక విచ్ఛిత్రమైన వార్తను విన్నాను. ఒక డబ్బున్న ఇల్లాలు సమాజసేవపేరుతో హరిజన వాడలకు పెట్రోలు ఖర్చుపెట్టి తన వాహనంలో వెళ్ళి వాడలోని పిల్లలకు వేరే దేశం వాళ్లిచ్చిన పాలపొడితో చేసిన పాలను కాచి వాళ్లకు అందిస్తూ ఉండేదట. కానీ ఆవిడ ఇంట్లో ఆ వాడలో పాలు త్రాగిన పిల్ల తల్లివచ్చి ఈ యజమానురాలు యొక్క పిల్లలకు తన పాలిచ్చేదట. కనుక సంఘసేవ పేరుతో ఎవరికి వారు మోసం చేసికో కూడదు అంటారు స్వామివారు. ఒకసారి స్వామివారు చెబుతారు. నా దగ్గరకు వచ్చిన దంపతుల మాటను బట్టి నా ఉపన్యాసాలవల్ల వాళ్ల అబ్బాయి తన విషయాలు, ఇంటివిషయాలు పట్టించుకోకుండా, రోజూ ఒక పిడికిలి బియ్యాన్ని ఇంటింటికి వెళ్ళి సేకరించడం. కూడ తొక్కల్ని సేకరించి జంతువులకు వేయడం ఆస్పత్రులకు ప్రసాదాలు తీసుకొనివెళ్లి రోగులకు పంచిపెట్టటం మొదలైన సంఘ సేవలు చేస్తున్నాడని, వాడి బట్టలే వాడు ఉతుక్కోవటం లేదని ఏదైనా వద్దని చెబితే ఇంటికే రావడం మానివేస్తాడని పిర్యాదుచేశారు. తన బాధ్యతను ఇతరులపై నెట్టివేసి సంఘసేవంటూ బయలుదేరడం ఒక మోసం, దగా. స్వగృహసేవ తర్వాతే సంఘసేవ. తల్లిదండ్రులకు సేవచేస్తున్న పుండరీకుని ఇంటికి గోవిందుడుస్తే పుండరీకుడు పట్టించుకోలేదు. నేడు ఇంట్లోని తల్లిదండ్రులను పట్టించుకోక గోవిందుని సేవకై తిరుమలకు వెళ్లటం జరుగుతున్నది.

**- రాచమడుగు శ్రీనివాసులు.**

# పాలకూరలో ఎన్నో పోషకాలు



**పాలకూర** కొంత మందికి నచ్చదు. ఏం తింటి అని లైట్ తీసుకుంటారు. అలాంటి వారు దాని ప్రయోజనాలు తెలిస్తే తప్పక తింటారు. మన ప్రపంచంలో ఆకుకూరల్లో ఎంతో మంచిది, మేలైనదీ పాలకూర, ఎంతైనా తినొచ్చు. ఇది చలవ చేస్తుంది. తినేటప్పుడు కరకరలాడుతుంది. నిండా ఆరోగ్యకరం దీన్లో పుల్లగా యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్ ఉంటాయి. పాలకూరలో ఎన్నో డిజాన్లు, ఎన్నో రంగులు, ఎన్నో ఫ్లేవర్లున్నాయి. పాలకూరను ఎక్కువగా సలాడ్లు, శాండ్‌విచ్‌లు, బర్గర్లు, రాప్స్, సూప్స్‌లో వాడుతారు. ఒక విషయం కొన్ని రకాల పాలకూర, క్యాబేజీ చూడటానికి దాదాపు ఒకలాగే ఉంటాయి. క్యాబేజీలో ఎక్కువ నీరు ఉండదు. పైగా రబ్బరు లా ఉంటుంది. అదే పాలకూర అయితే సుత్తిమెత్తగా ఉంటుంది.

- ఒక కప్పు పాలకూ (38 గ్రాములు)లో జస్ట్ 5 కేలరీలే ఉంటాయి. సోడియం మాత్రం 10 గ్రాములు ఉంటుంది. ఫ్యాట్, కొలెస్ట్రాల్ ఉండనే ఉండవు. ఈ ఆకుకూర మన బాడీలో వేడిని తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు, అస్థియొడైనియాతో పోగొడుతుంది.
- బరువు తగ్గేందుకు ఇది సరైనది. బ్రెయిన్ చురుగ్గా అయ్యేలా చేస్తుంది. గుండెకు మేలు చేస్తుంది. కాన్సర్‌తో పోరాడుతుది. టైప్ 2 డయాబెటిస్ తగ్గిస్తుంది.
- కంటి చూపును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను సరిచేస్తుంది. నిద్రలేమిని పోగొడుతుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఎముకల్ని బలంగా చేస్తుంది.
- ప్రెగ్నెన్సీ మహిళలకు పాలకూర చాలా మంచిది. పాలకూరలోని పొటాషియం. కండరాలను బలపరుస్తుంది. ఇందులోని విటమిన్ ఎ.. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. పొటాషియం.. రక్త ప్రసరణను కూడా బాగుచేస్తుంది. ఆక్సిజన్ బాగా అందేలా చేస్తుంది. చర్మం మెరిసేలా చేస్తుంది.
- పాలకూరలో ఇ విటమిన్ కె.. జుట్టు రాలి పోవడాన్ని తగ్గించి, బలంగా చేస్తుంది. ఇందులోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్.. ముసలితనం త్వరగా రాకుండా చేస్తుంది. ఇందులోని ఫైబర్.. మీ బాడీలో చెడు వ్యర్థాల్ని తరిమేస్తుంది. రక్తహీనతతో బాధ పడేవారికి పాలకూరమేలు చేస్తుంది. నీరు తక్కువగా తాగేవారికి పాలకూర ప్రయోజనం కలిగిస్తుంది.
- పాలకూరను పొడి పేపర్ టవల్‌లో చుట్టి ఉంచితే.. ఎక్కువ కాలం వాడిపోకుండా ఉంటుంది. కానీ.. యాపిల్స్ పియర్స్, టమాటా లతో మాత్రం దాన్ని ఉంచొద్దు. వాటి నుంచి వచ్చే గ్యాస్ వల్ల పాలకూర త్వరగా పాడవుతుంది. కాబట్టి కడిగిన తర్వాత త్వరగా వండేసుకోవడం మేలు. ❑

# టీం కోసం త్యాగానికి సిద్ధం

## గెలవడమే మా లక్ష్యం: కెఎల్ రాహుల్




**నాగ్‌పూర్:** ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమ్ మేనేజ్‌మెంట్ కోరితే తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేసేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని టీమిండియా వైస్ కెప్టెన్ కెఎల్ రాహుల్ తెలిపాడు. జట్టు అవసరం కోసం మిడిలార్డర్‌లోనైనా బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. ఈ సిరీస్ గెలవడం తమకు చాలా ముఖ్యమని, వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ చేరడమే తమ లక్ష్యమని రాహుల్ స్పష్టం చేశాడు. నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో టీమిండియా కనీసం రెండు విజయాలు సాధిస్తేనే డబ్ల్యుటిసి ఫైనల్ బెర్త్ దక్కుతోంది. ఈ క్రమంలోనే విజయం కోసం ముమ్మర సాధన చేస్తోంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసేది ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో సెంచరీల మోత మోగించిన శుభ్‌మన్ గిల్‌నే ఓపెనర్‌గా ఆడించాలని హర్భజన్‌సింగ్ వంటి మాజీ క్రికెటర్లు సూచించారు. ఇక తొలిటెస్ట్ నేపథ్యంలో కెఎల్ రాహుల్ మీడియాతో మాట్లాడాడు. తుది జట్టు ఎంపికతో పాటు తన బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇంకా తొలి టెస్టు ఆడే తుది జట్టును నిర్ణయించలేదు. టీమ్‌లో ఇంకా కొన్ని ఖాళీలను పూర్తి చేయాల్సి ఉంది. నేను ఓపెనర్‌గానే రావాలని అనుకోవడం లేదు. జట్టు కోరితే మిడిల్ ఆర్డర్‌లో ఆడడానికి కూడా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. భారత్‌లో టర్నింగ్ ఉంటాయి కాబట్టి ముగ్గురు స్పిన్నర్లతో ఆడాలని మాత్రం అనుకుంటున్నాం. అయితే మ్యాచ్ ప్రారంభ రోజు పిచ్‌ను చూసిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటాం. పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేస్తాం. స్వేచ్ఛగా షాట్లు ఆడే అవకాశం ఉంటే దూకుడుగా ఆడుతాం. లేదంటే రెగ్యులర్ టెస్ట్ క్రికెట్ బ్యాటింగ్ టెంప్లెట్ ఉపయోగిస్తాం. ఒక ప్లాన్‌తో బరిలో దిగి అలాగే ఆడాలని అనుకోవడం లేదు. గ్రౌండ్‌లోకి దిగిన తర్వాత ప్లాన్‌లో మార్పులు చేయాల్సి వచ్చినా చేయడానికి సిద్ధంటాఉంటాం. ఆస్ట్రేలియా టీమ్‌ప్రాక్టీస్ గేమ్స్ ఆడటం లేదు. అయితే ప్రాక్టీస్ గేమ్స్ ఆడాలా? వద్దా? అనేది వారిఇష్టం.వార్మప్ మ్యాచ్‌ల వల్ల పెద్దగా ఒరిగేదీ ఏమీ ఉండదని నా అభిప్రాయం. వాళ్ల టీమ్ పటిష్టంగా ఉంది.ఎలాప్రాక్టీస్ చేయాలో వాళ్లకు తెలుసు. ఆస్ట్రేలియాలో చాలా మంది లెఫ్ట్ హ్యాండర్లుఉన్నారు. ఇది మాకుసవాల్‌గా మారవచ్చు. అయితే మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్‌లకు లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్లపై మంచి రికార్డు ఉంది. వారిని చక్కగా వాడుకుంటాం. ఈ సిరీస్ తప్పకుండా గెలవాలి. అందుకే స్పిన్నర్లను ఎదుర్కొవడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఆడటం లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలనుకుంటున్నాం అని రాహుల్ చెప్పుకొచ్చాడు.


## మియాందాద్‌కు వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్!



**ముంబయి:** పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్‌కు టీమిండియా మాజీ ఫాస్ట్‌బౌలర్ వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియాకప్ వేదికను మార్చడంలో బిసిసిఐ కీలకపాత్ర పోషించిందంటూ అసహనం వెళ్లగక్కిన మియాందాద్ పాక్‌లో ఆడడానికి నిరాకరిస్తున్న టీమిండియాను గోటూ హెల్ అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నాడు. క్రికెట్‌లో పెద్దన్నలా వ్యవహరించాల్సిన ఐసిసి బిసిసిఐకి తొత్తుగా మారిందన్నాడు. బిసిసిఐచెప్పినట్లు ఆడిగే ఐసిసి ఉండి ప్రయోజనం ఏంటని అసహనం వ్యక్తం చేశాడు. మియాందాద్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న వెంకటేశ్ ప్రసాద్ ట్విటర్ వేదికగా భగ్గుమన్నాడు. పాకిస్తాన్‌తో ఆడకపోవడం వల్ల టీమిండియాకు ఒరిగేదేం ఉండదు. ఎటొచ్చి మనతో వాళ్లు ఆడకపోతే వాళ్లే తీవ్రంగా నష్టపోవడం ఖాయం. ఈ విషయం తెలుసుకుంటే బెటర్. మీ వ్యాఖ్యలతో పాక్ క్రికెట్‌ను మరింత ఊబిలోకి నెట్టేస్తున్నారు. నరకానికి వెళ్లేది మేం కాదు మీరే. సిద్ధంగా ఉండండి. ప్రపంచ క్రికెట్‌ను బిసిసిఐ శాసిస్తుందని నిరాధార ఆరోపణలు చేయడం తగదు. మీ వైఖరిని మార్చుకోండి. ప్రస్తుతం మీ దేశంలో శాంతి భద్రతలు సరిగా లేవు. సెక్యూరిటీ కారణంగానే టీమిండియా ఆడేందుకు నిరాకరించింది. ఇదే విషయాన్ని కేంద్ర క్రీడామంత్రి అనురాగ్‌ఠాకూర్ కూడా పేర్కొన్నారు. తటస్థ వేదికపై ఆడేందుకు భారత్ అంగీకరించినట్లు గుర్తించడం మానేసి ఇలా పనికిమాలిన ఆరోపణలు చేయడం సరికాదు అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## సీల్ తీయని ఫోన్ పోగొట్టుకున్న కోహ్లి

### ఈ బాధ వర్ణనాతీతం అంటూ ట్వీట్!.. జొమాటో ఫన్నీ కామెంట్!




**నాగ్‌పూర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తన కొత్త మొబైల్‌ను పోగొట్టుకున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరగనున్న బోర్డర్ గవాస్కర్ సిరీస్ కోసంనాగ్‌పూర్‌లో ఉన్న కోహ్లి నెట్స్‌లో చెమ టోడ్చుతున్నాడు. అయితే మంగళవారం కోహ్లి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కొత్త ఫోన్‌ను కనీసం అన్‌బాక్స్ చేయకుండానే పోగొట్టుకోవడం కంటే బాధాకరమైన విషయం మరొకటి ఉండదు. మీరు ఎవరైనా ఆ ఫోన్‌ను చూశారా? అని విరాట్ కోహ్లి ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లి ఫోన్ పోయిందనే ఈ ట్వీట్ క్షణాల్లో వైరలవగా అతని అభిమానులు అతన్ని ఓదార్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఫుడ్ డెలివరి సంస్థ జొమాటో విరాట్ కోహ్లికి అదిరిపోయే బదులిచ్చింది. బాబీ ఫోన్‌నుంచి ఐస్‌క్రీమ్ ఆర్డర్‌ఇచ్చేందుకు ఏమాత్రం సందేహించొద్దు.అది ఖచ్చితంగా నీకు సాయపడుతుంది అని రిప్లై ఇచ్చింది. ఈ ట్వీట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఫ్రీగా తమ బిజినెస్‌ను అడ్వైజ్ చేసుకుంటుందని కొందరు ఫ్యాన్స్ కామెంట్ చేయగా మరికొందరు మాత్రం జొమాటో ఆర్డర్ చేయడం కంటే ఐస్‌క్రీం తినకుండా ఉండటం మేలని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి కోహ్లి మొబైల్ ఫోన్ పోవడం ఏమో కానీ జొమాటో వార్తల్లో నిలిచింది. విరాట్ కోహ్లి తన ఫ్యామిలీ మెంబర్స్ కోసం ఆ ఫోన్‌ను కొనుగోలు చేయగా ఆ మొబైల్‌ను కనీసం ఓపెన్ చేయకుండానే వాళ్లు తీసుకెళ్లిపోయినట్లు నెటిజన్లు అంచనావేస్తున్నారు. మరికొందరు మాత్రం ఏ మొబైల్ కోసం ఈ పెయిడ్ ట్వీట్ అని విరాట్‌ను ప్రశ్నిస్తున్నారు. వివో ఫోన్ ప్రమోషన్స్‌లో భాగంగానే ఈ ట్వీట్ చేశాడని కామెంట్ చేస్తున్నారు. అయితే విరాట్ తన ట్వీట్‌లో ఎలాంటి బ్రాండ్ మెన్షన్ చేయలేదని, నిజంగానే అతని మొబైల్ పోయినట్లుందని మరికొందరు అంటున్నారు.

## భారత్‌తో తొలి టెస్ట్‌మ్యాచ్‌కు కామెరూన్ గ్రీన్ దూరం



**హైదరాబాద్:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. గురువారం నుంచి నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ నాలుగు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఇరు జట్లు తమ సన్నాహకాలను పూర్తి చేసుకున్నాయి. 2004 నుంచి సొంతగడ్డపై టీమిండియాను ఓడించలేకపోతున్న ఆస్ట్రేలియా ఈ సారి ఆ ముచ్చట తీర్చుకోవాలనుకుంటుంది. ఈ క్రమంలోనే భారత కండిషన్స్‌కు తగ్గట్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు బెంగళూరు సమీపంలో ప్రాక్టీస్ క్యాంప్‌లో చెమటోడ్చింది. వారం రోజుల శిక్షణ అనంతరం నాగ్‌పూర్ చేరుకుంది. అయితే టీమ్ కాంబినేషన్ ఇప్పుడు ఆ జట్టుకు సమస్యగా మారింది. వేలి గాయానికి గురైన కామెరూన్ గ్రీన్ తొలి టెస్ట్ ఆడటం లేదని ఆ జట్టు సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దాంతో తుది జట్టు ఎంపిక ఆసీస్‌కు సవాల్‌గా మారింది. ముఖ్యంగా మూడు సమస్యలు ఆ జట్టును వేధిస్తున్నాయి. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో మాథ్యూరేన్‌షాను ఆడించాలా? లేక పీటర్ హ్యాండ్‌స్కోంబ్‌కు అవకాశం ఇవ్వాలా? అనేది ఆసీస్ మేనేజ్‌మెంట్ తేల్చుకోలేకపోతోంది. ఇక ఎడమ పాదం గాయంతో జోష్ హాజెల్ వుడ్ కూడా తొలి టెస్ట్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ అతను దూరమైతే అతని స్థానంలో లాన్స్ మోరీస్, స్కాట్ బోలాండ్‌లో ఎవర్ని ఆడించాలనేది కూడా తేల్చుకోలేకపోతోంది. టర్నింగ్ ట్రాక్‌లపై స్పెషలిస్ట్ స్పిన్నర్ నాథన్ లియోన్‌కు జతగా ఎవర్ని ఎంపిక చేయాలనే కూడా ఆసీస్‌మేనేజ్‌మెంట్‌కు సమస్యగా మారింది. ఓపెనర్లుగా ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్‌లు బరిలోకి దిగనున్నారు. ఈ ఇద్దరూ సొంతగడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చారు. అదే జోరును భారత్‌లోనూ కొనసాగించాలనుకుంటున్నారు. భారత పరిస్థితులపై వార్నర్‌కు మంచి అనుభవం ఉంది. మిడిలార్డర్‌లో మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్ ఆడనుండగా కీపర్‌గా అలెక్స్ క్యారీ బరిలోకి దిగనున్నాడు. స్మిత్ సూపర్ ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో పీటర్ హ్యాండ్‌స్కోంబ్ ఆడే అవకాశం ఉంది. గ్రీన్ గైర్హాజరీతో ఆసీస్‌కు ఓ బౌలింగ్ ఆప్షన్ తగ్గనుంది. జోష్ హాజెల్ వుడ్ గాయంపై క్లారిటీ లేకపోయినప్పటికీ దూరమైతే స్కాట్ బోలాండ్ జట్టులోకి రానున్నాడు. అతనికి అన్‌క్యాప్ ప్లేయర్ లాన్స్ మోరీస్ పోటీ ఎదురవనుంది. నాథన్ లియోన్‌కు అండగా అష్టన్ అగర్, అనామక ప్లేయర్ టోడ్ మర్ఫీ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఆసీస్ సైతం ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గ్రీన్ స్థానంలో ఆల్‌రౌండర్ కావాలనుకుంటే ట్రావిడ్ హెడ్ జట్టులోకి వస్తాడు. ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, అలెక్స్ క్యారీ, ట్రావిస్ హెడ్, అష్టన్ అగర్, నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్ వుడ్, టోడ్ మర్ఫీలు తుది జట్టులో ఉంటారని అంచనా.

## టీమిండియా, ఆస్ట్రేలియా టెస్టు

### వన్డే సిరీస్ పూర్తి షెడ్యూల్

**న్యూఢిల్లీ:** ఈ నెల 9 నుంచి భారత్‌లో ఆస్ట్రేలియా జట్టు పర్యటన షురూ కానుంది. ఒకటిన్నర నెల పాటు ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య 4 టెస్టులు, 3 వన్డేలు జరగనున్నాయి. బోర్డర్న్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగే తొలి టెస్టుకు నాగ్‌పూర్ వేదిక కానుంది. టెస్టుల్లో ప్రస్తుతం ఆస్ట్రేలియా నెంబర్ వన్ ర్యాంకులో కొనసాగుతుండగా, టీమిండియా రెండో స్థానంలో ఉంది. ఈ టెస్టు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంటే ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం లభిస్తుంది. ప్రస్తుతం ఐసిసి ప్రపంచ టీ20, వన్డే ర్యాకింగ్స్‌లో టీమిండియానే నెం.1 స్థానంలో ఉంది. ఆసీస్‌తో టెస్టు సిరీస్ కూడా నెగ్గితే అయిదు రోజుల ఫార్మాట్లోనూ అగ్రపీఠం భారత్ వశమవుతుంది.

టీమిండియా, ఆసీస్ మధ్య మ్యాచ్‌ల వివరాలు తొలి టెస్టు ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండో టెస్టు ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు ఢిల్లీలో ఉంటుంది. మూడో టెస్టు మార్చి 1 నుంచి 5 వరకు ధర్మశాల వేదిక కానుంది. నాలుగో టెస్టు మార్చి 9 నుంచి 13 వరకు అహ్మదాబాద్‌లో ఉంటుంది. తొలి వన్డే మ్యాచ్ మార్చి 17న ముంబయిలో జరగనుంది.

రెండో వన్డే మార్చి 19న విశాఖపట్నంలో, మూడో వన్డే మార్చి 22 చెన్నైలో జరుగుతుంది. చివరిసారిగా భారత్, ఆసీస్ మధ్య 2020, 21లో టెస్టు సిరీస్ జరగ్గా 2,1తో భారత్ విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన ఈ సిరీస్ భారతటెస్టు చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలిపోతుంది.

అంతకుముందు, 2018,19లో 2,1తోనూ, 2016,17లో 2,1తోనూ ఆస్ట్రేలియాపై భారత్ సిరీస్‌లను కైవసం చేసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో సొంతగడ్డపై జరగనున్న 4 టెస్టుల సిరీస్‌లోనూ టీమిండియానే ఫేవరెట్‌గా బరిలో దిగుతోంది.

## ఎయిరిండియా విస్తరణకు టాటాల ఫోకస్


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఎయిరిండియా టాటాల గూటికి తిరిగొచ్చి యేడాది గడుస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ విమానయాన సంస్థను కాపాడే బాధ్యతను తిరిగి టాటాలే తీసుకున్నారు. తమ మహారాజాను తిరిగి వెనక్కి కొనుగోలు చేసిన టాటా గ్రూప్ దానిని లాభదాయకమైన కంపెనీగా మార్చే పనిలో పడింది. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా ఎదిగే క్రమంలో కంపెనీ భారీ విస్తరణకు ప్లాన్ చేసింది. ఇందుకోసం బోయింగ్, ఎయిర్ బస్ సంస్థలకు పెద్ద ఆర్డర్లను అందించింది. వారి నుంచి దాదాపు 200 ఎయిర్ క్రాఫ్ట్‌లను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎయిరిండియా దేశీయ దిగ్గజ ప్రభుత్వ బ్యాంకులైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా నుంచి సుమారు రూ.18వేల కోట్ల రుణాన్ని పొందాలని యోచిస్తోంది. ఈ మొత్తాన్ని ప్రస్తుతం కంపెనీకి ఉన్న అప్పుల స్వల్పకాల రీఫైనాన్సింగ్ కోసం వినియోగించాలని టాటలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీర్ఘకాలిక రుణ వ్యూహాన్ని ఖరారు చేసే వరకు ఈ చర్యలు ఉపయోగపడతాయని నివేదిక పేర్కొంది. టాటాలు ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన తర్వాత ముందుగా ఫోకస్ పెట్టింది దాని పనితీరును మెరుగుపరచడంపైనే.



ఆన్-టైమ్ పనితీరును మెరుగుపరచడానికి, విమాన వ్యవధి ఆధారంగా భోజనం, సేవా స్థాయిలను ప్రామాణీకరించడానికి ఖాళీలను పూరించింది. దీనికి తోడు ఆపరేటింగ్ ఎఫీషియన్సీని పెంచేందుకు విమానయానంలోని తన అన్ని కంపెనీలను ఏకతాటిపైకి తెచ్చి ఒకటే సంస్థగా మార్చాలని నిర్ణయించింది. దీని వల్ల టాటాలకు ఖర్చులు కూడా తగ్గుతాయి.

## భారత్‌లో వోల్వో ఈవీ ప్లాంట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ వోల్వో ఇండియా దేశీయంగా తన కొత్త ఎలక్ట్రిక్ వాహన తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అధిక డీజిల్, పెట్రోల్ వాహనాల ధరల కారణంగా ఈ యేడాది ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే చైనాకు వెలుపల తమ ఈవీ తయారీ ప్లాంట్ కోసం ప్రణాళిక కలిగి ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ప్లాంటు ఏర్పాటు ఎక్కడ ఉండాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, భారత్‌లో ఏర్పాటు అవకాశాలున్నాయని కంపెనీ గ్లోబల్ సిఇఒ అన్నారు. ప్రధానంగా లాజిస్టిక్ ఖర్చులు, ఇతర ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని ఆసియాలో అవకాశాలను అన్వేషిస్తున్నామని జిమ్ రోవాన్ వెల్లడించారు. గతేఆది కంపెనీ భారత మార్కెట్లో తన వ్యాపారాన్ని విస్తరించాలని ప్రకటించింది. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాల విభాగం నుంచి మూడింట ఒక




వంతు ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది. ఇప్పటికే ఈ విభాగం కింద రెండు డీలర్‌షిప్‌లతో దేశీయంగా ప్లాట్‌ఫామ్‌ను కంపెనీ ప్రారంభించింది. కంపెనీ అంచనాల ప్రకారం సాంప్రదాయ ఇంధన వాహనాలు, ఈవీల ధరలు 2025 నాటికి ఒకే స్థాయిలో ఉండనున్నాయి. దీనివల్ల ఎక్కువ మంది వినియోగదారుల వద్ద ఈవీలు అందుబాటులో ఉంటాయని కంపెనీ పేర్కొంది.

## అదానీ పోర్ట్స్ లాభాల్లో 16% క్షీణత

**ముంబై, ఫిబ్రవరి 7:** అదానీ గ్రూప్ కంపెనీల్లో పోర్ట్స్ వ్యాపారం కూడా మంచి పనితీరుతో ముందుకు సాగుతోంది. అయితే హిండెన్‌బెర్గ్ ఉదంతాం తర్వాత షేర్ల తాకట్టు నుంచి విడిపించాలని గ్రూప్ నిర్ణయించడంతో ఇన్వెస్టర్లలో నమ్మకం కొంతమేర పెరిగింది. దీంతో చాలా అదానీ కంపెనీల షేర్లు మంగళవారం లాభాల్లోకి వచ్చాయి. అయితే మూడో త్రైమాసిక ఫలితాలను అదానీ పోర్ట్స్ మంగళవారం విడుదల చేసింది. అయితే ఇవి అంచనాలకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోవడంలో పూర్తిగా కంపెనీ వెనకబడింది. విడుదలైన ఫలితాల ప్రకారం త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 16శాతం మేర క్షీణించి రూ.1,316 కోట్లుగా నమోదైంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ కంపెనీ ఈ యేడాది నిరాశపరిచినప్పటికీ గత యేడాది ఇదే కాలంలో రూ.1,567 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మార్కెట్లో బ్రోకరేజ్ సంస్థలు సగటున కంపెనీ మూడవ త్రైమాసికంలో 11.8 శాతం మేర పెరిగి రూ.1,647.1 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశాయి. అయితే యేడాది ప్రాతిపదికన ఆదాయం 25శాతం మేర పెరిగి రూ.4,753 కోట్లకు చేరుకుంది. కంపెనీ కార్గో వాల్యూమ్ త్రైమాసికంలో ఒక్క శాతం మేర పెరిగి 75.43 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది. కంటైనర్ వాల్యూమ్ కూడా రెండు శాతం మేర పెరిగిది. ముంద్రా పోర్టు కాకుండా మిగిలిన కార్గో రవాణా దాదాపుగా 7శాతం మేర పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. అయితే ముంద్రా పోర్టు ద్వారా కార్గో రవాణా 4శాతం మేర తగ్గినట్లు తేలింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ కంపెనీలు భారీ రుణ భారాన్ని మోస్తున్నాయని హిండెన్ బెర్గ్‌తో పాటు మరింత మంది చెబుతున్న సంగతి విదితమే. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో వ్యాపారం ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని కంపెనీ తన రుణాల చెల్లింపునకు వినియోగించాలని నిర్ణయించింది. దీని ద్వారా కంపెనీ దాదాపు రూ.5వేల కోట్ల రుణాన్ని గడువుకు ముందుగా చెల్లించాలనుకుంటున్నట్లు తెలిపింది.



## పసిడి ధరలు పైపైకి

**ముంబై, ఫిబ్రవరి 7:** బంగారం కొనే వారికి ఇది ఊహించని షాక్ అనే చెప్పాలి. రికార్డుస్థాయిలో ధరలు పెరుగుతున్నాయి. ఇక మంగళవారం కూడా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి హైదరాబాద్‌లో 10గ్రాముల



బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. మంగళవారం 10 గ్రాముల బంగారం ధర రూ.250 పెరిగింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. కిలో వెండి ధర రూ.74 వేలుగా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,590గా ఉంది. వెండి ధర రూ.71,200గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 57,440రూపాయలుగా ఉంది. అదేవిధంగా కిలో వెండి ధర 74వేల రూపాయలుగా ఉంది.

# వాణిజ్యం

## స్టాక్ సూచీలకు రెండోరోజూ నష్టాలే

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాలతో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 60,511.32 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 60,655.14–60,063.49 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 220.86 పాయింట్లు క్షీణించి 60,286.04 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 17,790.10 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి ఇంట్రాడేలో 17,811.15–17,652.55 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి నిఫ్టీ 43.10 పాయింట్లు క్షీణించి 17,721.50 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బజాన్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గత కొన్ని రోజులుగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో మంగళవారం కొంత ఉపశమన ర్యాలీ కనిపించింది. తనఖా షేర్లను ముందస్తుగా విడిపించేందుకు రూ.9,200 కోట్ల చెల్లింపులు చేస్తామని అదానీ గ్రూప్ ప్రకటించిన విషయం విదితమే. దీంతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు మంగళవారం 15.36 శాతం పెరిగి రూ.1,814 వద్ద నిలిచింది. అదానీ విల్మర్ కూడా 4.99



శాతంపెరిగి రూ.399.40 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ కూడా లాభాల్లో ముగిసింది. రామ్‌కో సిమెంట్స్ మూడో త్రైమాసిక ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. లాభంలో 18 శాతం క్షీణత నమోదైంది. ఇంధనం, విద్యుత్ సహా నిర్వహణ వ్యయాలు పెరగడమే దీనికి కారణమని తెలిపింది. కంపెనీ షేరు 2.59 శాతం పెరిగి రూ.701.20 వద్ద నిలిచింది.

## చాట్‌జిపిటికు పోటీగా గూగుల్ బార్డ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** గూగుల్‌కి సవాల్‌గా దూసుకొచ్చిన చాట్‌జిపిటికి షాకింగ్ న్యూస్. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులతో శరవేగంగా వస్తున్న చాట్‌జిపిటి ఓపెన్‌ఎఐకి చెక్ చెప్పేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. చాట్‌జిపిటికి పోటీగా సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ సరికొత్త ఎఐ బేస్డ్ చాట్‌బాట్ 'బార్డ్'ను తీసుకొస్తోంది. దీనికి సంబంధించిన టెస్టింగ్‌ను కూడా మొదలుపెట్టింది. అతి త్వరలోనే దీన్ని అందుబాటులోకి తీసుకురానుంది. వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ కోసం ఈ ఏఐ సర్వీస్ బార్డ్‌ను రిలీజ్ ఓపెన్ చేస్తున్నామని, దీని తర్వాత త్వరలోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని గూగుల్, ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ప్రకటించిన ఆయన రానున్న కొద్ది వారాల్లోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని తెలిపారు. అలాగే ఏఐ వ్యవస్థలలో ఒకటైన ఆంత్రోపిక్‌లో గూగుల్ దాదాపు 400 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు పిచాయ్ చెప్పారు. నిజానికి ప్రయోగాత్మక సంభాషణ కృత్రిమ మేధతో కూడిన సర్వీస్ బార్డ్‌ను రెండేళ్ల క్రితమే గూగుల్ ఆవిష్కరించింది. ఎల్ఎంండిఎ (లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్స్) ద్వారా అందిస్తోందని పేర్కొన్నారు. తమ విశాలమైన భాషా మోడల్స్ ఇది గొప్ప పవర్ ఇంటిలిజెన్స్, క్రియేటివిటీ కలబోతగా ఉంటుందన్నారు. కాగా టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్‌లను అధిగమించి చరిత్రలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాప్‌గా చాట్‌జిపిటి వార్తల్లో నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.